## సిద్ధార్థ దీపావళి ప్రత్యేకనవల

# 'సిడ్నీ హిలన్, గుడ్‌మార్నింగ్' అందో తియ్యని ఆడ గొంతు.

"కనెక్ట్ మీ టు మిస్టర్ మార్టిన్, యువర్ సేల్స్ మేనేజర ప్లీజ్" అడుగుతోంది ఆపరేటర.

"యా ! ఒన్ మినిట్."

రెండు నిమిషాల్లకు మార్టిన్ లైన్‌మీదకు వచ్చాడు.

"మిస్టర్ మార్టిన్. యాన్ యిన్‌కమింగ కాల్ ఫ్రం ఇండియా. గో ఎహెడ్ సర్."

"ఓకె. థాంక్స్... హలో."

"గుడ్ డే మార్టిన్. చక్రవర్తి హియర్!"

"ఓ వాటే ప్లజంట్ సర్‌ప్రైజ్ సర్! ఈ మధ్య మీరిటు రాకపోతే మమ్మల్ని సాంతం మర్చిపోయారేమోననుకున్నాను ఎలా ఉన్నారు? కులాసానా?'

"ఆహా! నిక్షేపంలా ఉన్నాను. రేపు ఈవెనింగ్ ఫ్లయిట్ లో వస్తున్నాను. హోటల్కి కబురు చెయ్యి నేను ట్రై చేశాను దొరకలేదు. రెండు మూడు రోజులకన్నా ఎక్కువ ఉండననుకుంటాను ఈసారి చాలా పనులున్నాయి."

'ఓకే సర్. ఇప్పుడే కబురు చేస్తాను. మీరొచ్చేప్పటికి హోటల్లో ఉంటుంది. సరేనా."

'థాంక్స్ ఎ లాట్ నీకేమైనా కావాలా ఇక్కడి నుంచీ?'

'నో. థాంక్‌యూ వెరీమచ్. వెరీ కైండ్ ఆఫ్ యూ సర్.'

'ఓకే. బై దెన్.'



ది ఆస్ట్రేలియన్ కనెక్షన్!

# పునరంకితం

వేములపల్లి మోహనరావు
పి.వి.కృష్ణారావు



ఇది హృదయం, మృదుకుసుమం పదిలము సుమ్మా!

ఫోన్‌పెట్టేసి ఇటువైపు తిరిగాడు చక్రవర్తి. తలకింద చేతులుంచుకుని సీలింగ్‌వైపు నిర్లిప్తంగా చూస్తోంది శాంతి. కప్పు నుంచి వేలాడుతున్న గాజు భవనమంత క్రిష్టల్ షాండిలీర్‌లో నుంచి విచ్చలవిడిగా విస్తరిస్తున్న నీలి వెలుతురు. పల్చటి నైట్ గౌన్‌లో దాగలేక సౌందర్యపు వెలుగుల్ని విరజిమ్మే ఆమె శరీరం. విషాదం అల్లిన సాలిగూడులో చిక్కుకున్న వదనం. ఆమె నడుంమీద చెయ్యివేసి తనవైపు తిప్పుకున్నాడతను. బ్లాంకెట్ లోపల తనకు దగ్గరైన ఆమె శరీరం అశాంతితో ఘనీభవించిన మంచు ముద్ద.

ఇక నిగ్రహించుకోలేనట్టు అతని గుండెల్లో తల దాచుకొని వెక్కివెక్కి ఏడవసాగిందామె. విషాదం కరిగి కన్నీరై అతని గుండెల్ని వెచ్చగా తడిపేసింది.

"టేకిట్ ఈజీ శాంతీ.... ఇప్పుడేమైందనీ .... కమాన్. కంట్రోల్ యువర్ సెల్ఫ్."

"ఎంతకాలం?.... ఎన్నిరోజులిలా...."

ఆమె కన్నీళ్ళు బుగ్గలమీద నిలిచిపోయాయి కెంపులమీద వజ్రాలు ఒలికినట్టు.

"ఇంకెంత! మహాఅయితే ఓ సంవత్సరం."

"ఎన్ని సంవత్సరాల నుంచి చెబుతున్నారా మాట."

"ఏడేళ్ళ నుంచి!"

"ఇంకా ఎన్నేళ్ళు చెబుతూనే వుంటారు?"

"మరో ఐదేళ్ళు." నవ్వేశాడతను. కానీ ఆమె నవ్వలేదు. అతనికి దూరంగా జరిగింది

"జీవితం పట్ల మీకో అవగాహనంటూ వుందా అసలు? ప్రేమ, అభిమానం, ఆప్యాయత, అనురాగం అనేవి ఎప్పటికైనా అర్థమౌతాయా మీకు? మీకో మనసంటూ వుంటే అదో కంప్యూటర్. అందులో అంకెలూ, లాభాలూ, నష్టాలూ, మీ షేర్లూ, షిప్పులూ, డబ్బూ తప్ప మానవత్వానికి చోటుందా!"

మాట్లాడ లేదతను.

"భార్యంటే మీ దృష్టిలో జీవిత భాగస్వామి కాదు. మీ ప్రయాణంలో కేవలం ఓ రాత్రికి పనికొచ్చే మజిలీ మాత్రమే."

"ఎనఫ్. స్టాపిట్" మంచం దిగుతూ అన్నాడు.

"అంతకు మించి నేనేం చెయ్యగలిగాను. ఏం చెయ్యగలను! నా కోరికలూ, ఆశలూ అన్నీ నాలోనే సమాధి చేసుకున్నాను. నన్ను నేను చంపుకున్నాను. నా అంతరాత్మను వంచించుకుంటున్నాను. నా దుఃఖాన్నీ, కన్నీళ్ళనూ ఆపుకుంటూనే ఉన్నాను. ఆపుకోక చేసేదేముంది."

"ఓ.... హెల్ .... ఏమైంది, ఇప్పుడు నీకేం తక్కువైందనీ ...."

"అబ్బే.... నాకేం తక్కువ. రెండెకరాల్లో రెండంతస్తుల రాజభవనం. ఓడంత కాడిలాక్ కారు. రోజూ బంగారం బ్రేక్‌ఫాస్టుగాను, వజ్రాలు లంచ్‌గాను, డాలర్లు డిన్నరుగాను తిన్నా రెండు తరాల వరకూ తరగని సంపదా, చిటికె వేస్తే బారులుతీరి నిలబడే నౌకర్లు. నేను బయటికి వెళ్తే రెడ్ కార్పెట్ ట్రీట్‌మెంట్ ఇచ్చే సంఘం. అన్నిటినీ మించి సంవత్సరానికి రెండు సార్లో, మూడుసార్లో పక్కలో పడుకోబెట్టుకునే మొగుడూ, అవును.... నాకేం తక్కువ!"

"చేప పిల్లలకు ఈత నేర్పాలేమోగానీ ఆడవాళ్ళకు నిష్ఠూరాలాట్టం నేర్పక్కర్లేదు. అసంతృప్తికి అందమైన రూపం ఆడది" అనుకున్నాడతను బాత్‌రూంలోకి వెళ్తూ.

ఇది పొద్దున్నే ఎనిమిదింటికి.

* * *

"ఐ లవ్ యూ చక్రీ."


"ఐ టూ లవ్‌యూ శాంతీ" ఆమెను గట్టిగా అదుముకుంటూ అన్నాడతను.

"నువ్వసలు ఈమధ్య అద్దంలో చూసుకున్నావా-ఎంత చిక్కిపోయావో?, సరైన తిండీ నిద్రాలేక, ఆ కళ్ళు చూడు ఎంతలోతుకు వెళ్ళిపోయాయో, ఆ పాడు సిగరెట్లు మానవు. జుట్టు అప్పుడే ఎంత ఊడిపోయిందో.. ఎలా అయిపోతున్నావ్ చక్రీ."

"అమ్మాయిగారికి ఆ సమానం మొగుడి ధ్యాస తప్ప వేరే పనేం లేదనుకుంటూనే."

"మరి నాకున్నది ఒక్కడే మొగుడు. నాకున్న వాటన్నిటిలోకి అతి తక్కువ సంఖ్య."

పెరుగుతున్నాడో. తరుగుతున్నాడో తెలీని అర్థ చంద్రుడు. ప్రియురాలి పెదవిమీద ప్రియుడి పంటిగాటులా తడిగా మెరుస్తున్నాడు. విశాలమైన గార్డెన్‌లో తన నడుంచుట్టూ పెనవేసుకున్న అతని చేతిని మృదువుగా నిమురుతూ అతని అడుగులో అడుగు కలిపి నడుస్తోందామె. విరబూసిన నైట్‌క్వీన్ పూలు తమ యజమానురాలి అరుదైన అనుభవానికి పరిమళాల హారతుల నిస్తున్నాయి. గుర్రాలంత యెత్తున్న



సెయింట్ బెర్నార్డ్ కుక్కలు రెండూ వారిద్దరి ఏకాంతాన్ని దూరంనుంచే కాపలా కాస్తున్నాయి. బంగళా నిద్రపోతోంది. కీచురాళ్ళు నోరు మూసుకున్నాయి. వాటన్నిటికీ తెలుసు ఆ యింటి యజమాని అభిరుచులూ, అవసరాలూ యేమిటో. వీటిలో ఏ ఒక్క దానికీ ఆ హద్దు నతిక్రమించే దమ్ముల్లేవు.



పచ్చని పరుపు పరిచిన పచ్చిక ఆ జంటకు మెత్తని ఆతిథ్యం యివ్వడంకోసం యెదురు చూస్తోంది. ఇంకా యెంతసేపు అనుకుంటున్నాయివొత్తుగా పెరిగిన క్రోటన్ మొక్కలు. అటువంటి రాత్రుల కోసం శాంతితోపాటు అవీ ఎదురుతెన్నులు చూసి చూసీ విసుగెత్తిపోయాయి. అందుకే ఎప్పుడోగాని లభించని ఆ ఆనందం కోసం ఆ ఆరాటం. ప్రతీ మొక్కనూ, పొదనూ పరామర్శించి, ఆ జంట అక్కడికి చేరుకునేటప్పటికి పచ్చిక సిగ్గుతో ముడుచుకుపోయింది.

కాలానికి గుండె వేగంగా కొట్టుకుంటోంది. చేరువైన మనసులు శరీరాలకు దారి చూపుతున్నాయి. ఆ మథనంలో ఆంతర్యాలు ప్రక్షాళిత మౌతున్నాయి. క్రోటన్ మొక్కలు ఆ జంటకు మిగతా సృష్టి దిష్టి తగలకుండా వెయ్యి కళ్ళతో కాపలా కాస్తున్నాయి.

సొమ్మసిల్లిన ప్రకృతీ పురుషుడూ ఒకరి నొకరు పెనవేసుకున్నారు. తృప్తి.. అంతులేనంత తృప్తి, విశ్వమంతా ఆవరించుకుని:

# వేలికొసలు తాకనిదే నీణ పాట పాడేనా?



"ఈ క్షణాలు శాశ్వతమైపోతే...."
అన్న [illegible] ఆమె హృదయంలో.
ఇది రాత్రి ఒంటిగంటకు.

* * *

"ఏమండీ"
"ఊ"
"మిమ్మల్నేనండీ."
"ఊ!–ఏమిటీ" అని దీర్ఘం తీశాడతను.

"ఇప్పుడు ఆస్ట్రేలియా వెళ్ళడంఅంత అవసరమా?"

"అఫ్‌కోర్స్. ఎస్."

"తప్పదా?"

"పిచ్చి కాంతీ .... మళ్ళీ వచ్చేస్తాను వెంటనే....ఎంత....రెండు రోజులేగదా:"

"రెండు రోజులంటే మీ డిక్షనరీలో. నా అనుభవంలో రెండు నెలలని కదా అర్థం!

"ఓ ....నో .... ఈసారి అలా కాదు. నిజంగానే వచ్చేస్తాను."

"ఏమండీ."

"ఊఁ."

"మిమ్మల్ని ఓ మాటడగనా"

"ఊ:"

"అసలు మీరు పెళ్ళెందుకు చేసుకున్నారు?"

"నిన్ను ప్రేమించబట్టి."

"అసలెందుకు ప్రేమించారు?"

# ప్రణయాంకితం

"బుద్ధితక్కువై."

"అయితే మనం విడాకులు తీసుకుందామా?"

"ఛ్ఛ. నా కంత అదృష్టం కూడానా?" నిట్టూరుస్తూ అన్నాడు చక్రవర్తి."

"నేను విడాకులిచ్చేసే మీరు మళ్ళీ పెళ్ళి చేసుకుంటారా!"

"వచ్చే పది జన్మల వరకూ ఆ ప్రసక్తే లేదు. ఏ తప్పైనా ఒక్కసారే చేస్తాను నేను."

"యూ ఆర్ ఎ రియల్ బాస్టర్డ్."

"ట్రూ"

"మానవత్వం అంటే మీ కసలు అర్థం తెలీదు."

"కరెక్ట్".

"నేను చచ్చిపోతే నా శవాన్ని చూట్టానికి కూడా రారు మీరు."

"పనేం లేకపోతే వస్తాను."

"మీరు రాక్షసులు. నన్ను మాయచేసి వల్లో వేసుకుని, నా చదువు చెడగొట్టి నా జీవితాన్ని సర్వనాశనం చేసిన మహా కర్కోటకులు మీరు. మీతో కాపురం చెయ్యడంకన్నా దేంట్లోనైనాదూకి చావడం నయం."

"అదే బెటరనుకుంటాను."

"ఐ హేట్ యూ .... ఐ హేట్ యూ. ప్రపంచంలో నేను ద్వేషించే మొట్టమొదటి వ్యక్తి మీరే."

"చూశావా. దేంట్లోనైనాసరే నేనే నంబర్ ఒన్."

రాకెట్లా దూసుకువస్తున్న తలగడకు చేతులు అడ్డుపెడుతూ అన్నాడు చక్రవర్తి. ఇది పొద్దున్నే ఎనిమిదింటికి.

* * *

సింగపూర్, జకర్తాల మీదుగా సిడ్నీ వెళ్ళే క్వాంటాస్ ఎయిర్‌లైన్స్ 747 విమానం బొంబే శాంతాక్రజ్ ఎయిర్‌పోర్టులో టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది.

"నువ్వు నవ్వుతూ పంపించాలి. లేకపోతే నేను వెళ్ళే పని పూర్తి కాదు" అన్నాడు చక్రవర్తి ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

"ఏం చూసుకుని, ఏం తల్చుకుని, ఏం ఆశించి నవ్వమంటారు" అంది పేలవంగా శాంతి.

"అదుగో. ఇక్కడ కూడా సాధింపులేనా! మళ్ళీ వచ్చేస్తానుగా రెండు మూడు రోజుల్లో. ఏదీ నవ్వమరి. వచ్చేప్పుడు సింగపూర్‌లో ఆగుతాను. ఏం తీసుకురాను నీకు?"

"హుఁ! మీరు తప్ప నాకులేనిదేముంది? మీరు దగ్గరుంటే నాకు కావలసిందేముంది? ఎన్ని ఉంటే అవి మీతో సమానమౌతాయి?"

"ప్రామిస్ శాంతీ. ఈసారి నెలరోజులపాటు యెక్కడికీ వెళ్ళను. వేసవి కాలం వచ్చేస్తోందిగదూ. ఏ ఊటీయో, డార్జిలింగో వెళ్ళిపోదాం."

"మీరు చెప్పేది నిజమౌతుందో, అబద్ధమౌతుందో మీకే తెలియదు. ఎందుకీ ప్రామిస్‌లు."

"దిసీజ్ ద లాస్ట్ కాల్ ఫర్ పాసెంజర్స్ ట్రావెలింగ్ టూ సిడ్నీ బై క్వాంటాస్ ఫ్లయిట్ నంబర్ క్యూ ఎఫ్ ఎయిట్" అనౌన్స్‌మెంట్ వినిపించింది.

"ఓకే. వెళ్ళొస్తాను."

చెయ్యి వూపిందామె.

చెకిన్ అయ్యాడతను.

అలవాటైన దారి వెంట కారు సాగి ఇంటి ముందాగితే, ఆమె ఆలోచనల్లోనుంచి మేల్కొని లోపలికి నడిచింది. కొన్నేళ్ళుగా అది ఆమెకి అనుభవమే అయినా అలవాటు కాలేదు.

భావాల్లో చక్రవర్తి. ఆమె భయాలు. ఒంటరితనం.... ఒకోసారి సంబద్ధంగానూ, మరోసారి అసంబద్ధంగానూ అనిపించే వూహల దాడి ఆమెపై. ఎవరితోనూ చెప్పుకోలేదు. చెప్పేందుకు ఏమీ వున్నట్టుగాని, చెప్పుకునేందుకు యెవరూ వున్నట్టుగానీ అనుకోదు. స్నేహితులంటూ వున్నా అవి మెయిన్‌టెయిన్ చేసే మానవ సంబంధాలే తప్ప సహజ సంబంధ బాంధవ్యాలు కావని ఆమె నమ్మకం. చక్రవర్తిని విడిచి ఆమె వుండలేదు. అలా అని అతనితో తిరగనూలేదు. అతనికేమైనా ప్రమాదం జరిగితే అని తన మనసులోకి తరచూ వచ్చే ఆలోచనల్ని భయంగా ఆమె గమనిస్తుండేది. రానురాను ఆమెకది దుర్భర

## వేదన

ఏరు దాటేక—
ఎక్కి వచ్చిన తెప్పకు
నిప్పు ముట్టించాడో ప్రబుద్ధుడు!
అది కాస్తా కాలిపోతోంటే
అప్పుడు వాపోయాడు—
"అయ్యో! రాత్రి పడుతోంది
ఆవలి ఒడ్డున 'దివ్వె'ను
మరిచిపోయేనే!" అని.


—రసరాజు

నీరులేని శరత్కాల మేఘాన్ని చాతక పక్షి కూడా ఆశించదు.

—మహాకవి కాళిదాసు

ప్రతి మానవుని హృదయం ఒక శ్మశానం కావాలి. ఎందుకంటే అందులో తన స్నేహితుల తప్పులు పూడ్చడానికి.

—బాలో



# పునరంకితం

మౌతోంది. ఎప్పుడూ లేనిది చక్రవర్తి తనకు దూరమౌతున్నాడేమోనన్న శంక ఆమెను ఈ మధ్య పట్టి పీడిస్తోంది.

వ్యాపారం పేరుతో కావాలని తనను తప్పుకు తిరగడం లేదుగదా అతను. ఈ ఆలోచన వచ్చినప్పుడల్లా గూటికేసి దూకుతూ వస్తున్న కాల నాగును చూసిన పక్షిపిల్లలా ఆమె గుండెలు కొట్టుకునేవి.

ఛ. ఏమిటి ఇలా ఊహిస్తోంది తను. అలా ఎప్పటికీ జరగదు. వ్యాపారం పెద్దది. అన్ని విషయాలూ తనే స్వయంగా చూసుకోవాలి. ఒంటరి మనిషి. అని సర్ది చెప్పుకోవడానికి ప్రయత్నిస్తుంది మళ్ళీ తనకుతానే.

బెడ్‌ని ఆనుకుని వున్న రోజ్‌వుడ్ కాబినెట్ మీద వీనస్ నుంచి ఆమె దృష్టి పక్కనేఉన్న ఫొటోమీదకు మరలి.మనసు వెనక్కు నడిచి. గతం ఆమె ఆలోచనల్లో వర్తమానమై ఆ ఫొటోలో వున్న కస్తూరి క్రమంగా ఆమె ఆలోచనల్ని ఆక్రమించుకోసాగింది.

కస్తూరి వుంటే తన మానసిక కల్లోలాన్ని ఆమెకీ పంచికాస్త తేరుకోగలిగేది. ఎన్నాళ్ళయింది కస్తూరిని చూసి. మళ్ళీ ఎప్పుడైనా తను కన్పిస్తుందా! ముప్పైమూడేళ్ళ తన జీవితంలో శాంతి తనతో మానసిక సాన్నిహిత్యం వుందని భావించిన వ్యక్తులు ఇద్దరే ఇద్దరు. చక్రవర్తి, కస్తూరి.

ఆమెతో కలిసి పంచుకోని అనుభూతి బాల్యంలో తనకసలు ఉండేదా! ఎంతగా కలిసి మెలిసి తిరిగారు. స్కూల్లో, కాలేజీలో ఎప్పుడూ జంటగానే తిరిగే తామిద్దరినీ ఆశ్చర్యంగా, అసూయగా ఎన్ని కళ్ళు చూసేవి?

ఆ ఫొటో చాలా పాతది. అప్పుడు దానికి పదహారేళ్ళు. తనకంటే ఒక సంవత్సరం పెద్ద. వాళ్ళ నాన్న సహచర్యంలో వయసుకుమించి చదివి. తనకెన్నడూ అర్థంకాని విషయాలపై మాట్లాడుతుంటే తనెంత ఆరాధనగా చూసేది!

"నేనెప్పుడూ ప్రేమలో పడనేప్ స్వజాతి అభివృద్ధికి సెక్స్ చాలా బలమైన ఇన్‌స్టింక్ట్. జంతువుల్లో. మానసజీవులైన మనుషుల్లో స్త్రీపురుషులు జట్టుకట్టి సంతానం పొందేందుకు దోహదం చేసేదే ప్రేమ. చదువయ్యేదాకా సెక్స్‌కీ, దాని రూపమే అయిన ప్రేమకీ నా జీవితంలో ప్రవేశం లేదు."

అంటూ ఉండే కస్తూరికి పిల్లలు కూడా ఉండి ఉంటారీపాటికి. తనకు లేని అదృష్టం ఆమెకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంది శాంతి.

లేచి కిటికీవైపు నడిచిందామె. బరువైన కర్టెన్లు అంచులు లాగా. స్థిరమూ. చంచలమూ అయిన దృశ్యాన్ని చూడసాగింది. ఒడ్డున ఠీవిగా నిలిచిన స్కైస్క్రేపర్స్‌ని తాకడానికి సాగే సముద్రపు టలలు. మార్పు లేని తన జీవితంలానే ఆ దృశ్యం మారదు.

చక్రవర్తి సాన్నిధ్యం లేని క్షణాలు. అస్తిత్వం వ్యర్థమనిపించే యుగాలు. ఆలోచనల ఉచ్చు బిగిసి కళ్ళనీళ్ళ పర్యంతం అలుముకునే నిరాశా నిస్పృహలు. ఏ దిక్కూ తోచని శాంతి. ఆ ప్రగాఢ సుదీర్ఘ తిమిరంలో చక్రవర్తి గూర్చి వెల్లువలాటి ఆలోచనల పొంగుతో ఒంటరి.

* * *

"హిల్టన్ వెల్‌కమ్స్ హిజ్ ఎక్సెలెన్సీ చక్రవర్తి ఆఫ్ ఇండియా" చిరునవ్వుతో అన్నాడు మార్టిన్. చక్రవర్తి కారు దిగగానే కరచాలనంచేస్తూ.

"ఇంకానయం. ట్వెంటీ ఒన్ గన్‌తో రాయల్ సెల్యూట్ ఏర్పాటు చేయించావు

---

కవిత దుఃఖానికి తోబుట్టువు. బాధపడి కన్నీరు కార్చగల ప్రతివ్యక్తి కవితా హృదయం కలవాడే. ప్రతీ కన్నీటి బొట్టూ ఒక పద్యం. ప్రతీ హృదయం ఒక కావ్యం.

—ఆంద్రే

ప్రపంచం ఒక పెద్ద గ్రంథం. ఎప్పుడూ ఒకేచోట పాతుకుపోయే వాళ్ళు గ్రంథంలో ఒక పుట మాత్రమే చదువుతున్నారు.

—అగస్టీన్

---

## ప్రసక్తి

ఏపుపై

మూడు చారలు తెచ్చుకొన్నావు
ఉడుతా!
నీ మతము
శైవమా?
వైష్ణవమా?

తనువంతా
కుసుమ
పరాగము పూసుకొన్నావు
తుమ్మెదా!
అది
విభూతియా!?

—కె. శివకుమార్

---

"దీపావళి విష్ణుచక్రాన్ని అలా కాల్చగూడదని చెప్తే విన్నారు గాదూ!





నా మొక్కు నాకు చెల్లితే
సూడే, నీతోడే పిల్లా
నోముదండ కట్టి తీరనా!
కోండ్ర ఒకటి అతికిందా,
కొడితే గుమ్మెడు సద్దలు;
పట్టుచీర తెస్తానే
పట్నం చూపిస్తానే;
నా మొక్కు నాకు చెల్లితే
సూడే నీతోడే పిల్లా
నోములు పట్టించి తీరనా!

నీ మొక్కు చెల్లేదేనా?
సయిసూ, వయిసూ బావా
నిరుటి అప్పు తీరేదేనా?

పట్నం చూపిస్తావో,
పళ్ళ కోడె నమ్ముతావో!
మొగులుకేసి చూసి మురిసి,
మొక్కి మొక్కి ఉలుకుతావు
నీ మొక్కు చెల్లేదేనా?
సయిసూ, వయిసూ బావా
నిరుటి అప్పు తీరేదేనా?

సత్తీ! నా మొక్కు చెల్లి
సాతికార్తె కురిసిందా,
చాలు ఒకటి అతికిందా
మూలనిండుతవి గింజలు;
నా మొక్కు నాకు చెల్లితే
సూడే, నీతోడే పిల్లా
నందిలాంటి కోడెను కొననా!

పోరంబోకు పట్టాకే
పొంగి పొంగి కులుకుతావు;
సాతికొట్ట మరిగిందా,
సద్ద సంకటే దొరకదు;
కాలంతో కరువు తలచుకో,
సయిసూ, వయిసూ బావా
కాడెద్దుల బతుకు తలచుకో!

దొండ్రడి గప్ప డొంకల్లో
కోండ్రడ కోండ్రడ అంటున్నది;
కొట్టంలో దొడ్డుగాడు
కొచెర్ కొచెర్ అంటున్నది;
గుడగుడమని వానొస్తే
గుడిశంతా పొటుకైతే
సర్కారిచ్చే ఎరువుల
సంచి ఎక్కడేతామే?
నా మొక్కే నాకు చెల్లితే
సూడే నీతోడే పిల్లా
నడివూళ్ళో మిద్దె గట్టనా!

మెరుగ్గుమని దొంగలారి
మెరుస్తుంది, ఉరుముతుంది;
గుడిసందున మిట్టకెక్కి
గురుకుగురుకు మంటున్నది;
పాతకోట బావి కప్ప
పచేర్ పచేర్ అంటున్నది;
వాన రాదు గీన రాదు
వలెవాటేసోక్క ముద్దుగ,
సగం రాత్రి మొక్కెందుకు
సలి ముసుగేసోక్క బావా
నీ మొక్కే నీకు చెల్లెనా
సయిసూ, వయిసూ బావా
నిన్నటి అలుకంత తీరెనా ! !

---

కాదు." అతని భుజం మీద చెయ్యి వేసి లోపలికి నడుస్తూ అన్నాడు చక్రవర్తి.

"గుడ్ డే సర్" అన్నారు రిసెప్షన్‌లో వున్నవాళ్ళంతా ముక్తకంఠంతో వాళ్ళను విష్‌చేసి లిఫ్ట్‌వైపు నడిచాడు చక్రవర్తి మార్టిన్ వెంటరాగా. అతను ఆ హోటల్లో అడుగు పెట్టిన దగ్గర్నుంచీ స్టాఫ్ అందరి దృష్టీ అతనిమీదే వుంటుంది. ఏ హాలీవుడ్ నటుడికీ, ఏ రాజకీయ నాయకుడికీ లేనంత గ్లామర్ వుంది అతనికి అక్కడ. కేవలం కోటీశ్వరుడిగానూ, ఆరు షిప్పుల యజమానిగానూ, ఆస్ట్రేలియన్ గవర్నమెంట్‌లో మంచి పలుకుబడిగల వ్యక్తిగానే కాక, ఓ మంచి మనిషిగా. నెమ్మదస్తుడిగా, సాఫ్‌ను మరాదగా। టీప్ నేసే

పొలైట్ కస్టమర్‌గా అతన్ని అందరూ గౌరవిస్తారు. అతను హోటల్ ఖాళీచేసి వెళ్ళేప్పుడు అందరి జేబులూ బరువవడం అన్నిటికన్నా ఆఖరు కారణం.

చక్రవర్తిని అతని సూట్ దగ్గర వదిలి వెళ్ళిపోయాడు మార్టిన్. ఆ హోటల్లో పని చేసే ప్రతి వొక్కరికీ చక్రవర్తి అల వాట్లూ, అవసరాలూ క్షుణ్ణంగా తెలుసు.

అతను నోరు విప్పి చెప్పనక్కర్లే కుండానే కావలసినవన్నీ చకచకా జరిగి పోతుంటాయి. హోటల్లో దిగగానే అత నికి మొట్టమొదట కావలసింది గోరు వెచ్చని నీటిలో స్నానం. టాయిలెట్ తలుపు తెరిచాడు. టబ్‌నిండా నీళ్ళు పట్టి వున్నాయి సెంటెడ్ ఫోమ్ బాత్ బబుల్స్‌తో మల్లెపూవుల్లాంటి రెండు తెల్లని టవల్స్ చేతి కందుబాటులో, టబ్ దిగగానే కాళ్ళు తడి పీల్చుకోవడానికి రోజారంగులో నేలమీద పరచబడివున్న మందమైన టర్కిష్ టవల్. ఎయిర్ ఫ్రెషెనర్ తియ్యటి వాసన. వీటిలో ఏ ఒక్కటి సరిగ్గా అమరకపోయినా అతను సహించడు.

బట్టలు విప్పి మంచంమీద పడేసి బాత్ రూంలోకి అడుగుపెట్టాడతను. విమానాలు కిందనుంచి చూసేవారికేగాని, వాటిలో ప్రయాణించేవారికి అంత ఆనందాన్ని కలి గించవు. కొన్నివేల పరికరాలలో ఏ ఒక్కటి పనిచెయ్యకపోయినా ప్రాణాల మీద ఆశ వదులుకోవడమే. ప్రతి ప్రయాణం ఓ పునర్జన్మ. అందులో కూర్చున్నంతసేపూ టెన్షన్. అయినా మనిషి ప్రాణాలను పణంగా పెట్టి ఆడే ఆ జూదానికి అలవాటుపడిపోయాడు.

అరగంటసేపు స్నానం చేసి బడలిక వదిలించుకుని అతను బయటకు వచ్చేసరికి పొగలు కక్కుతున్న కాఫీ సిద్ధంగా వుంది. అంతకు ముందు విడిచిన బట్టలు లేవు. అప్పటికే లాండ్రీకి వెళ్ళిపోయుంటాయని జేబుల్లోని కాగితాలూ, డబ్బూ మాత్రం డ్రెస్సింగ్ టేబుల్ మీద వున్నాయి. కాఫీ తాగి పందొమ్మిదో ఫ్లోర్‌లోని స్విమ్మింగ్ పూల్ దగ్గరకు వచ్చాడతను. ఇల్యూమినేటెడ్ నీళ్ళు తళుకులీనుతున్నాయి. కాసేపు అక్కడ కూర్చున్నాడు.

ఆ హోటల్లో ఇరవయ్యో అంతస్తు-అందులోని సూట్ నంబర్ 201 అంటే అతని కెంతో సెంటిమెంటు. తన మొట్ట మొదటి షిప్పు కొన్నది ఆ రూంలో వుండగానే. అక్కడ నుంచీ జీవితంలో వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం కూడా అతని కివ్వకుండా అదృష్టదేవత పరిగెత్తిస్తోంది.



నటి హేమమాలిని

గదికి తిరిగి వచ్చేప్పటికి ఫోన్ మోగు తోంది.

"హెల్లో స్పీకింగ్ సర్"

"హాయ్ స్వీట్. ఎలా వున్నావ్?"

"అయామ్ ఆల్ రైట్. మీరెలా ఉన్నారు."

"ఫైన్."

"రమ్మంటారా!"

క్షణంసేపు ఆలోచించాడతను.

"నో. నాట్ నౌ. రేపు పదింటికి వస్తే సరిపోతుంది."

"ఓకే సర్. ఎయిర్‌పోర్ట్‌కు ఫోన్‌చేస్తే ఫ్లయిట్ లేటన్నారు. అందుకని మీరు వచ్చిన తర్వాత ఫోన్‌చేసి, రమ్మంటే వద్దామని...."

"ఇట్స్ పర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్. సీయూ టుమారో."

"గుడ్‌నైట్ సర్."

హెలెనా ఆ అమ్మాయిపేరు. సిడ్నీలో అతని ఆఫీస్ మేనేజర్ ఆమె. టైపు, షార్ట్‌హాండ్, ఫైలింగ్, టెలెక్స్ ఆప రేషన్, డ్రాఫ్టింగ్ అన్నిట్లోనూ ఆమెకు ప్రావీణ్యం ఉంది. చక్రవర్తి వ్యాపారం ఏటూ జడ్ ఆ అమ్మాయికి తెలుసు. ముందు ఆ ఆఫీస్‌లో రిసెప్షనిస్ట్‌గా చేరి సంవత్సరం తిరక్కుండానే అతని కుడి భుజమైంది.

చక్రవర్తి సాధారణంగా ప్రయాణం తర్వాత భోజనం చెయ్యడు. రాత్రి సదా కొండు గంటల తర్వాత అతని గదిలో ఫోన్ మోగడానికి వీల్లేదు. పడుకున్న అయిదో నిమిషంలో నిద్రవస్తే అదృష్ట వంతుల్లో అతనొకడు.

పొద్దున ఏడున్నరకు లేచేప్పటికల్లా

## ప్రసరాంకితం

ఇంజనీర్లు డిజైన్ చేశారు. ఓ వెల్ షేప్‌లో గ్లాస్ బాటమ్‌గా ఫ్లడ్‌లైట్లు వెలుతురుతో నిత్యం మెరిసిపోతుంటుందది. నీటికీ అతని జీవితానికీ అవినాభావ సంబంధం ఉంది. అతను ఎక్కడఉన్నా, నీటికి దగ్గరగా ఉంటాడు. ఆ ఇంట్లో ఏమూలనుంచి చూసినా కనబడుతుందా స్విమ్మింగ్‌పూల్. ఆ ఇంటికి మూడువైపులా సముద్రం కనిపిస్తుంటుంది.

గార్డెన్ ఛైర్‌లో కూర్చుని సముద్రం వైపు తదేకంగా చూస్తోంది శాంతి. పది సంవత్సరాలక్రితం ఇదే బొంబేలో ఆ కనపడే చౌపాటీ బీచ్‌లో పావలాకు రెండు వేపుశనగ పొట్లాలు కొనుక్కుని కబుర్లు చెప్పుకుంటూ, ఒకరి నొకరు ఆనుకుని యిసుకలో బలవంతాన నడుస్తూ గడిపిన యెన్నో అందమైన సాయంత్రాలు యేమైపోయాయి! బెస్ట్ కంపెనీ వాళ్ళ డొక్కుబస్సుల్లో మైళ్ళకు మైళ్ళు ఆఫీస్‌నుంచి ఇంటికీ, ఇంటినుంచి బీచ్‌కీ, బీచ్‌నుంచి సినిమాకీ చెట్టాపట్టా లేసుకుని తిరిగిన మర్చిపోలేని ఆ రోజులు ఈ రోజుల్ని మరీ దుర్భరంగా చేస్తున్నాయి. అంతకు ముందు బెజవాడ ఎస్సారార్‌లో చదివేప్పుడు కలిసి ఆడిన నాటకాలూ' పనిచేసిన రాజకీయాలూ, దొంగతనంగా కాలేజీ యెగ్గొట్టి పాత సినిమా హాల్స్‌లో మరీ పాత సినిమాలకు వెళ్ళి ఒకరి నానుకుని ఒకరు కూర్చుని తాము చూడకుండా యితరులను చూడనివ్వకుండా గుసగుసల్లో చెప్పుకున్న కోట్లకొద్దీ స్వీట్ నథింగ్స్‌లో ఏ ఒక్కటి యిప్పుడు మళ్ళీ యెదురు కాదేం! గాంధీ హిల్‌మీద తన పుట్టిన రోజు తమ రిద్దరే జరుపుకున్నప్పుడూ, అమరావతి గుహల్లో అతను చీకటిచాటున తనమీద ముద్దుల వర్షం కురిపించినప్పుడూ, హైద్రాబాద్ ఎక్స్‌కర్షన్‌కు వెళ్ళేప్పుడుసూపర్ డీలక్స్‌లో అర్ధరాత్రి తన వెనక సీట్లో జేరి నడుం చుట్టూ చెయ్యి బిగించి కొంటెతనాలు పోతే' పక్కసీటు పద్మావతి కెక్కడ మెలకువ వస్తుందోనని తన గుండె కొట్టుకున్నప్పుడు, నాగార్జునసాగర్‌లో అంతెత్తు

> ఒకరి లోపాలను ఒకరు క్షమించుకోలేని వారెవరూ స్నేహితులుగా ఎక్కువ కాలం వుండలేరు.
>
> —బ్రుయెరీ
>
> పొరపాటున విడిచిన రవ్వంత మాటను ఆరు గుర్రాలబండి కూడా వెనకకు మోసుకురాలేదంటారు చైనీయులు.
>
> —గోల్డ్‌స్మిత్

నుంచి పడే నీళ్ళను చూసి తను గుండెల మీద చేతులు వేసుకుంటే, అక్కడ ఉండవలసింది నీ చేతులు కాదు అని తన చెవిలో అంటే, ఆ సిగ్గులేనితనాన్ని ఎవరన్నా విన్నారేమోనని తను అటూ, ఇటూ చూసినపుడు, ఆ రాత్రి హోటల్లో తనను సగం మాత్రమే తిననిచ్చిన అతని చొరవకు చుట్టూ పదిమందీ ఏమనుకుంటారోనని తను బెదిరినప్పుడూ, పొద్దున్నే ఆరింటికి గెస్ట్‌హౌస్ బాల్కనీలో నిలబడి నదిని తదేకంగా చూస్తుంటే వెనకనుంచీ హఠాత్తుగా వచ్చి తన కళ్ళు మూస్తే కింద మొక్కలకు నీళ్ళు పడుతున్న తోటమాలి తమను చూసి ముసిముసిగా నవ్వినప్పుడూ స్తంభించిపోయిన కాలం, ఇప్పుడూ స్తంభించిపోయే వుంది.

కానీ అనుభవాల్లో ఎంత తేడా!

"ఈ శాంతికోసం నేను పోగొట్టుకోలేనిదంటూ ఏమీ లేదు" అని ఎన్ని సార్లు అనలేదు? ఎన్నిసార్లు నిరూపించలేదు" ఆఖరికి నాళ్ళ అమ్మా, నాన్నా వద్దంటే "కని పెంచినందుకు థాంక్స్. మీ ఆస్తి నాకు వద్దు. శాంతి నాతో వుంటే నాకు లేనిదంటూ ఏమీలేదు. గుడ్ బై" అని కోటగోడ లాంటి వంశాన్ని ఛేదించుకుని, కట్టు గుడ్డలతో ఉద్యోగం కోసం బయల్దేరిన ఆ నాటి ప్రేమలో ఎన్నోవంతు ఈ నాడు చూపించినా, సంతోషపడకపోయుండా తను?

"టీ చల్లారిపోతోందమ్మా" వని మనిషి నమ్రతగా చెప్పి వెళ్ళిపోయింది.

"టీ ఏం ఖర్మ యవ్వనం, కోర్కెలు, ఆశలు, జీవితాలే చల్లారిపోతున్నాయి" అనుకుందామె.

అంధేరీలో ఓ చిన్న ఇరుకు గదిలో మొదలైనా, తమ కాపురం ఎప్పుడూ చీకటి నీడలకు పరిమితంకాలేదు. అతనికి మొట్టమొదట ఓ షిప్పింగ్ కంపెనీలో దొరికిన చిన్న ఉద్యోగం అంచెలంచెలుగా పెరిగి

## రాజకీయవాది

ఎప్పటినుండో ప్రయత్నిస్తున్నాను
పాదరసాన్ని—
వేలిక్రింద నొక్కి పట్టాలని,
రంగు మార్చని—
ఊసర వెల్లిని చూడాలని,
కాని—
వేలు తీసి చూస్తే ఏముంది!
వట్టి ఖాళీ మాత్రమే మిగిలింది,
వెనుదిరిగి చూస్తే ఏముంది!
వేరే రంగుతో వెక్కిరించింది,
నేడు రాజకీయవాది అంతే!

—దాసం వెంకటరావ్



అదే కంపెనీకి మేనేజరయ్యే ఎంతో తన పట్ల అతని ప్రేమ తరగలేదు. నా మనసుకు కాంతివి. నా జీవితానికి కాంతివి అని పదేపదే అనే అతని అనురాగాన్ని భరించలేక ఎంత ఉక్కిరిబిక్కిరయింది తను. ఎప్పుడైనా, దేన్నైనా కావాలీ అని కోరిందా! ఎవరికోసం ఈ ఐశ్వర్యాలూ, రాజభోగాలూ! నాకీ జీవితం వద్దూ అని ఎన్నిసార్లు అతనితో పాటు దేవుడి కాడా మొరపెట్టుకోలేదు! ఒక్కసారిగా ఎందుకని ఆ ఇద్దరూ తన మీద ఇంత నిర్దయ చూపిస్తున్నారు? మనిషి దేన్నైనా తట్టుకోవచ్చుగానీ ప్రేమ రాహిత్యాన్ని మాత్రం కాదు. అందులోనూ స్వర్గంలో సంవత్సరాల పాటు తనను ఓలలాడించి క్రమక్రమంగా ఈ ఒంటరితనపు నరకంలోకి తోసివేయదగినంత పాపం ఏం చేసుకుంది తను? ఎందుకింత కక్ష తన మీద?

ఆలోచిస్తున్న కొద్దీ శాంతి కళ్ళు నీళ్ళతో నిండిపోతున్నాయి. ఎన్ని రోజులు, నెలలు, సంవత్సరాలు ఈ నిరీక్షణ!

"ఏం చేసుకుంటారు ఇంత సంపాదించి!" అంటే-

> ఆచారమనే మట్టిదేవతను బద్దలు కొట్టి నూతన సత్యములను, నూతన ధర్మములను, స్వీకరిస్తేనే గాని, ఏ జాతీ అభివృద్ధి పొందలేదు.
>
> —ఇబ్సెన్

"కసి. నీకు డబ్బులేదని సంఘం నిన్ను నాదాన్ని కాకుండా చేయాలని చూసింది. అదే కారణంచేత మా వంశం నిన్ను, నిన్ను కట్టుకున్న నన్నూ వెలివేసింది. నేను ఉద్యోగంలేక ఊరిమీద తిరుగుతుంటే "ప్రేమ ఫలించింది చాలదా, అది తిని బ్రతకరాదూ" అనివెక్కిరించింది. ఆ సంఘాన్నీ, ఆ ఎత్తిపొడుపులనూ, వెక్కిరింతలనూ మనసులో ఉంచుకున్నాను. సంపాదిస్తాను, అపరిమితంగా సంపాదిస్తాను. నిన్ను సింహాసనం ఎక్కిస్తాను. నిన్ను అవమానించిన వాళ్ళందర్నీ, నీ అభిమానాన్ని గాయపరచిన వాళ్ళందర్నీ ఆఖరిరోజున ఆహ్వానించి, వాళ్ళందరి ముందూ



ఈ టన్నుల కొద్దీ డబ్బు గుమ్మరించి, వాళ్ళు ఆరాధించే ఈ చిత్తు కాగితాలకు నిప్పంటించి, వాళ్ళ విలువలూ, అభిరుచులూ ఎంత హేయమైనవో, నా దృష్టిలో ఎంత హీనమైనవో నిరూపించి ఆ మసితో వాళ్ళ మొహాలకు రంగుపూస్తాను. నా శాంతిని అవమానించిన ఈ సంఘం మొత్తానికీ చితి పేరుస్తాను."

"ద్వేషించడంవల్ల ఎవరూ, ఏమీ, ఎప్పుడూ సాధించలేరు. తప్పు చేస్తున్నావు. నా ద్వేషమే, నా పగే నన్నింతవాణ్ణి చేసింది."

"దాని ఫలితం నా చేతిమీదే. నేను బలైపోతున్నాను. మీ ఆత్మ తృప్తికోసం, మీరు సాధించుకోబోయే కక్ష కోసం నేను క్షణక్షణం చస్తున్నాను. మీ లక్ష్యం నెరవేర్చుకునే రోజుకు ఈ శాంతి మిగలదు. ఆమె అవశేషాలే వుంటాయి."

"నో. నా ప్రేమ నీ చుట్టూ కట్టిన వలయం అభేద్యం. అందులోకి ప్రవేశం అనితరసాధ్యం."

"అప్పుడు ఇంకెవరూ నా దగ్గరకు రాలేరు. నేనే ఈ ఏకాంతంలో నీకోసం నిరీక్షణలో కరిగిపోయి, ఆహుతైపోయి, నా చివరి క్షణాల్లో ఓ కన్నీటి బొట్టు కోసం పరితపించిపోయే సమయంలో నువ్వెక్కడో మిలియన్ల కాంట్రాక్టుల మీద సంతకాలు చేస్తూ రాబోయే లాభాలను తలచుకుని పొంగిపోతుంటావు. ఓ గృహిణి జీవితానికి నా అంతకన్నా సార్థకత ఏం కావాలి?"

"నో శాంతీ" గట్టిగా తన నోరు మూశాడతను. "నేనీ భూమ్మీద ఉన్నంతకాలం దేవుడికూడా ఆ దమ్ముండదు నిన్ను దరిచేర్చుకోవడానికి."

అటువంటి సంభాషణలు ఎన్నిసార్లు జరగలేదు తమ మధ్య. వాటివల్ల ఏం ప్రయోజనాన్ని సాధించగలిగిందతను? ఏకాంతాన్ని జయించడానికి స్త్రీకి పురుషుడూ, పురుషుడికి స్త్రీ ప్రకృతి సిద్ధమైన పద్ధతి. పుస్తకాలూ, సంగీతం, సినిమాలూ, విహారాలూ కృత్రిమం. చీకటిని దూరం చేయడానికి సూర్యుడు కావాలి. నియాన్ లైట్లు, సోడియం వేపర్ లాంపులూ, మెర్క్యురీ దీపాలూ కేవలం అలంకారాలు.


* * *

మార్బుల్ బార్‌లో కూర్చున్నారు చక్రవర్తి, హెలెనా, మరో ఇద్దరు పెద్ద మనుషులూ. వాళ్ళలో ఒకాయన ఆస్ట్రేలియన్ వీట్ కార్పొరేషన్‌కు ప్రెసిడెంట్. రెండో ఆయన సెక్రటరీ. ఆ దేశం నుంచి మిడిల్ ఈస్ట్‌కు వీట్ ఎక్స్‌పోర్టు చేయడానికి చక్రవర్తి షిప్పులను వుపయోగించాలని నిర్ణయం జరిగింది. ఆ ఉదయమే ఫైనలైజ్ అయి సంతకాలు కూడా అయిపోయాయి. ఆ సందర్భంలో చిన్న పార్టీ ఇస్తున్నాడు చక్రవర్తి.

వెయిటర్ డ్రింక్స్ తీసుకొచ్చాడు.

"లాంగ్ లివ్ ది వీట్ కార్పొరేషన్" అన్నాడు చక్రవర్తి తన బ్లడీ మేరీ గ్లాసును ఎత్తిపట్టుకుని.

"ఫర్ ది హెల్త్ ఆఫ్ మిష్టర్ చక్రవర్తీ అండ్ హిజ్ నావిగేషన్" అన్నారు



నీ ముక్కు క్రింది
దొండపండు చూచి
కాకి రేపిన ఎద్దు
పుండేమో ననుకున్నా

నీ గుండెపై పిండి కొట్టబడ్డ
పాల బండలు చూచి
చితి ప్రక్కన పగిలిన
కుండ పెంకు లనుకున్నా

నీ యౌవన సుధ గ్రోలిన
కామాంధులంతా కలసి
నీకు చరమగీతం పాడుతుంటే
విధిలేక వంత కలుపుతున్నా.

—రవిప్రసాద్

గెస్టులు షాంపేన్ గ్లాసులు తాకించి.

"చీర్స్ టు యువర్ కాంట్రాక్ట్" అంది హెలెనా.

సాధారణంగా అటువంటి సమయాల్లో వ్యాపారంలో నుంచి వ్యక్తిగత విషయాల లోకి సంభాషణ జారిపోతుంటుంది.

"మీరు ఎక్కువగా ఇతర దేశాలు తిరుగుతుంటారు కదా. మరి మీ వైఫ్‌ను తీసుకు వెళ్ళరా?" గెస్టుల్లో ఒకాయన అడిగాడు.

"ఫ్లైట్స్ ఆమెకు పడవు. అదో రకమైన ఫోబియా. చిన్నప్పుడు ఆమె అన్న యుద్ధంలో విమాన ప్రమాదంలో మరణించాడు. ఆ యాక్సిడెంట్ ఆమె మీద విపరీతమైన పరిణామాన్ని చూపించింది. మొదటిసారి మేమిద్దరం విమానమెక్కినప్పుడు ఆమె అంతులేని సంఘర్షణకు లోనైంది. తర్వాత కూడా ఓసారి అలాగే జరిగితే ఇక ఆ ప్రయత్నానికి స్వస్తి చెప్పాం. డాక్టర్లు కూడా వద్దన్నారు."

"అన్‌ఫార్చునేట్. మరి పాపం ఆవిడకు బోర్ కొట్టదూ ఒంటరిగా ఉండాలంటే."

"వెల్. అది తప్పనిసరి. కానీ నేను ఇండియాలో ఉన్నంతకాలం మేమిద్దరం కలిసే ఉంటాం కదా" అన్నాడు చక్రవర్తి.

సంవత్సరంలో ఎన్ని రోజులు మీరు ఇండియాలో ఉంటారు అని వాళ్ళడగలేదు. "థాంక్ గాడ్" అనుకున్నాడతను.

తర్వాత సంభాషణ వేరే విషయాల్ని చుట్టి హెలెనా మీదకు వచ్చి ఆగింది.

# సమాధి - పునాది

- రుద్రవఝల రామకృష్ణారావు



ఇల్లు కట్టడంకోసం
ఒక మంచి ముహూర్తంలో
పునాదులు త్రవ్వుతున్నారు
కొంతలోతు త్రవ్వేరు.
"మట్టి బాగుం"దన్నారు.
"స్థలాభోగం-శిలాభోగ" మన్నారు.
ఇంకా కొంచెం త్రవ్వేరు.
ఎముకలు, మనిషి పుర్రెలు పడ్డాయి.
"ఇంక చాలు, ఇంక చాలు,
ఇది మరుభూమి, వదలండి, పదండి."
పుర్రె నవ్వుతుంది
"సమాధిలేందీ-పునాదెక్కడని?"

ఇంకో స్థలం చూసేరు.
"పెహబాస్!" బాగుందన్నారు.
పెద్ద ఎత్తులో తిరిగి త్రవ్వేరు.
"పూర్వం వసతి గృహాలేమో
చక్కని నేల; సమతలా
వుం"దన్నారు
త్రవ్వకాలలో పూర్వపుటింటి
వాకిటి గోడల సమాధులు,
గుమ్మాల "అవశేషాలు" దొరికేయి.
కూలిజనం. మేస్త్రీలు ఈ "డ్రెబిస్"
తీసి.
క్రొత్త ఇంటికి పునాదులు
లారీఎత్తున తీసేరు.

విచిత్ర భవనం కట్టేరు, కాని.
ఇటుకల, గుమ్మాల అవశేషాలు
మాత్రం
పువ్వుతున్నాయి-వాటిలో అవి.
"ఇది మాత్రం మరుభూమి కాదా?
మన అస్థిపంజరాలు, పుర్రెలు.
గుమ్మాల, ఇటుకల, గోడల
అవశేషాలు కావా!" అని.

ప్రాణులుగాని, కట్టడాలుగాని,
జంతుగాని-జలంగాని
సమాధిపైనే పునాది వేసుంది.
క్రొత్త సృష్టికి దారితీస్తుంది.

ప్రాణికోటి పుట్టి, పెరిగి,
సమాధిలో కలసి, తిరిగి,

పునాదిలా; పసిప్రాణిలా,
ఎడతెగని ఉత్పత్తి-స్థితి-లయాలకి
కారణభూతు లౌతున్నాయి

సముద్ర కెరటం పుట్టి, పెరిగి, లేచి,
విరిగి, తిరిగి, తల్లిగర్భంలో కలసి,
క్రొత్త కెరటంగానో, చిరు అలగానో,
ఉప్పెనగానో; ముప్పుగానో
పుడుతూనే వుంది.

మబ్బులు కూడి,
వానై వెలిసి,
నీరై; తిరిగి మబ్బై,
తన సమాధిలోనే
పునాదేసుకుంటుంది.

మెరుపులు మెరసి,
ప్రకాశించి, మాయమై,
తిరిగి, తిరిగి మెరుపులై,
సృష్టిలో కొస్తున్నాయి.

కెరటాలే విరగకపోతే?
మబ్బులే విడవడకపోతే?
మెరుపులే మరుగవకపోతే?
ప్రాణులు సమాధవకపోతే?
క్రొత్తసృష్టి ఎలా జరుగుతుంది?
పరిణామం ఎలా వీలుపడుతుంది?

# పునరంకితం

"షీ ఈజ్ మై ఎస్సెట్. ఈ బిజినెస్‌లో నాకు తెలీని విషయాలు కూడా కొన్ని ఆమెకు తెలుసు. ఆమె ఇక్కడ నా ఆఫీస్ వ్యవహారాలు చూస్తుండబట్టే నేను నిశ్చింతగా వుండగలుగుతున్నాను, ప్రయాణాలు చెయ్యగలుగుతున్నాను" అన్నాడతను గర్వంగా వాళ్ళవైపు చూస్తూ.

అది పొగడ్తకాకపోయినా. హెలెనా సిగ్గుపడింది.

"అయితే మీరిక్కడ లేనప్పుడు. ఏమైనా అవసరమైతే ఆమెను కాంటాక్ట్ చేస్తాం."

"ష్యూర్. కొన్నికొన్ని డెసిషన్స్ తీసుకునే అధికారం కూడా ఆమెకుంది. ఆమె మాట ఇస్తే నేనిచ్చినట్టే" అన్నాడు చక్రవర్తి ఆమె గ్లాస్‌లో మరి కొంచెం వైన్ పోస్తూ.

"థాంక్స్." అందామె చిన్నగా.

డిన్నర్ సర్వ్ చేయబడింది. పెకింగ్ డక్ స్పెషల్ ఆ రోజు. పిజియన్ సూప్. హాకియన్ ప్రాన్, మీ ఫ్రైడ్ ఈల్స్ టేబుల్‌మీద చూస్తేనే నోరూరించేట్టు అరేంజ్ చెయ్యబడ్డాయి.

మౌనంగా డిన్నర్ పూర్తిచేశారు.

గెస్ట్సుకు వీడ్కోలుచెప్పి లాంజ్‌లో నిలబడ్డారు హెలెనా, చక్రవర్తీ.

"మేడమ్‌కు ఫోన్ చేశారా?"

"బుక్ చేశాను. ఏ నిమిషంలోనైనా రావచ్చు" అన్నాడతను సిగరెట్ వెలిగించుకుంటూ.

"చొరవ తీసుకుంటున్నానని మీరనుకోకపోతే ఓ మాట చెప్పనా" అందామె.

"ఏమిటది" అన్నాడతను కొంచెం ఆశ్చర్యంగా.

"ఏ స్త్రీకైనా కామన్‌గా కావలసింది ఒకటే. తనను అర్థం చేసుకునే భర్త. ఐశ్వర్యాలూ, అంతస్తులూ కాదు. అవి కేవలం జీవితానికి మెరుగుపెట్టే పై పూతలు మాత్రమే. వెళ్ళొస్తాను. గుడ్‌నైట్."

"వాట్ డూ యూ మీన్" ఆమె చెయ్యి పట్టుకుని ఆపాడతను.

మెల్లగా వదిలించుకుని అందామె. ఓ క్షణం అతని కళ్ళలోకి చూసి,

"మీరు చిన్నపిల్లలు కాదు అర్థంచేసుకోలేకపోవడానికి."

కారు డోర్ తెరిచి పట్టుకున్నాడతను. అది అతని ప్రత్యేకత. తనకింద పనిచేసే వాళ్ళనుకూడా వీ ఐ.పీ. ల్లా ట్రీట్ చేస్తాడు. ఆమె స్టీరింగ్ ముందు కూర్చుంది.

"పరాయి ఆడదానికి ఇంత మర్యాద ఇచ్చేవారికి స్వంత పెళ్ళాం పట్ల తన బాధ్యత ఏమిటో ఇతరులు చెప్పాలా.... ఓకే.... గుడ్‌నైట్."

ఆమె తెల్లని చిన్న రెనాల్ట్ కారు మెల్లగా కదిలింది. ఓ నిమిషం పాటు అక్కడే నిలబడ్డాడతను.

గదిలోకి వచ్చి బ్లాంకెట్ కప్పుకుని సిగరెట్ వెలిగిస్తే భరించలేని ఒంటరితనం అనిపించింది. తన చుట్టూ సంపద. తన కాళ్ళకింద ప్రపంచం. తనకోసం. కేవలం తన కోసమే యెదురుచూసే శాంతి. ఎంత గర్వపడాల్సిన విషయం? అయినా ఏదో తపన. నిర్వచించలేని అసంతృప్తి. మనిషి మొదటి వూపిరి దగ్గర్నుంచీ చితిమంటల వరకూ వూపిరంత సహజమైన అసంతృప్తి. ఊపిరికూడా పీల్చుకో నివ్వనంత అసంతృప్తి. కారణం....తన బలహీనత. శాంతి తన సర్వస్వం. నో డౌట్. ఆమె కోసం ఏం చెయ్యడానికైనా వెనకాడడు. కానీ, ఎందుకిలా ఆమె అభీష్టానికి వ్యతిరేకంగా వ్యాపారం పేరుతో ప్రపంచమంతా తిరుగుతున్నాడు! ఎందుకని ఈ వ్యసనాన్ని జయించలేకపోతున్నాడు. ఫలానా బిజినెస్‌లో లాభాలు వస్తాయని తెలిస్తే ఈ లోకంలో యింకెవరూ శాంతితో సహా గుర్తు రాకుండా పోతారేం? ఏదోశక్తి తనను బలవంతాన అటు లాగేస్తుం దెందుకని! ఆ ఆకర్షణను తను ప్రతిఘటించలేకపోతా దెందుకని!

> అనేక సుఖాలు దొంగనోట్లలాంటివి. వాటి విలువ తెలుసుకొనే వరకు మాత్రమే అవి చలామణీలో వుంటాయి.
>
> —జాన్‌సన్
>
> చీకటిలో తారకలు కనిపిస్తాయి. విచారంలోనే సత్యాలు దర్శనమిస్తాయి.
>
> —బెయిలీ

గెలుపులో ఆనందం వుంది. ఉత్సాహం ఉంది. థ్రిల్ ఉంది. ఓ బిజినెస్ డీల్‌లో లక్షల లాభం సంపాదిస్తే ఆ విజయంవల్ల కలిగే ఆనందం అనిర్వచనీయం. ఆ ఆనందం కోసం మనిషి దేన్నైనాసరే త్యాగం చెయ్యడానికి వెనకాడడు. పెళ్ళాం, బిడ్డలనైనాసరే.

అతనికి తనెప్పుడో చదివిన రస్కిన్ వ్యాసాల్లో ఓ వాక్యం గుర్తొచ్చింది. "ఎర్నింగ్ మనీ ఈజ్ ఎ గేమ్" అన్న ఆ వాక్యం "ది క్రౌన్ ఆఫ్ వైల్డ్ ఆలివ్" లోనిది. డబ్బు ఇచ్చే సౌఖ్యాలమీద తన మక్కువ తీరిపోతోంది. అయినా, అదిచ్చే గెలుపు, గుర్తింపు, అధికారం ఇంకా ఇంకా తనక్కావాలి.

శాంతికి తనేమీ అన్యాయం చేయడం తప్పించి మరో స్త్రీని ఎరగవు. ఆమె లేదు. తన శరీరం, అంతరంగం శాంతిని గుండెల్లో తనకున్న బలమైన స్థానం తన

మా ఖాతాదారులకు, డీలర్లకు దీపావళి శుభాకాంక్షలు !



# పునరంకితం

కెంతో ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్నీ ఇస్తుంది నిజంగా. పూర్ శాంతి.. ఐ మస్ట్ డివోట్ మచ్ టైం ఫర్ హర్.... అనుకున్నాడు.


అతనికో సంఘటన గుర్తొచ్చింది. లండన్ నుంచి స్టేట్స్ బయల్దేరాడారోజు. అప్పటికి రెండు నెలల పది రోజులయింది శాంతిని చూసి. స్టీల్ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ మర్నాడు న్యూయార్క్‌లో. తీరా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చేసరికి ఆలోచనలు మారిపోయాయి. తప్పనిసరిగా అటెండ్ అవాల్సినంత ముఖ్యమైన మీటింగ్ కాదది. బొంబే వెళ్తే శాంతికి సడెన్ సర్‌ప్రైజ్ ఇవ్వొచ్చు. ఆ కళ్ళల్లో తనను చూడగానే వెలిగే వెయ్యి దీపాల కాంతిలో ఈ చికాకులన్నీ మర్చిపోవచ్చు. ఎస్. ప్రస్తుతం నాక్కావలసింది శాంతి.... మనశ్శాంతి. అనుకుని వెంటనే ప్రయాణం మార్చుకున్నాడు.

శాంతాక్రజ్ నుంచి బయట పడేసరికి రాత్రి పదిన్నర. టాక్సీలో ఇంటికి చేరేసరికి పదకొండున్నర. సాధారణంగా అతను రావడానికి ముందు రెండు రోజుల నుంచీ పనివాళ్ళతోసహా అందరూ వెయ్యి కళ్ళు పెట్టుకుని ఎదురు చూస్తుంటారు అలాంటిది అతనంత సడెన్‌గా వచ్చేసరికి అందరికీ మతులు పోయాయి.

"ఉష్.. గొడవ చెయ్యకుండా పోయి పడుకోండి" అని మెల్లిగా పిల్లిలా అడుగులు వేసుకుంటూ బెడ్‌రూంచేరుకున్నాడు. పాలమీగడల్లాంటి తెల్లని దుప్పటి పరిచిన రివాల్వింగ్ డబుల్‌కాట్‌మీద అటువైపు తిరిగి పడుకునివుంది శాంతి. చప్పుడు కాకుండా ఆమె మీదకు వంగి చూశాడతను కనురెప్పలు ఆపలేని కన్నీటి ప్రవాహాలు కిందకు జారి తడిసిన తలగడ. చివుక్కుమంది అతని మనసు.

"అన్నీ వుండీ యేమీ లేని నిరుపేదను నేను."

అనే ఆమె మాటలు గుర్తొచ్చి అతని గుండెలు పిండినట్లయింది. ఇంకొంచెం ముందుకు వంగి ఆమె పెదవులపై సున్నితంగా ముద్దు పెట్టుకున్నాడతను.



దీపం నుంచి దీపం
చిత్రం : ఎస్. రవిశంకర్. హైదరాబాద్

అప్పుడు తెరుచుకున్న ఆ కళ్ళలోని భావాల్ని నిర్వచించడానికి ఏ మహా రచయితకు శక్తి చాలుతుంది? ఆ ఆనందాశ్చర్యాలను వెలకట్టడానికి ఏ కొలమానాలున్నాయి! ఆ అనుభవాన్ని భరించడానికి యెంత పెద్ద గుండె అయితే నిండిపోకుండా వుంటుంది? ఆ పులకింత మళ్ళీ పొందాలంటే యెన్ని జన్మలెత్తాలి.

భారంగా కళ్ళు మూసుకున్నాడు చక్రవర్తి.

తను తలుచుకుంటే అటువంటి అనుభవాలను కొల్లలుగా పొందవచ్చు. శాంతికి శాంతిని ప్రసాదించవచ్చు. కానీ తనకది సాధ్యమయ్యే పనేనా!

మనిషి ఓ స్థాయికి వచ్చేవరకే అతనిమీద మనసుకు అధికారం వుంటుంది. ఆ తర్వాత అతను వ్యాపకాలు, వ్యసనాలైన బానిస.

*  *  *

సింగపూర్ ఎయిర్‌లైన్స్- డిసి 10 విమానం కౌగలించుకుంటున్న మబ్బుల్ని తాపీగా విడిపించుకుంటోంది. ఫస్ట్‌క్లాస్‌లో ఎక్కువమంది లేరు. చక్రవర్తికాక మరో ముగ్గురు జాపనీస్ వాళ్ళు బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కాబోలు. తమ ముందు ప్రాజెక్ట్ రిపోర్ట్ లాంటి దేదో పెట్టుకుని కాగితాల మీద లెక్కలు వేసుకుంటూ, బీరు తాగుతూ వాళ్ళ భాషలో మాట్లాడుకుంటున్నారు.

మామూలుగా అయితేచక్రవర్తి మిగతా వారికి తనను పరిచయం చేసుకోవడం, వాళ్ళ విషయాలు తెలుసుకోవడం, పరస్పరం సంబంధించిన విషయాలైతే ఆఫర్లు, ప్రపోజల్స్ యివ్వడం లాంటివి చేస్తాడు. అతని అగ్రిమెంట్లు సగం ఫ్లైట్లలో ఫైనలైజ్ అయినవే. కానీ ఈ రోజు అతని మూడ్ బాగుండలేదు. పదేపదే శాంతి గుర్తొస్తోంది.

"ఏం తీసుకురమ్మంటారు సర్" వినయంగా అడిగింది ఎయిర్ హోస్టెస్.


"ఏం అక్కర్లేదు" అన్నాడతను.

"బయల్దేరిన దగ్గర్నుంచి మీరేం తీసుకోలేదు. ఎందుకలా వున్నారు.... బావుండలేదా వొంట్లో." అతని చెయ్యి పట్టుకుని టెంపరేచర్ చూడబోయిందామె.

"అయామ్ ఆల్‌రైట్. థాంక్స్" అన్నాడతను.

"మెనూ చూడండి. మష్‌రూం ఆమ్లెట్ చాలా బాగుంది ఈ రోజు. టొమాటో గ్రిల్స్‌తో కలిపి తీసుకురానా!"

"చూడు బేబీ. నువ్వు నన్నెం



యింప్రెస్ చెయ్యక్కర్లేదు. మీ ఎయిర్ లైన్ చాలా మంచిదని నాకు తెలుసు. నాకిప్పుడు కావలసింది ఏకాంతం. ప్లీజ్ లీవ్‌మీ ఎలోన్."

విచిత్రంగా చూసిందామె అతనివైపు.

"లేవండి అయితే. పక్క వేస్తాను. కాసేపు పడుకుందురుగాని" దిళ్ళు, బ్లాంకెట్ తీసింది.

అతను పడుకున్న కాసేపటికి ఓ ఆస్పిరిన్, మంచినీళ్ళూ తెచ్చి "వేసుకోండి. తలనొప్పి వుంటే తగ్గిపోతుంది" అంది.

లైట్లు ఆఫ్‌చేసి అతనిమీద బ్లాంకెట్ సరిగ్గా కప్పి వెళ్ళిపోయింది.

* * *

అతను కళ్ళు తెరిచేసరికి అంతా నిశ్శబ్దం. అతని ఉనికి అతన్నే భయపెట్టేంత నిశ్శబ్దం. ఒక్కసారిగా లేచి కూర్చున్నాడతను. పక్కకు చూశాడు. జాపనీస్ లేదు.

ఆమె మళ్ళీ వచ్చింది.

"ఎక్కడున్నాం మనం."

"జకార్తాలో లాండయి ఇరవై నిమిషాలైంది. ఇంకో పది నిమిషాల్లో టేకాఫ్."

"ఆస్పిరిన్ బాగా పనిచేసింది. ఐ ఫీల్ బెటర్ నౌ....థాంక్స్" అన్నాడు.

"నా పేరు షీలా"

"గుడ్‌నేమ్....గుడ్ లుక్స్"

"మాది ట్రివేండ్రం...."

మళ్ళీ ఓసారి పరీక్షగా చూశాడామెను. చెప్పకపోతే ఆమె కేరళ అమ్మాయని తెలుసుకోవడం కష్టం.

"సింగపూర్‌లో డ్యూటీ దిగిపోతున్నాను నేను" అంది.

"ఆహా!"

"మళ్ళీ ఎల్లుండి వరకూ పనిలేదు."

తలపంకించాడతను.

"ఏ హోటల్లో దిగుతున్నారు?"

చెప్పాడు.

కాసేపు తటపటాయించిందామె. తానూహించిన ఆహ్వానం అతని దగ్గర్నుంచి రాకపోవడంతో.

"కాఫీ తీసుకురానా" అంది.

"కాఫీ కాదు. బ్లడీమేరీ చెయ్యగలవా నువ్వు."

"ఓ మీక్కూడా బ్లడీ మేరీ ఇష్టమా! ఐ లైకిట్ వెరీమచ్. ఒక్కక్షణం-ఇప్పుడే తెస్తాను" లోపలికి వెళ్ళిందామె కర్టెన్ తొలగించి.

"రేపంతా ఫ్రీ నేను" అందామె అలవోకగా గోళ్ళు చూసుకుంటూ.

> పెరుగు తీపి, తేనె తీపి, ద్రాక్ష తీపి, అమృతం తీపి. ఎవడి మనస్సు దేనిమీద లగ్నమై వుంటుందో వాడికి అదే తీపి.
>
> —ఒక సామెత
>
> మనం చేస్తున్న ప్రతి పనీ మనకి సుఖాన్ని అందించలేకపోవచ్చు. కానీ ఏ పనీ చెయ్యకుండా కూర్చోవడంలో అసలు సుఖం లేదు.
>
> —డిస్రేలీ

డ్రింక్ సిప్ చేస్తూ తల ఊపాడతను విన్నానన్నట్టు.

అప్పటికర్థమైంది ఆ అమ్మాయికి తను ఇందాకటినుంచీ డయల్ చేస్తున్నది రాంగ్ నంబరని.

* * *

నాసిమ్ హిల్ ప్రాంతంలో కట్టిన ఓ పదిహేనంతస్తుల సెంచరీ పార్క్ షెరటన్. సింగపూర్‌లో కొత్తగా వెలసిన మరో ఆధునాతనమైన ఇంటర్నేషనల్ హోటల్. చాక్లెట్ రంగులో చూడముచ్చ


దీపావళి శుభాకాంక్షలతో




మీ పారిశ్రామికావసరాలకు ఉపయోగపడే ఆక్సిజన్ మరియు ఎసిటిలిన్ గ్యాస్‌కు సంప్రదించండి :

యూనివర్శల్ ఆక్సిజన్ కంపెనీ

27-10-21, గవర్నరుపేట :: విజయవాడ-520 002.

ఫోన్ : 75933 & 61552

ఆక్సిజన్ ఫ్యాక్టరీ : గుత్తిరోడ్, కర్నూలు. ఫోన్ : 905

ఎసిటిలిన్ ఫ్యాక్టరీ : కంచికచర్ల, కృష్ణాజిల్లా. ఫోన్ : 59

బ్రాంచీలు : 3-5-1092/3B వెంకటేశ్వర హౌసింగ్ కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్

13/47, పాల్వంచ, ఖమ్మం జిల్లా.

## ప్రసారంకితం

టగా వుండే ఆ హోటల్లో ఫైవ్ స్టార్ హోటల్స్ కుండవలసిన హంగులన్నీ ఓ మోతాదు ఎక్కువలోనే వున్నాయి. ప్రవేశానికి మెత్తని ఎర్రని కార్పెట్లు, టెలిఫోన్, రేడియో, టీవీ, ఫ్రిజ్, పైప్డ్ — ఇన్ మ్యూజిక్, 24 గంటలూ రూం సర్వీస్ బ్యూటీ సెలూన్లు, షాపింగ్ ఆర్కేడ్, స్విమ్మింగ్‌పూల్ ప్రతి లగ్జరీ హోటల్లోనూ వున్నా. అవి అమర్చే తీరులో ఆ హోటల్ యాజమాన్యం అభిరుచీ, ఆ సక్తీ కొట్టవచ్చినట్టు కనిపిస్తుంటాయి. టెన్నిస్, బాడ్‌మింటన్ కోర్టులూ, గోల్ఫ్ కోర్సులూ అతిథులకు ప్రత్యేక ఆకర్షణలు,

చక్రవర్తి ఆ హోటల్లో దిగగానే ఇంటర్నేషనల్ ప్లాజా లో వున్న ఫ్రెంచ్ షిప్పింగ్ సర్వీసెస్‌కు ఫోన్‌చేశాడు. ఆ కంపెనీతో అతని లావాదేవీలు చాలా పురాతనమైనవి. షిప్పులు కొనడం, అమ్మడం రిజిస్ట్రేషన్ అన్నీ వాళ్ళద్వారానే చేస్తాడు. కిమ్ ఆండర్సన్ అనే ఇంగ్లీష్ వ్యక్తి దానికి మేనేజర్. అతనికి చక్రవర్తిఅంటే చాలా ఇష్టం. బిజినెస్‌లో నిజాయితీగా, ముక్కుసూటిగా పోయే చాలా అరుదైన వ్యక్తుల్లో చక్రవర్తి ఒకడు కావడం అందుకు కారణం.

అంతకు వారం రోజులక్రితం ఆండర్సన్ ఫోన్‌చేసి బల్క్ కారియర్‌లకు డిమాండ్ పెరుగుతోందనీ, రో. రో. షిప్పర్లను వీలైతే అమ్మేయడం మంచిదనీ. ఆ విషయం మాట్లాడటానికి రమ్మనీ చెప్పాడు.

చక్రవర్తి ఫోన్‌చేసిన అరగంటకు వచ్చాడు ఆండర్సన్ వెంట మరో యిద్దరు బ్రిటిషర్స్‌తో. వాళ్ళదగ్గర 77 బిల్ట్ వెసల్స్ వుంటున్నాయి. మేనేజ్‌మెంట్ ప్రాబ్లెమ్స్ వల్ల అమ్మేయాలనుకుంటున్నాడు.

పరిచయాలయ్యాక కాఫీ తాగుతూ అన్నాడు వాళ్ళు.

"మా దగ్గరున్న ఈ రెండూ సిస్టర్ షిప్స్. ఒకటి లివర్‌పూల్‌లో వుంది. రెండోది అట్లాంటిక్‌లో వుంది. లివర్‌పూల్‌లో వున్నదాన్ని మీరు ఇన్స్‌పెక్ట్ చెయ్యవచ్చు!

ఇంజన్ వివరాలూ, టన్నేజ్, డ్రాఫ్ట్, ఆయిల్ కన్సంప్షన్, డిశ్చార్జింగ్ ఫెసిలిటీస్, హోల్డ్స్, హాచెస్, క్యూబిక్ ఫీట్, స్పీడ్ వివరాలు చెప్పారు.

### గుండెల్లో

మాపుల
సుందు పూపులు
సుచ్చి
ఆప్యా పంపర్
అంటావేం ?

—వి.సూ. మూర్తి

నావంటి బుద్ధిహీనులు కవితలు సృష్టిస్తారు. కానీ భగవంతుడు మాత్రమే పుష్ప, ఫల శోభితమైన వృక్షాల్ని సృష్టిస్తాడు.

—జాయిస్ కిల్మెర్

అనంతమైన దారిద్ర్యం కానీ. అమితమైన సంపద కానీ హేతువాదాన్ని ఆలికించవు.

—ఫీల్డింగ్

"ప్రైస్ ఐడియా ఎంత" అడిగాడు చక్రవర్తి.

"ముందు మీరు షిప్పును చూడండి, తర్వాత మాట్లాడదాం!

"ఇట్స్ ఓకే .... ఎప్రాక్సిమేటుగా చెప్పండి!"

"త్రీపాయింట్ ఫైవ్ మిలియన్ యు ఎస్ డాలర్స్ ఈజ్!

"పేమెంట్స్ టరమ్స్?"

"టెన్ పర్సెంట్ అగ్రిమెంట్లు సంతకాలు చేసేటప్పుడు. మిగతాదానికి బ్యాంక్ గ్యారంటీ....ఎన్ని నెలల్లో పే చేస్తారో మీరు చెప్పండి. వచ్చే నెల్లోనే మొత్తం పే చేసేస్తామంటే మేం కాదనంగదా"....నవ్వుతూ అన్నాడు వాళ్ళలో ఒకతను.

చక్రవర్తి కూడా నవ్వాడు.


"మేము రేపు బయల్దేరి స్టాక్‌హోమ్ వెళుతున్నాం. మరో రెండు మూడు రోజుల్లో లండన్ తిరిగి వస్తాము, మీ ప్రయాణం గురించి తెలియజేస్తే అన్ని ఏర్పాట్లూ ముందుగా చేసుకోవచ్చు. ఏ సంగతీ రేపు చెప్పండి. హయత్‌లో ఉన్నాం మేము. రూం నెంబర్ ఫోర్ ఓ ఫైవ్".

ఆండర్సన్‌ను అక్కడ వదిలి వెళ్ళిపోయారు వాళ్ళు.

"నీ అభిప్రాయం ఏమిటి?" అడిగాడు చక్రవర్తి.

"నేనింతకుముందు చూశాను, వాటిలో ఒకదాన్ని. చాలా మంచి మెయింటెనెన్స్. రిపేర్స్ వీళ్ళ డబ్బు చాలా తినేశాయిగానీ షిప్పులను మాత్రం చాలా బాగా చూసుకున్నారు. అదీగాకుండా మనకు యీ టన్నేజ్‌లో అంత కొత్తవెసల్స్ దొరకటం కష్టం. ప్రైస్ త్రీ మిలియన్‌కు తగ్గించేస్తారు, ఇఫ్ యు ఆర్ సీరియస్ ఎబౌట్ బైయింగ్ దెమ్. పేమెంట్ టరమ్స్‌కూడా ఫేవరబుల్‌గానే ఉన్నాయి కదా!

ఆస్ట్రేలియన్ వీట్ కార్పొరేషన్‌తో తాను సైన్ చేసిన కాంట్రాక్టు గురించి చెప్పాడు చక్రవర్తి.



# పునరంకితం

"అయితే ఇకనేం ఆలోచించకుండా తీసుకోవచ్చు. సంవత్సరన్నర వరకూ కార్గో కోసం వెతుక్కునే పనిలేదు కదా!"

"ఫైనాన్స్ కష్టమౌతుందేమో. రీఫర్ నీ రోరోలనూ అమ్మేద్దాం. బాగా పాతవై పోయాయి. తప్పదనుకుంటే స్క్రాప్ కైనా వేసేద్దాం."

"అలాగే సాధ్యమైనంత త్వరలో డిస్పోజ్ చేసేద్దాం. డోంట్‌వర్రీ ఎబౌట్ దెమ్. అయితే లండన్ ఎప్పుడు వెళ్తారు మరి."

"చూద్దాం తొందరేముంది" అన్నాడు చక్రవర్తి.

"నోనో....అసలు వీళ్ళు రేపు స్వీడన్ ఎందుకు వెళ్తున్నారో తెలుసా! అక్కడ ఇంకో ఇంటరెస్టెడ్ పార్టీ వుంది. వెసల్స్‌ను చూస్తే వాటిని గురించి తెలిసిన వాడెవడూ వదిలిపెట్టడు. నన్నడిగితే వాళ్ళను తిన్నగా లండన్ తీసుకెళ్ళి డీల్ ఫైనలైజ్ చేసుకోవడం ఉత్తమం."

రెండు నిమిషాలు ఆలోచించాడు చక్రవర్తి.

"ఓకే.. అయితే.. నువ్వు కూడా రారాదూ నాతో."

"నేనా. ఇంపాసిబుల్. అసలు నా అవసరం ఏముంది. మీ కెప్టెన్‌లు ఇద్దరున్నారుగా అక్కడ వాళ్ళను తీసుకెళ్ళండి. నేనిక్కడ మన ఓల్డ్ లేడీస్‌ను ఎవరికైనా ముడిపెట్టడం కుదుర్తుందేమో చూస్తాను."

"అయితే వాళ్ళకు ఫోన్‌చేసి చెప్పు. రేపు లండన్ రావడానికి సిద్ధంగా వుండమని. ఫ్లైట్స్ ఏమున్నాయో కనుక్కుని టికెట్ బుక్ చెయ్యి."

"అలాగే. ఈ డీల్ ట్రూ అవగానే నాకు ఫోన్ చెయ్యండి" లేచాడతను.

"ష్యూర్. థాంక్స్ ఎలాట్" మీ మిసెస్, పిల్లలూ బాగున్నారా" అడిగాడు చక్రవర్తి."

"యా! దే ఆర్ ఫైన్. థ్యాంక్స్. హౌ ఎబౌట్ మేడమ్?"

"షి ఈజ్ ఆల్‌రైట్."

"ఓకే. బై ఫర్ నౌ."

"బై."

ఒళ్ళంతా నొప్పులుగా వున్నట్లనిపించింది. మసాజ్ చేయడానికి యెవరినైనా పంపమని రిసెప్షన్‌లో చెప్పి, శాంతికో కాల్ బుక్ చేశాడు. ఐదు నిమిషాల తర్వాత ఓ తైవానీస్ అమ్మాయి చిన్న కిట్ పట్టుకుని గదిలోకి వచ్చింది. అతను బట్టలు విప్పి షార్ట్స్‌తో మంచంమీద బోర్లా పడుకున్నాడు.

తర్వాత పది నిమిషాలు ఆ అమ్మాయి అతని వీపునూ, భుజాలనూ, కాళ్ళనూ మసాజ్ చేసింది ఆయిల్‌తో.

"ఇలా తిరగండి" అంది అతని నడుం కింద చెయ్యివేసి వెల్లకిలా తిప్పుతూ. తగలరాని చోట తగిలాయి ఆమె వేళ్ళు. క్షణంసేపు పరీక్షగా చూశాడామెను. కావాలని కృత్రిమంగా మత్తుగా చూసే కళ్ళూ, వంపు తిరిగిన పెదాలమధ్య బిగించిన ఇన్వైటింగ్ స్మైల్ ఆడవాళ్ళ అంతరార్థాన్ని అవసరమైన దాని కంటే ఎక్కువగానే స్పష్టీకరిస్తాయి.

మళ్ళీ ఇంకోసారి అదే చోట అనవసరంగా.

"ఇంకాసేపు ఉంటే ఈ అమ్మాయి నన్ను మానభంగం చేసేస్తుంది" అనుకున్నాడు చక్రవర్తి నరాలను అదుపులో పెట్టుకుంటూ.

"పదండి స్నానం చేద్దురుగాని" అందా అమ్మాయి మర్దన ముగించి.


"నువ్వక్కర్లేదు. వెళ్ళు నేను చెయ్యగలను" అన్నాడతను ఆమెకు టిప్ ఇస్తూ.

విచిత్రంగా చూసిందా అమ్మాయి అతనివైపు. ఆ చూపుకు భాష్యం "నువ్వు నపుంసకుడివి" అని.

తర్వాత గంటకు శాంతిలైన్ దొరికింది కానీ శాంతి ఇంట్లో లేను బయటికి వెళ్ళింది. డిజప్పాయింటయ్యాడతను. స్నానంచేసి బట్టలు వేసుకుని బయల్దేరాడు.

ప్రపంచంలో అన్నిటికన్నా క్లీన్‌సిటీగా పేరుపొందిన సింగపూర్, షాపింగ్‌కు ప్రసిద్ధిచెందిన నగరం ఎన్నో డ్యూటీ ఫ్రీ షాప్స్. వెస్టర్న్ కంట్రీస్‌లో తయారయ్యేవీ, ఓరియంట్‌లో దొరికేవీ ఆయా దేశాల్లోకన్నా తక్కువ ధరలకు లభిస్తాయి సింగపూర్‌లో. రకరకాల కెమేరాలు, వాచీలు, స్టీరియో సిస్టమ్స్, ఎలెక్ట్రికల్ వస్తువులు, కాస్మెటిక్స్, విస్కీలే కాకుండా లండన్, పారిస్, రోమ్‌లలో మొదలయ్యే సరికొత్త ఫ్యాషన్లన్నీ మర్నాడు ఇక్కడ చూడొచ్చు.

ఒక్కో డిపార్ట్‌మెంట్ స్టోర్ మూడేసి ఫ్లోర్లు ఆక్రమించుకుని వుంటుంది. షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్పెషాల్టీ షాపులూ గజానికొకటి చొప్పున తగుల్తుంటాయి. చైనీస్, పోర్సిలీన్, ఉడ్‌క్రాఫ్ట్స్, చీరలు ప్రదర్శించే పెద్దపెద్ద ఎంపోరియం లన్నీ ఆర్చెడ్ రోడ్‌చుట్టుప్రక్కల వుంటాయి. షాపింగ్ చేసేవాళ్ళు ఒక చోటనుంచి మరో చోటికి వెళ్ళడానికి అట్టే శ్రమపడనక్కర్లేకుండా.





ఇవికాకుండా థీవ్స్ మార్కెట్, చైనా టౌన్‌లలో సెకండ్‌హాండ్ వస్తువులు విరివిగా దొరుకుతాయి. కొంచెం చీకటిగా, ఇరుగ్గావుండే ఆ సందుల్లో షాపింగ్‌కు వెళ్ళాలంటే మొట్టమొదటిసారి కొద్దిగా బెరుకనిపిస్తుంది.

సింగపూర్‌లో యింకో విచిత్రం యేమిటంటే ఒక వస్తువు ధర వందడాలర్లు చెప్పి బేరమాడితే యాభై డాలర్లకిచ్చేస్తాడు. ఏ వస్తువుకూ ఫిక్స్‌డ్ ప్రైస్ వుండదు గోడలమీద తప్ప.



కస్టమర్ అమాయకత్వమే ఏ వ్యాపారస్తుడికైనా పెట్టుబడి.

టాంగ్లిన్ రోడ్‌లో వున్న సింగపూర్ హాండీక్రాఫ్ట్ సెంటర్ దంతపు బొమ్మల నుంచీ మంచి ముత్యాలు, పచ్చలు, కెంపులు అతి ప్రాచీనమైన పోర్సిలీన్ వస్తువులు, పెయింటింగ్స్, బాతిక్, పర్షియన్ కార్పెట్లు, వెండి సెట్లు, వివిధ జంతువుల చర్మాలతో చేసిన పర్సులు, కోట్లు మొదలైన వాటితో ఓ మ్యూజియంలా అనిపిస్తుంది. ప్రపంచంలో ఎన్ని కళలైతే వున్నాయో, అన్నిట్లోనూ నిష్ణాతులైన వారి నిపుణత అక్కడ కనిపిస్తుంటుంది. ప్రాచీన వస్తువులు సేకరించేవారికి అది ఓ స్వర్గం. ఆ షాప్‌లో శాంతి కోసం ఓ పట్టుచీర, రెండు ఏనుగుల దంతపు బొమ్మ తీసుకున్నాడతను.

చైనా టౌన్ ప్రాంతంలో వున్న ఓ చిన్న ఓపెన్ ఎయిర్ రెస్టారెంట్ అంటే చక్రవర్తికి చాలా ఇష్టం. పేరుకూడా లేని దాన్ని డిక్ అనే అరవయ్యేళ్ళ వృద్ధుడు, అతని భార్య నడుపుతుంటారు. అక్కడ దొరికే చైనీస్, మలయ్, ఇండియన్, డిషెస్ ఏ వెస్టర్న్ రెస్టారెంట్‌లోనూ దొరకవు. థాయ్ లాబ్‌స్టర్, హైనన్ చికెన్ రైస్, జాపనీస్ సుకియాకీ అతను తయారు చేసినట్టు ఇంకెవరూ చెయ్యలేరని ప్రతీతి.

చిన్న కొయ్య కుర్చీలో కూర్చుని విరిగిపోవడానికి సిద్ధంగా వున్నట్టుండే పాత టేబిల్‌మీద కిరోసిన్ బుడ్డి దీపం వెలుగులో పక్కనే ట్రాఫిక్ సంగీతం పాడుతుంటే త్రిషా (రిక్షాలాంటిది)లు తొక్కేవాళ్ళ అరుపులతో ఎప్పుడూ కోలాహలంగా వుండే ఆ వాతావరణంలో డిక్, అతని భార్య ప్రేమగా కబుర్లు చెబుతూ యోగక్షేమాలు విచారిస్తుంటే, భోంచెయ్యడం అతని కిష్టమైన అనుభవాల్లో ఒకటి. పెద్ద పెద్ద హోటల్స్‌లో హిపోక్రసీ, ఫార్మాలిటీస్‌తో, విసుగెత్తిపోయే అతనికి ఆ చిన్న రెస్టారెంట్ పెద్ద రిలీఫ్.

రాత్రి పదకొండింటికి రూంకు చేరుకున్నాడతను.

* * *

బ్రిటిష్ ఎయిర్‌వేస్ కాంకోర్డ్ విమానం మనుష్యుల చూపులకే కాదు, ఊహలకే అందనంత ఎత్తులో మామూలు విమానాల కన్నా రెట్టింపు వేగంగా ఎగురుతోంది, వాళ్ళు ఎడ్వర్టయిజ్ చేసుకుంటున్నట్లు.

సుదీర్ఘానుభవాలనుంచి కుదించబడిన చిన్న వాక్యాలే సామెతలు.

—కెర్వాంటిస్

గొప్పవారు ఆశయాలు కల్గి వుండగా, చిన్నవారు కేవలం ఆశలు మాత్రమే కల్గి వుంటారు.

—చైనా సామెత

అది నిజంగానే మరో ప్రపంచం. కొన్ని ప్రత్యేకమైన రూట్లలో మాత్రమే మిగతా ప్లేన్స్ తీసుకునే టైంలో సగం కన్నా తక్కువ సమయంలో ప్యాసింజర్స్‌ను నిర్ణీత గమ్యాలకు చేర్చే ఆ తెల్లని ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆకాశంలో ఐరావతంగా అభివర్ణిస్తారు. కేవలం బిజినెస్‌మెన్‌కే అందుబాటులో వుండే ఆ విమానానికి ఎయిర్‌పోర్ట్‌లలో ప్రత్యేకమైన కస్టమ్స్ క్లియరెన్స్ కౌంటర్లుంటాయి, ప్యాసింజర్స్‌కు టైం సేవ్ చేయడానికి.

పేపర్ చదువుతున్నాడు చక్రవర్తి. అతనితో పాటు ప్రయాణిస్తున్న లండన్ పార్టీలిద్దరూ కావాలనుకున్నప్పుడు డ్రింక్స్, అడక్కుండానే అవసరాలు కనుక్కునే ఎయిర్ హోస్టెస్‌లు.

గ్రేసూట్‌లో వున్న ఓ అమెరికన్‌వాళ్ళ దగ్గరకు వచ్చాడు.

"మే ఐ జాయిన్ యూ?"

"మోస్ట్‌వెల్‌కం" అన్నాడు చక్రవర్తి.

పరిచయాలయ్యాయి. అతను డెట్రాయిట్‌లోని ఓ పెద్ద కార్ల తయారీ కంపెనీకి చీఫ్ ఎగ్జిక్యూటివ్. పేరు నార్త్ బ్లేక్.

"ఇఫ్ ఐ యామ్ నాట్ మిస్టేకెన్, మిమ్మల్నిదివరకెక్కడో చూశాను" అన్నాడతను.

తేరిపార చూశాడు చక్రవర్తి. ఒకసారి చూసే మనుషుల్ని మర్చిపోడతను. ఇతనెవరో తెలిసిన వ్యక్తిలాగే వున్నాడుకానీ, ఎక్కడ కలిశారో గుర్తురావడం లేదు.

# పునరంకితం

ఐదు నిమిషాలు మౌనంగా గడిచాయి.

"ఐ గాటిట్" చిన్నగా చిటికె వేస్తూ అన్నాడతను. "సెనెటర్ కాలిన్స్ ఇంట్లో పార్టీకి. వాషింగ్టన్‌లో. యామై రైట్."

"ఎక్జాక్ట్లీ. ఈ మధ్య నాకు కొంచెం మతి మరుపు పెరుగుతోంది. ఏమను కోకండి. బావున్నారా! ఆ రోజు నాకు హోటల్‌దాకా లిఫ్ట్ యిచ్చిందికూడా మీరే కదూ?"

"అవునవును. మీరెలా వున్నారు. స్టీల్స్ యెలా వున్నాయి. కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ బాగా నడుస్తోందా?"

"యా! యా! దే ఆర్ ఫెయిర్లీ గుడ్."

కాసేపు అయిన తర్వాత మాటల సందర్భంలో అన్నాడతను.

"మీరు మా ఫర్మ్‌లో షేర్స్ యెందుకు తీసుకోకూడదు!"

ఆసక్తిగా ముందుకు జరిగారుముగ్గురూ.

"ఐ విల్ షో యూ ద ఫిగర్స్."

అంటూ చేతిలోని పేకముక్కలు కింద పడేసి తన సీట్ దగ్గరకువెళ్ళి శాంసనైట్ ఎటాచీ పట్టుకొచ్చాడతను. ఆ తర్వాత ఓ గంటసేపు ఆ కంపెనీ పుట్టుపూర్వోత్తరాలూ. షేర్ కాపిటల్, బ్యాంకర్స్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, వివిధ దేశాల్లో వాళ్ళ కార్లకున్న సేల్స్, సుమారుగా వచ్చే ప్రాఫిట్స్ అన్నీ సోదాహరణంగా వివరించి వాటికి సంబంధించిన కాగితాల కాపీలు చక్రవర్తికిచ్చాడతను.

ఆ కంపెనీలో చక్రవర్తి చేరడంవల్ల అతనికి కలిగే బెనిఫిట్స్, టాక్స్ విషయాలూ అగ్రిమెంట్ టరమ్స్ అన్నీ చర్చించుకున్నారు.

"క్వైట్ ఇంటరెస్టింగ్" అన్నాడు చక్రవర్తి

మీరు స్టేట్స్ వస్తే మా జనరల్ మేనేజర్‌ను మీటవుదాం. అపాయింట్‌మెంట్ ఫిక్స్ చేస్తాను."

"అలాగే. మా ఆడిటర్స్‌ను కూడా కన్సల్ట్‌చేసి మీకీసంగతి వెన్స్‌డే చెబుతాను."

"ఫెయిర్ ఎనఫ్" అన్నాడు నార్త్ బ్లాక్.

ఇద్దరూ విజిటింగ్ కార్డ్స్ మార్చుకున్నారు.

* * *

అది ఓ గ్రీటింగ్ కార్డు. దాంట్లో "నువ్వు సూర్యుడివి, నేను పొద్దు తిరుగుడు పువ్వును. లవ్ శాంతి" అని వ్రాసివుంది. బాగా మాసిపోయి చిరిగిపోవడానికి సిద్ధంగా వున్న ఆ గ్రీటింగ్ శాంతి, చక్రవర్తి కాలేజీలో చదువుకునేటప్పుడు అతని బర్త్‌డేకి పంపించింది. ఎప్పుడూ అతని బ్రీఫ్‌కేస్‌లో వుంటుంది. ఈ సారి మర్చిపోయాడు కాబోలు, బెడ్‌రూంలో దొరికింది.

> చిల్లుపడ్డ ఇంటి పైకప్పును వర్షపు నీరు ఆశ్రయించినట్టు అస్థిరమైన మస్తిష్కాన్ని కోరికలు ఆశ్రయిస్తాయి.
>
> —ధర్మపాద
>
> కవులు మహోత్తమమైన విషయాలు ఎంతో వివేకవంతమైన సంగతులు చెపుతారు. కాని వాటి అసలు రహస్యం వారికే తెలియదు.
>
> —ప్లేటో

సరికొత్త ప్రేమ, యువత ఎదురుచూస్తే ఓ తప్పనిసరి అనుభవం. జంట కోసం తహతహలాడే యవ్వనం లోకంలో తమ ప్రేమంత నిర్మలమైన, గాఢమైన ప్రేమ మరొకటి లేదని గుడ్డిగా నమ్మే మనసులు. చూసే పదిమందీ ఏమనుకుంటారోననే వెరపును కూడా పక్కకునెట్టి, స్వేచ్ఛగా తిరగాలని శాసించే వయసు. కెరటాల్లా ఎగిరిపడే కోరికలు. ఎదుటి వ్యక్తి చూపు, స్పర్శ, మాట, ఊహ, అత్యంత మధురంగా అనిపించే ఓ ఇంద్రజాలం. తప్పించుకునే ప్రయత్నంకూడా చెయ్యజాలని రంగుల వల.

ఆప్యాయంగా ఆ గ్రీటింగ్‌మీద తడుముతూ ఉండిపోయిన వేళ్ళు కాసేపటి తర్వాత పెదాలను సున్నితంగా తాకాయి. ఆ గ్రీటింగ్ అందుకుంటూనే తనను ఒక్కసారి చుట్టేసి అతను పెట్టిన తొలి ముద్దు ఇంకా అక్కడ సజీవంగానే వున్నట్టుంది.

వయసు మనిషికేగాని అనుభవాలకు లేదు.

నిట్టూర్చిందామె.

"అమ్మగారూ. మీ కోసం ఫోన్, కస్తూరిగారట."


"ఎవరు.... కస్తూరి.... తన కస్తూరికాదు గదా....ఇంకే కస్తూరి తెలుసు తనకు!" అదురుతున్న గుండెలతో రిసీవర్ అందుకుంది.

"శాంతీ. బాగున్నావా" యుగాలతర్వాత విన్నా గుర్తుపట్టగల గొంతు.

"కస్తూరీ.... ఏమే.... ఇది నిజమా.... ఇన్నాళ్ళకు గుర్తొచ్చానా. ఎక్కడున్నావ్. ఏం చేస్తున్నావ్"

అప్రయత్నంగా గొంతు రుద్ధమైపోతోందామెకు.

"ప్రస్తుతం బాంద్రాలో. మొన్న



ఢిల్లీలో. ఇంకా అంపకముందా. పది రోజుల తర్వాత సిటీలో.


"నువ్వు మరోమాట మాట్లాడకుండా నీ అడ్రస్ నాకివ్వు. డ్రైవర్ని పంపిస్తున్నాను. వెంటనే వచ్చేయ్."

"ఓ. కే. పంపించు." అడ్రసిచ్చి ఫోన్ పెట్టేసింది కస్తూరి.

చాలా రోజుల తర్వాత శాంతి మనసు మళ్ళీ ఏవో ఆనంద లోకాల్లోకి వెళిపోతున్న ట్లనిపించ సాగింది. కస్తూరి........

అపుడు పేరులానే ఆమె స్నేహంకూడా ఎంతో పరిమళభరితం. స్కూల్లో, కాలేజీలో యెప్పుడూ తన చెయ్యి పట్టుకుని విడవకుండా వెంటతిప్పుకున్న కస్తూరి క్లాసుల్లో, సినిమాల్లో, తనను అనుకుని కాకోస్తే పిచ్చెక్కిపోయే అయి మన్నక అమూల్యల అజంతా శిల్పం.

"నా ప్రేమ నీ ఒక్కదానికే అంకితం. నా స్నేహం నీ వరకే పరిమితం. నా అభిమానం, నా అను



## జ్యోతి దీపావళి ప్రత్యేకనవల

రాగం అన్నీ నీ ఒక్కదానికే. ఈ పితృస్వామ్య సామాజిక వ్యవస్థలో మొగుడనేవాడు ఆడదాని మొదటి విరోధి. కాబట్టి మనం పెళ్ళిళ్ళు చేసుకోవద్దు. ఇలాగే వుండిపోదాం"

అంటుండే కస్తూరి. పరీక్షల్లో జ్వరపడితే వారంరోజులపాటు నిద్రాహారాలు మాని, తన పక్కనే కూర్చుని తనకన్నా నీరసపడిపోయిన ఆనాటి కాలేజీ బ్యూటీ. వాళ్ళ నాన్నగారికి అర్థాంతరంగా ట్రాన్స్‌ఫర్ కావడంతో పీయూసీ పరీక్షలయ్యాక డెల్హీ వెళ్ళిపోయి తనను మర్చిపోయిన కృతఘ్నురాలు. వెళ్ళిన కొద్ది రోజుల వరకూ రోజుకు రెండు ఉత్తరాలు వ్రాసి ఆఖరికి ఎవరో బాయ్ ఫ్రెండ్ పరిచయంతో క్రమంగా తనను పక్కకు నెట్టేసిన కస్తూరి. తన ఆలోచనల్లో ఇన్నేళ్ళూ సజీవంగా నిలిచిన తన కస్తూరి.

"రానీ దీని పని చెబుతాను" నాలుగో సారి తనకు తనే చెప్పుకుంది శాంతి.

బయట కారు ఆగిన చప్పుడు. డ్రైవర్ డోర్ తెరిచి పట్టుకుంటే మెల్లగా దిగుతున్న కస్తూరి. చూస్తున్న శాంతి ప్రమాన్పడిపోయింది. అమాంతం వెళ్ళి కౌగలించుకోవాలన్న ఆత్రుతతో బయటకు వచ్చిన ఆమె ఆ క్షణంలో ఆసరా కోసం గుమ్మం పట్టుకోవలసినంత బలహీనపడిపోయి, నిలదొక్కుకోలేక కస్తూరిమీద వాలి,

"ఏమిటే ఇదీ" అని చిన్నపిల్లలా ఏడుస్తుంటే.

"ఏమిటీ, ఏమైందినీకు. ఇంకా అంతే సెన్సిటివ్‌గా ఉన్నావా. నో.... నో.... కమాన్. హోల్డ్ యువర్ సెల్ఫ్" అంది కస్తూరి శాంతి వీపు నిమురుతూ.

"అసలు ఎలాజరిగిందిదీ" వెక్కుతూ అడిగింది శాంతి.

బొట్టు లేకపోయినా, పూలు పెట్టుకోలేకపోయినా, కస్తూరి మునుపటికన్నా అందంగానేవుంది. కొంచెం ఒళ్లు చేసింది.

"వెల్, జీవితం అనేక అనుభవాల మిశ్రమం. కష్టాల్నీసుఖాల్నీ తట్టుకుంటూ సాగిపోతేనే మనిషి జన్మ సార్థకం. ఎడ్జస్టుమెంట్ బ్రతుక్కి ప్రథమ సూత్రం" అంది కస్తూరి.

"అసలెలా జరిగిందంటుంటే?"

"కారుయాక్సిడెంటయింది. ఇన్‌స్టాంటేనియస్ డెత్."

"అతనేనా- మీ బాయ్ ఫ్రెండేనా?"

'అవును' అంటున్నపుడామె గొంతు వణికి, కళ్లు తడిశాయి.

"ఎప్పుడు?"

"డెబ్భైరెండులో. పెళ్ళయిన మూడేళ్ళకు."

"పిల్లలా"

తల అడ్డంగా ఊపింది కస్తూరి.





కొత్త వెలుగులు

తెచ్చుకొమ్మందిరా యెంకి!

చిత్రం : టి. వి. యస్. మూర్తి, తెనాలి

"వాయిదా వేసుకున్నాం. విధి దాన్ని శాశ్వతం చేసింది."

"మరి నువ్వు మళ్ళీ....?"

"వాట్ ఫర్! మళ్ళా దేనికోసం? అనుభవించిన ఆనందం చాలు జీవితాంతం నెమరేసుకోవడానికి. ఒకరికి అంకితమైన జీవితాలు మరొకరికి పునరంకితం చెయ్యలేం. నువ్వు ఇంకో వ్యక్తిని ఊహించగలవా, మీ వార్ని మినహాయించి ?"

ఆ ఆలోచనే కష్టంగా తోచింది శాంతికి. మాట్లాడలేదు కాస్సేపు. లాన్‌లో నడుస్తున్నారిద్దరూ. అతనితో తన పరిచయం. పెద్దవాళ్ళ అంగీకారం. పెళ్ళి. ఆస్ట్రేలియాలో ఇద్దరికీ ఉద్యోగాలు రావడం. అతని మరణం. తనుమాత్రం ఇంకా అక్కడే వుండిపోవడం అన్నీ చెప్పింది కస్తూరి.

"నువ్వొక్కదానివే ఎందుకక్కడ వచ్చెయ్యరాదూ?

"అవసరమేముంది. నాకక్కడ

బాగానేవుంది. నా అనే వాళ్ళెవరూ ఇండియాలో మిగల్లేదు. ఎట్‌లీస్ట్ నేను కావాలీ అనుకునే స్టాఫ్, సంతృప్తినిచ్చే వుద్యోగం నా మానాన నన్ను బ్రతకనిచ్చే సమాజం అయినావున్నాయక్కడ. ఇక్కడేముంది?"

"మీ అమ్మా, నాన్న...."

"సంవత్సరంతేడాతో పోయారు. చాలా రోజులైంది."

విధి ఆమె జీవితంతో ఆడుకున్న ఆటను మళ్ళీ ఓ సారి గుర్తుకు తెచ్చుకుంటున్నట్టు కాసేపు మౌనంగా వుండిపోయిందికస్తూరి.

"మీ వారేం చేస్తుంటారు. లేరా యింట్లో."

ఆ ప్రశ్నకు సరిగ్గా సరిపోయే జవాబు లేదు శాంతిదగ్గర రెడీగా.

"ఉండు. ఫొటో పట్టుకొస్తాను." లోవలికివెళ్ళి వా రిద్దరూ వున్న గోల్డెన్‌ఫొటో ఫ్రేం పట్టుకొచ్చింది.

"హాయ్ కుర్రవాడు అందగాడేనే!"

శాంతి బుగ్గలు ఎర్రబడ్డాయి.

"నువ్వు వెళ్ళిపోయిన తర్వాత కాలేజీలో జాయిన్ అయ్యారాయన" అంటూ శాంతి తన కథ మొదలుపెట్టి ముగించే సరికి టైం రాత్రి తొమ్మిదయింది.

"అమ్మగారూ డిన్నర్ ఈజ్ సర్వ్‌డ్."

"వస్తున్నాం" లేచింది శాంతి కస్తూరికి చెయ్యి అందిస్తూ.

"ఏం పనిమీద వచ్చావే ఇండియాకి" అడిగింది శాంతి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుంటూ. చెరువంత విశాలంగా ఉన్న ఆ పెద్ద సన్‌గ్లాస్ టేబుల్‌నూ, పైన వేళ్ళాడే గాజుదీపాలనూ, వెండిగ్లాసులూ, పళ్ళాలనూ, వెనక చీకట్లో చేతులు కట్టుకు నిలబడ్డ పని మనుషుల్నీ, కాలికింద పరుపులా మెత్తగా తగిలే కార్పెట్‌నీ, ఆ ఇంటినీ చూసి, క్షణంలో చక్రవర్తిని అంచనా వేసింది కస్తూరి.

"ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ వాళ్ళ కాన్ఫరెన్స్ ఒకటి కాల్‌ఫర్ చేశారు. ఆస్ట్రేలియన్ ఎబారిజన్స్ మీద పేపర్ చదవడానికి వచ్చాను. అదీగాకుండా నాకు కొంచెం మార్పు కావాలనిపించింది. అందుకే ఓ నాలుగైదు రోజులు సౌతిండియా టూర్ కూడా వేసొద్దామని బయల్దేరాను. పొద్దునే వచ్చాను బొంబే."

"మరి నా అడ్రెస్ ఎవరిచ్చారు నీకు."

"మనసుంటే మార్గమే ఉండదా? ఢిల్లీ కాన్ఫరెన్స్‌లో మన కాలేజీమేట్ నారాయణ కలిశాడు. మొన్నఎప్పుడో మీ వారు కనబడితే ఫోన్ నంబర్ తీసుకున్నాడట."

భోజనం ముగిసింది. ఇద్దరూ బెడ్ రూంలోకి వచ్చారు.

"ఎలాగడుపుతున్నావే రోజులు. బోర్ కొట్టడంలేదూ" ఆపిల్‌నుముక్కలుగాకోస్తూ అడిగింది శాంతి.

"ఎప్పుడో తప్ప సాధారణంగా టీచింగ్, రీసెర్చ్, ఫీల్డ్‌ట్రిప్స్ వీటితోనే సరిపోతుంది."

ఐదు నిమిషాలు మౌనంలో ఐక్యమయ్యాయి. వాతావరణం గంభీరతను, స్తబ్ధతను సంతరించుకుంటోంది. శాంతి చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అడిగింది కస్తూరి.

"ఏమిటీ.... ఇంకా ప్రివెంటివ్స్‌వాడటం మానలేదా?"

"ఎప్పుడో మానేశాను. కాని పిల్లలు కావాలంటే ముందు మొగుడూ తర్వాత దేవుడూ కనికరించాలిగదా."

మళ్ళీ కాసేపు మౌనం.

"నా కప్పుడప్పుడూ అనిపిస్తుంటుంది ఓ కొడుకో, కూతురో వుంటే బాగుండేదని. లేకపోతే జీవితానికి అర్థం. ప్రయోజనం లేవు. పోతూపోతూ నా సుఖసంతోషాలను తీసుకుపోవడమే కాకుండా, కనీసం ఈ అదృష్టమైనా లేకుండా చేశారాయన" గద్గదంగా అంది కస్తూరి.



వెలదుల జంట! వెలుగుల పంట!

చిత్రం : టి. వి. ఎస్. మూర్తి, తెనాలి

"అవును. నిజంగా పిల్లలు లేని బ్రతుకెంత నరకమో అనుభవిస్తున్న నాకు తెలుసు కస్తూరీ. నిన్ను అర్థం చేసుకోగలను. అవకాశంలేక నువ్వు దురదృష్టవంతురాలివయ్యావు. అన్నీ వుండి నేనదృష్టవంతురాల్ని కాలేకపోతున్నాను."

"అర్థంలేని ఆలోచనలెన్నో వస్తుంటాయి. నాకు ఎవరితోనూ ఎటువంటి యెటాచ్‌మెంట్ వుండకూడదు మెంటల్‌గా, ఫిజికల్‌గా. కానీ ఏదో ఓ అద్భుతం జరిగి నాకో చక్కని పండంటి పాపాయి పుట్టాలి. తన ఆటపాటలతో నన్ను మురిపించాలి. పెరిగి పెద్దై నా కన్నీళ్ళు తుడిచి ఇన్నేళ్ళ నా ఒంటరి జీవితంలో ఎదుర్కొన్న మానసిక సంక్షోభాన్ని రూపుమాపాలి. కావాలి.... నాకో పాపాయి కావాలి" తనలో తను అనుకుంటున్నట్టు మెల్లగా అంది కస్తూరి.

నీవు ఒకరిని జీవితాంతం ప్రేమించగలనని చెప్పడం ఒక క్రొవ్వొత్తి నీవు వున్నంతకాలం వెలుగుతుందని చెప్పడం వంటిది.

—టాల్‌స్టాయ్

అసూయాపరుడు ముందు తన విందులో విషం కలుపుకుంటాడు. తరువాత దానిని ఆరగిస్తాడు.

—రోషి

ఉద్వేగాల బరువుతో కాలం మెల్లగా నడుస్తోంది. విప్పారిన కళ్ళతో చూస్తున్న శాంతికి కస్తూరి మసగ్గా కనిపించింది. కొంగుతో కళ్ళద్దుకుంటున్న ఆమెను కస్తూరిపట్ల సానుభూతి కదిల్చివేసింది. తనకు చక్రవర్తి అయినా వున్నాడు. పాపం ఆమెకో,

"ఎందుకే ఏడుస్తున్నావు. నా సోదంతా వెళ్ళబోసుకుని నిన్ను బాధపెట్టినట్టున్నాను ఫ. ఊరుకో."

శాంతిని అంత దిగులుగా చూట్టం ఇదివరకులాగానే కస్తూరికి యిప్పుడూ సాధ్యం కాలేదు.

"నీకు ఇప్పటిదాకా చెప్పడానికి సిగ్గుపడ్డాను. ఇక దాచుకోలేను. నేనేమన్నా అయిపోతానేమోనని భయంగా వుంటోంది ఈమధ్య, మనిద్దరి బ్రతుకులూ ఇట్లా అయిపోయాయి" చక్రవర్తి గురించి తను అప్పటివరకూ దాచుకున్నదంతా కస్తూరికి నివేదించింది. తన ఒంటరితనం.... ఆలోచనలు.... అన్నీ.

ఆ రాత్రి వారిద్దరి సంభాషణలో ఎక్కువభాగం చక్రవర్తే చోటు చేసుకున్నాడు. అంతగా ఆమెను ప్రేమిస్తూ కూడా ఎందుకలా ఆమెను వదిలేసి తిరుగుతాడో కస్తూరికి అర్థం కాలేదు.

యారపు కొండలు బాగా నునుపు కాబోలు అనుకుంది.

"అతనికి అర్థమయ్యేలా చెప్పి చూశావా?"

"ఆ" అంది శాంతి. ఆమె మనసు తేటపడింది ఆ డిస్‌క్లోజర్‌తో. "ఆయన సీరియస్‌గా తీసుకోరు. హీ టేక్స్‌మీ ఫర్ గ్రాంటెడ్. పైగా అంతా నా కోసమే అంటారు."

కస్తూరి ఊహల్లో సంతరించుకున్న చక్రవర్తి ఆకృతికి శాంతి ఆవేదన ముసుగు కప్పింది.

ఒకరి గురించి మరొకరు ఆలోచిస్తూ పడుకున్న ఆ ఇద్దరికీ ఆ రాత్రి శివరాత్రి.

ఆ మర్నాడు అనుపమ్‌లో తెలుగు మార్నింగ్ షో సినిమాకు వెళ్ళారిద్దరూ. వచ్చి, భోంచేసి పడుకుంటే ఐదున్నరవరకూ గాఢమైన నిద్రపట్టింది.

"మీ స్విమ్మింగ్‌పూల్ చాలాబాగుందే" అంది కస్తూరి టీ తాగుతూ.

బేతింగ్ సూట్‌లు వేసుకుని ఇద్దరూ ఓ అరగంటసేపు ఈతకొట్టారు.

"అప్పటికీ, ఇప్పటికీ నీలో పెద్ద మార్పేమీ లేదు. కాలేజీ రోజుల్లో కన్నా ఇప్పుడే అందంగా వున్నావు" అంది శాంతి కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న ఆమె ఒంపుల్ని చూస్తూ.



"నువ్వు మాత్రం.... నేనే ఇంకా లావయ్యాను." అంది కస్తూరి

ఆ మర్నాడు ఎలిఫెంటా కేవ్స్ నుంచీ తిరిగొచ్చాక తాజ్‌లో కూర్చున్నారిద్దరూ. చాలా ఏళ్ళ తర్వాత, మళ్ళీ ఇదివరకటి సాన్నిహిత్యం వాళ్ళిద్దరి మధ్యా.

గ్లాస్ టాప్ టేబుల్ మీద ఆరుతున్న వేలిముద్రలను చూస్తూ అంది శాంతి.

"ప్రేమంటే కొట్టిపారేసే దానివి అప్పుడు. అతన్ని ఎలా ప్రేమించావే మరీ?"

"నీకు అప్పుడు రాసినట్టు గుర్తు. పరిచయం స్నేహంగా మారింది. అతన్ని చాలా ఇష్టపడ్డాను. అది ప్రేమే అయితే ప్రేమించానన్న మాటే."

కాఫీ తాగేసి గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర సముద్రం పక్కనే నడుస్తున్నారు.

"నువ్వు తొందరగా మాతృశ్రీవి కావే. నాకో పాపాయిని ఇదువుగాని పెంచుకుంటాను." అంది కస్తూరి.

"ఆలులేదు చూలులేదని.. అయినా నా పిల్లలు నీ పిల్లలెలా అవుతారు."

"ఎందుక్కారు. నేనే నువ్వైనప్పుడు పిల్లల్లో మాత్రం తారతమ్యాలెందుకొస్తాయి? అయినా వేచి వుండే ఓపిక వుందిలే నాకు. ఇప్పుడు కాకపోతే ఒకటి రెండేళ్ళ తర్వాత ఇవ్వు."

"ఇది అనుకోకుండా నేను కలిశాక నువ్వంటున్నమాట. నీ సమస్యకు పరిష్కారం కాదు."

"పరిష్కారాల్లేక కాదు. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ లేదూ."

సంయోగం లేకుండానే పురుషుడి స్పెరంను స్త్రీలో ప్రవేశపెట్టి గర్భవతిని చేసే ఆ ప్రక్రియ శాంతికీ తెలుసు.

"నువ్వు బాగా చదువుకున్నదానివి కదా. ఇదంతా నీకు సబబనిపిస్తోందా. ఎవరో ముక్కూ, మొహం తెలియని వాడికి సంతానం కనడం...."

తల వూపింది కస్తూరి. "సబబే.... కానీ సహజం కాదు, కొనంత మాత్రాన సష

# పునరంకితం

మేమీలేదు. స్త్రీత్వానికి పరిపూర్ణత మాతృత్వంలోనే. సంయోగం అంటే నాకు విముఖత అని కాదు. ఆయన పోయాక చాలామంది ప్రయత్నించారు నాకు దగ్గరవ్వాలని. నేను యెవరినీ యిష్టపడలేక పోయాను. ఒకవేళ ఫ్రిజిడ్ అయిపోతున్నానేమో అనుకుని ఈ విధానంగురించి ఆలోచించాను. అంతే....."

ఏదో అనబోయి మాటల్ని మింగేసింది శాంతి.

*　　　*　　　*

షాపింగ్‌నుంచీ తిరిగొచ్చి సిటవుట్‌లో కూర్చున్నా రిద్దరూ. ఆ రోజే కస్తూరి వెళ్ళిపోతోంది.

"వెళ్ళే ముందు నాదో సలహా. చక్రవర్తికి నీ ఒంటరితనం విన్నెంత గాయపరుస్తోందో తెలియడంలేదనుకుంటాను. అతను ఆలోచించేట్టు నువ్వు చెయ్యాలి. ఇంటికి వచ్చినప్పుడు ఎప్పటిలా కాక కాస్త నిర్లిప్తంగా వుండు. అతన్ని అట్టే లక్ష్యపెట్టకు. నీ ప్రవర్తనలో మార్పు అతన్ని వేరే కోణాల్లోంచి ఆలోచింపజేస్తుంది. ఈసారి అతను సిడ్నీ వచ్చినప్పుడు నన్ను కలవమను. నేను వివరిస్తాను."

"నేనలా ఉంటే తను బాధపడతారు. ఏమోలేవే ఎప్పటికైనా ఆయనే మారతారు." అంది శాంతి.

"నీ ధోరణి చూస్తుంటే ఇట్లా ఇంకెన్నాళ్ళో సాగడం మీ ఇద్దరికీ మంచిది కాదనిపిస్తోంది. ఎంతో ప్రయత్నం మీద గానీ నువ్వు మామూలుగా వుండలేకపోతున్నావు. నీ స్టైట్ ఆఫ్ అయిడియాస్ చూస్తుంటే నాకు భయంగా వుంది. ఉయ్ మస్ట్ డూ సమ్‌థింగ్ ఎబౌటిట్."

తల ఊపింది శాంతి అలాగే అన్నట్లు.

"నిన్నటినుంచీ గమనిస్తున్నాను. ఏదో చెప్పబోయి ఆగిపోతావు. ఏమిటే అది." గుచ్చి గుచ్చి చూస్తూ అడిగింది కస్తూరి.


"అబ్బే.... ఏంలేదు.... తర్వాత ఎప్పుడైనా చెప్తాలే."

"అమ్మా కారు రెడీ" అన్న డ్రైవర్ మాటలకు ఇద్దరూ లేచారు."

*　　　*　　　*

పార్క్‌లేన్‌కు ఉత్తరదిశలో మార్బుల్ ఆర్చ్‌దగ్గరఉన్న "డయల్ నైన్" క్లబ్ లండన్‌లో ఉన్నతశ్రేణి కళాకారులకూ, సినీ యాక్టర్లకూ, అత్యంత ప్రీతిపాత్రమైన సమావేశ స్థలం. డిస్కోతెక్‌లో సాయంత్రం తొమ్మిది న్నరనుంచీ డాన్సులూ, సంగీతం నిర్విరామంగా సాగుతుంటాయి. నగరంలోని ఏ ఫైవ్ స్టార్ హోటల్‌కూ తీసిపోని వెరైటీ డిషెస్ దొరుకుతాయి అక్కడ డైనింగ్ రూంలో. అక్కడలేని డిగ్నిఫైడ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ అంటూ ఏదీలేదు.

చక్రవర్తీ, శాంతీ, నేవిగేషన్ వ్యవహారాలు చూస్తున్న కెప్టెన్ అహ్మద్, కన్సల్టెంట్ ఫ్రాంక్ ఆర్నాల్డ్‌లు బయట కుర్చీల్లో కూర్చుని బీర్ తాగుతూ టెన్నిస్







ఒకటి + ఒకటి
రెండన్నది నిజం
ఒక హృదయం + ఇంకొక
హృదయం
ఒకటన్నది మరీ నిజం.
ఒకటి — ఒకటి
మిగిలేది శూన్యం
ఒక హృదయం — ఇంకొక
హృదయం
రెండగ్ని భాండాల జననం.

చూస్తున్నారు. లివర్‌పూల్‌లో వున్న షిప్పును అంతకు ముందురోజే చూసి వచ్చారు. కెప్టెన్ అహ్మద్‌కు బాగా నచ్చిందది. ఏమైనాసరే కొనాలనే స్థిర నిశ్చయంతో వున్నాడతను. మరో అయిదు నిమిషాలకు ఓ బట్టతల వ్యక్తి, నోట్లో పైప్‌తో, గ్రీన్‌కలర్ సూట్‌లో వచ్చి తనను పరిచయం చేసుకున్నాడు. అతనే ఆ షిప్పులకు ఓనర్. అంతకుముందు సింగపూర్‌లో చక్రవర్తిని కలిసినవాళ్ళు అతని కంపెనీ ఎగ్జిక్యూటివ్స్.

కొంచెం మత్తుగా, నిర్లక్ష్యంగా వుండే కళ్ళు, నిలకడగా ఓ చోట నిలబడని చూపులు, క్షణక్షణానికీ వాచీ చూసుకునే అసహనం, రెండు నిమిషాలకోసారి నిట్టూర్పులు. అతను బిజినెస్‌కు యెంతమాత్రం పనికిరాడని చెబుతున్నాయి. అతని దగ్గర పని చేసిన కెప్టెన్‌లు యిద్దరు యిప్పుడు చెరో షిప్పు కొనుక్కున్నారు. సహజమే అనుకున్నాడు అహ్మద్, అతన్ని చూసిన తర్వాత. మరో పది నిమిషాలకు అతని కంపెనీ ఎగ్జిక్యూటివ్స్ ఇద్దరూ వచ్చారు.

# ప్రసరంకితం

వస్తూండగానే వాళ్ళమిద విరుచుకుపడ్డాడతను. కొంచెం చిన్నబోయిన మొహాలతో చెప్పారు వాళ్ళు- వాటికి సంబంధించిన కాగితాలు తీసుకురావడంలో ఆలస్యమైందని.

"చెప్పండి ఏం నిర్ణయం తీసుకున్నారు" అడిగాడతను పైప్ పొగ గుప్పున వదుల్తూ. చక్రవర్తికి అతన్ని చూస్తేనే చిరాకు పుడుతోంది. అహ్మద్ వైపు చూశాడు.

కెప్టెన్ అహ్మద్ మొదలుపెట్టి ఆ షిప్పుల లోతుపాతులన్నీ వివరిస్తూంటే-

"నో వెయిటే మినిట్ కెప్టెన్. నా వెసల్స్ సంగతి నాకు తెలుసు. మళ్ళీ మీరు చెప్పక్కర్లేదు. ఇప్పుడు తేలవలసిందల్లా ప్రైస్ విషయం" అన్నాడతను ఖచ్చితంగా.

"ఫైవ్ పాయింట్ ఫైవ్ మిలియన్‌కైతే తీసుకుందా మనుకుంటున్నాం" అన్నాడు అహ్మద్ కూడా కుండ బద్దలు కొట్టినట్టు.

"దటీజ్ రిడిక్యులస్. మాకు మార్కెట్ ఏమీ తెలియదనుకోకండి. ఇంకెవరికైనా ఆఫర్ చేస్తే హీనపక్షంలో ఆరున్నర పైన వస్తుంది"

"మంచిది. అలా అయితే ఆ కొనే వాళ్ళకే అమ్ముకోండి. మా కక్కర్లేదు" అన్నాడు అహ్మద్ బ్లంట్‌గా.

చక్రవర్తి వారించాడతన్ని.

"చూడండి. ఈ డీల్‌లో మా యింటరెస్ట్ యెంతో మీ యింటరెస్‌కూడా అంతే వుంది. ఆలోచించి మీ ప్రైస్ మీరు చెప్పండి. మేమూ రివైజ్‌చేస్తాం."




"జస్ట్ సెకండ్" అంటూ అతను లేచి గౌన వాళ్ళిద్దర్నీ తీసుకుని. కొంచెందూరం వెళ్ళి ఓ పది నిమిషాలు సంప్రదించాడు. ఈ లోపల చక్రవర్తికి అహ్మద్, ఆర్నాల్డ్‌లు ఓ ఫిగర్ యిచ్చారు.

గంటసేపు తర్జన భర్జనల తర్వాత సిక్స్ పాయింట్ ఒన్ మిలియన్‌కు డీల్ ఫైనలైజ్ అయింది. పేమెంట్ టరమ్స్ మీదకూడా ఓ ఒప్పందానికి వచ్చేశారు. వాటికి సంబంధించిన కాగితాలూ, అగ్రిమెంట్లూ అన్నీ తన వాళ్ళను చూడమని




అంచేల మాలిపిల్ల

చిత్రం : పవని కిరణ్, తెనాలి

ఆయన వచ్చినంత వేగంగానూ వెళ్ళిపోయాడు.

"మేము ఈ షిప్పులను యెందుకు అమ్మేయాలనుకుంటున్నామో మీ కర్థమైందనుకుంటాను" అన్నాడు వాళ్ళిద్దరిలో ఒకతను స్నేహపూర్వకంగా నవ్వుతూ.

చక్రవర్తికూడా మందహాసం చేశాడు.

"యా! పెక్యూలియర్ మాన్.... ఓకే జంటిల్మన్. మా అహ్మద్‌తో మాట్లాడుతుండండి. మేము ఇప్పుడే వస్తాము" అని ఆర్నాల్డ్‌ను తీసుకుని బయల్దేరాడు.

"ఎక్కడికి వెళ్దాం" వోల్వో కారు స్టార్టు చేస్తూ అడిగాడు ఆర్నాల్డ్.

"జస్ట్ పరే డ్రైవ్. ఈ లోపల నేను మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి."

ఒక దేశ నాగరికత ఆ దేశ జనాభానుబట్టి, నగరాలనుబట్టి సంపదనుబట్టి నిర్ణయించకూడదు. ఆ దేశంలో మనుషుల తత్వాన్నిబట్టి నాగరికత నిర్ణయించాలి.

—ఎమర్సన్

మనిషిలో గొప్ప బలహీనత ఏమంటే తాను మేధావి అనుకోవడం.

—సిమ్మన్స్

బేస్ వాటర్ రోడ్‌లోనుంచీ హైడ్ పార్క్ దాటి కెన్సింగ్టన్ చర్చ్ స్ట్రీట్ లోకి తిరిగారు.

డెట్రాయిట్ కార్ల కంపెనీ షేర్ల గురించి చెప్పడంమొదలెట్టాడు చక్రవర్తి. ఆర్నాల్డ్ మధ్య మధ్య ప్రశ్నలు వేస్తున్నాడు. నైట్స్ బ్రిడ్జి, పికాడిల్లీదాటి స్ట్రాండ్‌మీదుగా ఫ్లీట్ స్ట్రీట్‌వైపు పరుగెత్తుతోంది కారు. నింపాదిగా నడుపుతున్నాడు ఆర్నాల్డ్ మాట్లాడే విషయాల మీద కాన్‌సెంట్రేట్ చేస్తూ. ట్రాఫిక్‌నూ, సిగ్నల్స్‌నూ గమనించడం కొంచెం కష్టమైన పనే. అయినా ఆ ఇద్దరికీ అది చాలా సంవత్సరాలుగా అలవాటు.

సెంట్‌పాల్స్‌ను చుట్టి హైహాల్‌బోర్న్ మీదుగా ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్ దాటి మళ్ళీ బేయస్‌వాటర్ ... డయల్‌నైన్ చేరుకునేసరికి చక్రవర్తి చెప్పదల్చుకుంది పూర్తయింది.

దీనిమీద ఆలోచించి ఏ సంగతీ రేపు చెపుతానన్నాడు ఆర్నాల్డ్. వీలైతే తను కూడా డెట్రాయిట్ వస్తానన్నాడు.

ఆ రాత్రి టాప్ ఆఫ్ ది టవర్ రివాల్వింగ్ రెస్టారెంట్‌లో డిన్నర్ ఇచ్చాడు చక్రవర్తి.షిప్పులు కొన్న సందర్భంలో.


తను కదలకుండా కూర్చుంటే లండన్ నగరం తన చుట్టూ పరిభ్రమిస్తోందన్న అనుభూతినిచ్చే ఆ స్కై స్క్రేపర్ రెస్టారెంట్ అతని కిష్టమైన వాటిల్లో ఒకటి.

పన్నెండున్నరకు గ్రీన్ పార్క్ దగ్గర్లో వున్న తన ఫ్లాట్‌కువచ్చేశాడతను అక్కడికి హైడ్‌పార్క్, బకింగ్‌హామ్ పాలెస్, సెంట్ జేమ్స్ పార్క్ కనిపిస్తుంటాయి. అతని ఆఫీసు కూడా అదే బిల్డింగ్‌లో రెండు ఫ్లోర్ల కింద వుంటుంది కెప్టెన్స్ ఇద్దరూ సోహోలో వుంటున్నారు ఫ్యామిలీలతో సహా ప్రస్తుతం రెండో కెప్టెన్ పర్నారస్ మెక్సికోలో వున్నాడు ఏదో షిప్పు ప్రాబ్లెం రావడంవల్ల.

మర్నాడు చక్రవర్తి శాంతీ నావిగేషన్‌కు సంబంధించిన లెక్కలూ అవీ పైపైన తిరగేశాడు. అన్నీ సంతృ

# నాకలం

జీన



నవ్వు
ఏడ్పు
ఆవేశం
వికారం
ప్రేమ
వైరాగ్యం
ఆస్తికత్వం
నాస్తికత్వం_
కాగితంమీద కక్కుతున్న
పదాలు
మధ్య మధ్యన
పాళీ నోట్లోనుంచి
వస్తున్న రక్తం ముద్దలు.

కరంగానే వున్నాయి. అతను ఆఫీస్‌లో వుండగానే స్టేట్స్ నుంచి నార్త్ బ్లాక్ ఫోన్ చేశాడు. తమ జనరల్ మేనేజర్ ఎల్లుండి న్యూయార్క్ వస్తున్నాడనీ, వీలైతే అక్కడ కలవమన్నాడనీ, చక్రవర్తి చెప్పాడు. తనూ, ఆర్నాల్డ్ కలిసి బయల్దేరుతున్నామని, వోల్డార్ఫ్‌లో కలుసుకోవడానికి నిశ్చయమైంది.

ఆ రాత్రి చక్రవర్తి తన స్విడ్జర్లండ్ బాంక్ మేనేజర్‌కు ఫోన్ చేసి, టూకీగా తను చేస్తున్న డెవలప్‌మెంట్స్ చెప్పాడు. న్యూయార్క్ నుంచీ వచ్చి కలుసుకుంటాననీ, డబ్బు అవసరమౌతుందనీచెప్పాడు. ఆ బాంక్‌కున్న మంచి హెల్దీ కస్టమర్స్‌లో చక్రవర్తి ఒకడు. అందుకే అతని ప్రాజెక్ట్స్‌కి మేనేజర్ యెప్పుడూ అడ్డుచెప్పడు. అప్పుడప్పుడూ ఆయన యిచ్చే సలహాలు చాలావరకూ లాభసాటి కావడం కూడా చక్రవర్తి అనుభవంలోకి వచ్చిన విషయమే.

మేనేజర్ అతన్ని ప్రోత్సహించాడు. డబ్బుకోసం వెనకాడవద్దనీ. తన సపోర్ట్ అతని కెప్పుడూ వుంటుందనీ.

ఆ మర్నాడు రాత్రి పదిన్నరకు పానామ్‌లో బయల్దేరారు చక్రవర్తి, ఆర్నాల్డ్. హోటల్లో దిగగానే అతను చేసిన మొదటి పని శాంతికి కాల్ బుక్‌చేయడం. స్టేట్స్ నుంచి ఏ యితర దేశాలకైనా ఫోన్ చెయ్యడం నిమిషాలమీద పని. ఐదో నిమిషంలో శాంతి లైన్‌మీదకు వచ్చింది.

"హలో నేను శాంతీ.... న్యూయార్క్ నుంచి మాట్లాడుతున్నాను.

"పక్కన లేని మొగుడు న్యూయార్క్‌లో వున్నా ఒకటే, నూతక్కిలో వున్నా ఒకటే. ఇంతకీ ఏమిటి?"

"మొదలెట్టావ్ సణుగుడు. ఫోన్‌లోనైనా కొంచెం ప్రేమగా మాట్లాడటానికేం పోయిందీ!"

"ఎందుకూ కంఠశోష. ఏం మాట్లాడను. దానివల్ల ఉపయోగమేమిటి!"

"డోంట్ బీ సో రూడ్ శాంతీ" అతని గొంతులో వేడుకోలు.

శాంతించింది.

"ఊ! ఎన్ని రోజులూ మకాం!" అడిగింది మృదువుగా.

"రెండు మూడు రోజులు...." అంటూ తను వచ్చిన పనేమిటో చెప్పాడు. సింగపూర్‌లో తను కొన్న ప్రెజెంటేషన్స్ గురించి చెప్పాడు. ఇంకో నాలుగైదు రోజుల్లో నీ ఒళ్లో వాలిపోతానన్నాడు.

"మీ మాట నమ్మడం మినహాయించి ఈ లోకంలో ఏ పని చెయ్యడానికైనా సిద్ధమే" అంది శాంతి.

"ఒట్టు. నీతోడు" అన్నాడతను.

"సరే అయితే. మీ కోసం నమ్మినట్టు నటిస్తాను.దటీజ్ ది మాగ్జిమమ్ ఐ కెన్ డూ" అంది.

తర్వాత కస్తూరి రావడం, వెళ్ళడం గురించి చెప్పింది. అరగంట మాట్లాడిన తర్వాత ఆనవాయితీగా ముందు ముద్దూ తర్వాత ఫోన్ పెట్టేశాడతను.

అనుకోని అవాంతరాలవల్ల నార్త్‌బ్లాక్, మెక్‌డోనాల్ట్‌లు రెండురోజులు ఆలస్యంగా వచ్చారు. న్యూయార్క్ అంటే చక్రవర్తికి చిరాకు. ఎప్పుడూ బిజీగా రణగొణ ధ్వనుల్తో ఏదో కొంపలంటుకుపోతున్నట్టు పరిగెత్తే కార్లూ, ఎన్నెన్నో రోడ్లూ, దట్టమైన పొగమంచుతో మన్‌హట్టన్ ప్రాంతం అంతా ఇరవైనాలుగ్గంటలూ హడావిడి పడిపోతుంటుంది.

జనరల్ మేనేజర్ మెక్‌డొనాల్డ్‌తో సంప్రదింపులయ్యాక ఆ మర్నాడు ప్రయాణం పెట్టుకున్నాడు. ఆ రాత్రి లండన్‌నుంచీ కెప్టెన్ ఫోన్‌చేశాడు. స్టేట్స్



# ప్రసరాంకితం

కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ ఛైర్మన్ జో వెస్ట్ కూతురి పెళ్ళట. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఇరవై ఎనిమిదిన. చక్రవర్తి కోసం అడిగితే కెప్టెన్ హోల్డర్ఫ హోటల్ నంబర్ ఇచ్చాడట. ఏ నిమిషంలోనైనా అతను ఫోన్ చెయ్యవచ్చు. కాబట్టి పెళ్ళికి వెళ్ళాల్సి వుంటుందేమో. తొందరపడి రావమ్మా అని దాని సారాంశం.

ఆ రోజు తారీఖు ఇరవై ఆరు. ఇంకో రెండు రోజులు శాన్‌ఫ్రాన్సిస్కోలో గడపాలి. కానీ తప్పదు. జో వెస్ట్‌కు తనంటే విపరీతమైన అభిమానం: బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో అతని పాలసీలన్నిటికి గట్టి సపోర్టు ఇస్తాడనీ కీలకమైన విషయాల్లో నిర్దుష్టమైన అభిప్రాయాలూ, సలహాలు చెబుతాడనీ, చక్రవర్తంటే ప్రాణం ఇస్తాడు.

మరో అరగంటలో ఫోన్ వచ్చింది.

"గుడ్ డే సర్. ఎలా ఉన్నారు" అడిగాడు చక్రవర్తి.

"నాట్ టూ బాడ్. హౌ ఆర్యూ" అన్నాడు జోవెస్ట్.

మామూలు ఫార్మాలిటీస్ అన్నీ అయ్యాక.

"మా అమ్మాయి పెళ్ళి ఎల్లుండి. రేపు బయల్దేరి రావడానికివీలౌతుందా నీకు."

టూకీగా తను న్యూయార్క్ వచ్చిన పని చెప్పాడు చక్రవర్తి.

"ఓ- డటీజ్ వెరీ గుడ్. ఈ మధ్య ఆ కంపెనీ మంచి ప్రోగెస్ చూపిస్తోంది. ఆ కార్లు చాలా ఎకనామికల్ అంటున్నారంతా. ఈ ఆయిల్ క్రైసిస్‌లో మనకు కావలసింది అలాంటి కార్లేగదా. కాబట్టి మార్కెట్‌కేం ఢోకా వుండదు. మంచి టైమ్‌లో సరైన డెసిషన్ తీసుకున్నావు. కంగ్రాచ్యులేషన్స్."

"థాంక్ యు సర్. రేపు తప్పకుండా రావడానికి ప్రయత్నిస్తాను"

"ప్రయత్నించడం కాదు. వచ్చితీరాలి. ఎల్లాగూ స్టేట్స్‌లోనే వున్నావు కాబట్టి. అదే. ఇండియానో, లండనో అయితే నిన్ను బలవంతం చెయ్యలేను గదా. అదీ గాక నువ్వు వచ్చినపని కూడా పూర్తయిపోయిందంటున్నావు. మరింకేమిటి అభ్యంతరం?"

"అబ్బే: అభ్యంతరం ఏం లేదు. వస్తాను. రేపు కలుస్తాను మిమ్మల్ని."

"వెల్‌కం: బై ఫర్ నౌ."


"బై బై. సర్"

* * *

ఐదేళ్ళ నాటిమాట. ఆ రోజు తమరిద్దరూ సినిమాకి వెళ్దామని తయారవబోతున్నారు. ఇంతలో తలుపు కొట్టిన చప్పుడు. ఆయన వెళ్ళి తీశారు. హీరాచంద్ లోపలికి వచ్చాడు. కలలోకూడా వూహించని తన యజమాని ఆగమనానికి తత్తరపడి ఏం మర్యాదలు చెయ్యాలో తెలీక కంగారుపడిపో సాగాడు చక్రవర్తి.

భుజాలచుట్టూ కొంగుకప్పుకుని నమస్కరించింది తను.

"మంచిదమ్మా. లక్ష్మీదేవిలావున్నావు. కలకాలం వర్ధిల్లుతల్లీ" ఆశీర్వదించా డాయన తను యిచ్చిన కాఫీ తాగుతూ వచ్చినపని చెప్పాడు హీరాచంద్.




కనపడని దేవుని ప్రార్థించే పెదవుల కన్న కనపడే తోటివారికి సహాయం చేసే చేతులు మిన్న.

—ఇంగర్ పాల్

సంతృప్తిమనస్కుడు ఎన్నడు పేదవాడు కాలేడు. అసంతృప్తి మనస్కుడు ఎన్నడు భాగ్యవంతుడు కాలేడు.

—జార్జి ఇలియట్

వాళ్ళ షిప్పింగ్ కంపెనీలో చక్రవర్తి కున్న శక్తి సామర్థ్యాలు, నేర్పు మిగతా వాళ్ళతో వ్యవహరించడంలోగల మెలకువలు అన్నీ కిందవాళ్ళనుంచి పైదాకా అందరికీ తెలుసు. ఆ కంపెనీ దినదిన ప్రవర్ధమాన మవడానికి కారణం అతను మేనేజర్ కావడమేనని తెలుసు. అందుకే హీరాచంద్‌కు చక్రవర్తిమీద మంచి గురి.

"నేనూ, సోనా విడిపోదా మనుకుంటున్నాం" మెల్లగా అన్నాడాయన. క్షణం సేపు తన చెవుల్ని తనే నమ్మలేకపోయాడతను. వాళ్ళిద్దరూ అన్నదమ్ములు ఏ పొరపొచ్చాలూ లేకుండా యిన్నాళ్ళూ కంపెనీ వ్యవహారాలన్నీ ఒక్క తాటిమీద లాక్కొస్తున్నారు.

"అవును. వాడికి సినిమాలమీద వ్యామోహం మళ్ళింది. ఇంక ఆ పిచ్చిలో పడ్డవాడిని దేవుడు కూడా రక్షించలేడని నీకూ తెలుసు. నా వాటా నాకు కావాలంటూ కూర్చున్నాడు. చెప్పి. చెప్పి విసిగిపోయాను. ఇక నావల్లకాదు" అన్నాడాయన కళ్ళజోడు తుడుచుకుంటూ.

సోనా చక్రవర్తికన్నా తెలివైనవాడు. సమర్థుడు. చక్రవర్తి ఆ ఆఫీస్‌లో చేరేటప్పటికే అది సోనా ఏకచ్ఛత్రాధిపత్యం కింద నడుస్తోంది. చక్రవర్తికి వ్యాపారంలో మెలకువలు నేర్పిందీ, అతన్ని గైడ్ చేసిందీ సోనాయే. అలాంటిది అతనిప్పుడు తప్పుకుంటున్నాడంటే, అదీ ఈ వయసులో సినిమా పిచ్చిలోపడి.... ఆశ్చర్యం కలిగింది చక్రవర్తికి.

"నేను కూడా మాట్లాడి చూస్తాను. అయినా ఉన్నట్టుండి ఆయనకిలాంటి బుద్ధి పుట్టిందేం?"

"ఏం చేస్తాం? అంతా గ్రహచారం. అయినా ఇది ఈ రోజు పుట్టిన బుద్ధికాదు. నాలుగైదు నెలలనుంచీ వాడిలో మార్పు కనబడుతూనే వుంది. వ్యాపారం అంటే విసుగు. ఎల్లాళ్ళిలా గానుగెద్దుల్లా. ఒకే రకంప్లాబ్లెమ్స్‌తో సతమతమవడం? వెరైటీ లేని జీవితం ఇక నేను చెయ్యలేను ఈ బిజి

# పునరంకితం

నెస్. నాకు రిలీఫ్ కావాలి అంటున్నాడు."

"ఆయనంత గట్టిగా పట్టుబడుతున్నప్పుడు బలవంతాన మనం ఆఫీస్‌లో కూర్చోబెట్టినా తన పనికి న్యాయం చెయ్యలేడు." అన్నాడు చక్రవర్తి సాలోచనగా

"అవును, నా అభిప్రాయం కూడా అదే. అందుకే వాడి దారిన వాడిని వదిలెయ్యడం మంచిదనే నిర్ణయానికివచ్చాను. తర్వాత వాడు ఎదురుదెబ్బలు తిని నా దగ్గరకొస్తే నేను చేరదియ్యడానికి ఎప్పుడూ సిద్ధమే" అన్నాడు హీరాచంద్.

"అయితే ఇప్పుడేం చేద్దామనుకుంటున్నారు" అడిగాడు చక్రవర్తి. అతనికి మనసులో ఏదో ఓ మూల ఈ కంపెనీ మూసివేయబోతున్నామనీ, ఇంకో చోట ఉద్యోగం వెతుక్కోమనీ చెప్పడానికి వచ్చాడేమోనన్న భయం పీడిస్తోంది. ఎందుకంటే సోనాకు వున్న స్థానం అటువంటిది. అతను లేని కంపెనీని ఊహించడం కూడా కష్టం.

"నీకో ప్రపోజల్ ఇద్దామని వచ్చాను సోనా సలహా మీద."

అలా చూస్తుండిపోయాడు చక్రవర్తి.

"కంపెనీని నువ్వు మెయింటెయిన్ చెయ్యి- సర్వాధికారాలూ నీకు యిస్తాను. అంతా అయిన తర్వాత నీకు పాతిక శాతం లాభాల్లో ఇస్తాను. ఏమంటావ్?"

చక్రవర్తి భ్రమాన్పడిపోయాడు. మునిగిపోతున్న వాడికి గడ్డిపరక బదులు పడవ చేతికి తగిలినంత ఆనందం కలిగింది. కళ్ళు చెమర్చుతూండగాఅన్నాడు.

"మీరు నామీద వుంచిన ఈ విశ్వాసానికి కృతజ్ఞతలెలా చెప్పాలో తెలియటంలేదు. కానీ ఈ లాభాల్లో వాటాలేమిటి మీరు నాకిచ్చే జీతం చాలు. వాటా ఇస్తేనే పని బాగా చేస్తాను, లేకపోతే చెయ్యను అనుకుంటున్నారా."


"నో నో" వారిస్తూ అన్నాడాయన. "అలాంటిదేమీ లేదు. నీ విలువేమిటో

## మృత్యువు

నా ముంగిలి ముందు నుంచుని
ఓరగా చూస్తుంది
నే నెప్పుడు తలుపు తీస్తానా అని
నేను తలుపు తీశానో
అది లోపలికి....
నే బయటికి.

—ఆసు రాజేంద్ర

నీకన్నా నాకు బాగా తెలుసు. సామర్థ్యమున్నవాళ్ళను ఎలా సత్కరించాలో కూడా తెలుసు. అసలు ఎప్పట్నుంచో అనుకుంటున్నాను నీకు ఏదో ఒకటి చెయ్యాలని. నీకు వాటా ఇచ్చి తద్వారా నీతో ఎక్కువ పని చేయించుకుని ఇంకా లాభాలు రాబట్టుకోవాలనే స్వార్థం లేదు నాలో. నువ్వంటే మాకున్న అభిమానానికి చిన్న నిదర్శనం ఇది. నాకిప్పటికే కట్టుకుపోయేంత ఆస్తి ఉంది. ఇంకా వచ్చేదెంతో ఉంది. అపరిమితంగా పెరిగిపోతున్న దీన్ని ఏంచేసుకోను?"




ఎప్పుడో, ఎక్కడోతప్ప ఎదురుకాని అరుదైన వ్యక్తిత్వం. అంతమాత్రంచేత అలాంటి మనుష్యులే ఉండరని అనుకోవడం పొరపాటు.

ఆయన వెళ్ళిపోయినతర్వాత ఆమెను చుట్టేస్తూ అన్నాడతను.

"నువ్వెంత అదృష్టవంతురాలివిశాంతీ, నువ్వు నా జీవితంలోకి అడుగుపెట్టకపోతే ఇదంతా నాకు జరిగేదేనా?"

"అదేంమాట. మీ అదృష్టమే నాకూ సంక్రమిస్తోందేమో.... దేవుడిలాగా వచ్చాడు.... ఎంతో పెద్ద వరమిచ్చి వెళ్ళిపోయాడు" కృతజ్ఞత ఉట్టిపడే గొంతుతో అంది శాంతి.

కానీ ఇన్నేళ్ళతర్వాత ఆ వరమే ఘోర శాపంలా అనిపిస్తోంది. ఆరోజునవచ్చింది. దేవుడుకాదు దెయ్యం అనిపిస్తోంది.

ఫోన్ మోగితే యాంత్రికంగా రిసీవర్ అందుకుంది.

ఆస్ట్రేలియానుంచి కాల్. హెలెనా వుంది అవతలివైపు. ఆ అమ్మాయి శాంతికి తెలుసు. యోగక్షేమాల తర్వాత చెప్పింది ఆమె

"బాస్‌మళ్ళీ యిక్కడికి ఓసారి రావలసి వుంటుంది మేడమ్. ఫ్రైట్ మార్కెట్ విపరీతంగా పెరిగిపోయింది. బంకర్స్ ప్రైసెస్ పెరగడంవల్ల. వీట్ కార్పొరేషన్‌తో మనం ఒప్పుకున్న రెట్లకు షిప్‌మెంట్లు చెయ్యాలంటే చాలాలాస్‌వస్తుంది. అందుకే వాళ్ళతో మాట్లాడి అగ్రిమెంటు రివైజ్ చెయ్యాలి,వాళ్ళూఒప్పుకుంటారు. కానీ బాస్ వస్తేనే సాధ్యపడుతుందది.

"అలాగే చెప్తానులే రాగానే. స్టేట్స్‌లో వున్నారు ప్రస్తుతం. రెండు మూడు రోజుల్లో వచ్చేస్తా నంటున్నారు. ఇంకా యేమిటి కబుర్లు? నువ్వేలా వున్నావ్. బాగున్నావా?"

"ఆ...అంతా బాగానే వున్నాం. మీరు బాగాలోన్లీగా ఫీలౌతున్నా రనుకుంటాను?"

శాంతి ఏం మాట్లాడలేదు.

ఓ నిమిషంపాటు నిశ్శబ్దం.

"వుంటాను మేడమ్."

"ఓకే."

ఫోన్ పెట్టేయగానే శాంతి మళ్ళీ కస్తూరి గురించి ఆలోచించింది. ఆమే, తనూ గడిపిన రోజులు. తన జీవితంలో వచ్చిన మార్పులు. ఎన్నెన్నో అస్పష్టమైన ఊహలు. రూపుదిద్దుకోలేని భావాలు, అంతరంగంలో మధన. కస్తూరి, చక్రవర్తి, తను తమకి సంతానం- క్రమంగా ఆమె ఆలోచనలు ఆకృతి సంతరించుకోసాగాయి.

ఒక నిశ్చయానికివచ్చి ఆ సాయంత్రం

# పునరంకితం

కస్తూరికి ఫోన్ చేసింది శాంతి. ఇరవై అయిదు నిమిషాలపాటు తన భావాలు బయటపెట్టి, ఆమె ప్రశ్నలకు సమాధాన మిచ్చి సలహాలు తీసుకుని, తన గుండెలో బరువు దింపుకునేవరకూ ఆమెకు తోచ లేదు.

దారిమళ్ళిన ఆలోచనలు. ఊహల్లో వింత మలుపులు. ఎప్పుడూ లేనంతగా చక్రవర్తి కోసం ఎదురు చూడసాగింది శాంతి.

* * *

న్యూయార్క్‌నుంచి బయల్దేరిన స్విస్ ఎయిర్ జంబో జెనీవా చేరుకునేసరికి సాయంత్రం ఏడుగంటలు కావస్తోంది. లాంగ్‌ఫ్లైట్ కావడంతో తలంతా ఒకే దిమ్ముగా వుంది చక్రవర్తికి.

ఆ మర్నాడు లౌజాన్ పాలెస్ హోటల్లో బ్యాంక్ మేనేజర్ బెడ్ విలియమ్స్‌తో అపాయింట్‌మెంట్ వుంది. జెనీవానుంచి లౌజాన్ బయల్దేరాడు టాక్సీలో.

హోటల్ చేరుకుని, స్నానంచేసి, రెండు పెగ్గులు స్కాచ్ తీసుకుని పడుకుంటే మర్నాడు యెనిమిదిన్నరకుగానీ మెలకువ రాలేదు. మొహం కడుక్కుని కాఫీ తాగుతూ విండోకర్టెన్ పక్కకు లాగాడు. ఎటు చూసినా ఆకుపచ్చని ప్రకృతి. నిర్మలంగా వున్న లేక్ జెనీవాలో నీళ్ళను ఛిన్నాభిన్నం చేస్తూ సాగిపోయే స్పీడ్‌బోట్స్. ఆ వెనక కనుచూపు మేరలో నీలంపైన తెల్లని మంచుపొరలు కప్పుకున్న పర్వతశ్రేణి. బయట గార్డెన్‌లో నుంచి మేలుకొలుపులు పాడుతున్న పక్షుల మధురమైన సంగీతపు బాణీ.

ప్రపంచంలో స్విట్జర్లండ్ అంత అందమైన దేశాలు చాలా తక్కువ. ఆ దేశ ప్రజలు తమ అతిథులకు ఇచ్చే మర్యాదా, మన్ననాకూడా మిగతా దేశాల్లో అరుదు. కేవలం ఆ దేశపు అందాన్ని చూట్టానికి వచ్చే టూరిస్టులవల్ల వచ్చే ఆదాయంతో అక్కడి ప్రజల అవసరాలువెళ్ళిపోతాయి. విశ్వ విఖ్యాతి పొందిన అక్కడి వాచీల కుటీర పరిశ్రమలు మూతపడినా వాళ్ళ జీవికకు లోటుండదు. అంత స్వచ్ఛమైన వాతావరణంలో ఉండటంవల్లనే ఆ దేశం శాంతి ప్రియత్వం, సౌమ్యత, సుహృద్భావాలు సంతరించుకుని మిగతా దేశాలకు మార్గదర్శకం అయింది కాబోలు.

బెల్ మోగింది. తలుపు తెరిచాడతను. బెడ్ విలియమ్స్ లోపలికొచ్చాడు. ఇంకా నైట్ డ్రెస్‌లోనేఉన్న చక్రవర్తి కొంచెం సిగ్గుపడి.

"సారీ సర్.... రాత్రి బాగా లేట్ అయింది. ఒక్క పది నిమిషాలు టైమిస్తే స్నానంచేసి వస్తాను." అన్నాడు.

"నో ప్రాబ్లమ్ మిస్టర్ చక్రవర్తీ. టేక్ యువర్ ఓన్ టైం...." అన్నాడాయన సోఫాలో కూర్చుంటూ.

ఆయనకోసం కాఫీకి ఆర్డరిచ్చి, బాత్ రూంలోకి వెళ్ళాడు చక్రవర్తి.

లౌజాన్‌లోని లీడింగ్ ఇంటర్నేషనల్ బ్యాంక్స్‌లో ఒక దానికి జనరల్ మేనేజర్ అయిన బెడ్ విలియమ్స్ చాలా నిరాడంబరమైన వ్యక్తి. తను నమ్మిన దారిలో నిర్భయంగా నడవడం, లాభనష్టాలను ఒకే రీతిలో రిసీవ్ చేసుకోవడం, అతనికి పుట్టుకతో అబ్బిన విద్యలు. మనిషి చాలా సరళ స్వభావి. చక్రవర్తి అంత పైకి రావడానికి కారణం బెడ్ ప్రోత్సాహం ఫైనాన్సింగ్, సలహాలు. ఆ కృతజ్ఞత చక్రవర్తి మనసులో బలంగా వుంది.

తను తీసుకొచ్చినకాగితాలన్నీ బెడ్‌కు చూపించి వాటి గురించి వివరించాడు. అంతే. పరిశీలించిన తర్వాత సంతృప్తికరంగా తలాడించి, అవసరమైన పేమెం



వెలుగు కావాలని
నేను పిచ్చివాడిగా
నదులూ, అడవులూ
కొండలూ తిరుగుతున్నా
ఈ విశాల ప్రపంచంలో
ఎక్కడైనా వెలుగు కనపడదా
అనే ఆశతో చీకట్లో ప్రతీచోటా
వెతుకుతున్నా

ఒకరోజు అర్ధరాత్రి
శ్మశానంలో పోతున్నా
వెలుగు కోసం.
తళుక్కుమని మెరిసిందొక వస్తువు
ఆకులు రాలిన చెట్టుకొమ్మపై
ఆత్రంగా వెళ్ళానక్కడికి
వెలుగు కనిపించిందని
నా ఆశ నెరవేరిందని
తీరా చూస్తే- అవి
రక్తం కోసం ఎదురుకాచే
గుడ్లగూబ కళ్ళల్లోని ఎర్ర జీరలు.



ట్లన్నీ చేస్తానన్నాడాయన. మరో పావు గంట కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడి వెళ్ళిపోయాడు.

వచ్చినపని అయిపోయిన తర్వాత ఒక్క నిమిషం కూడా ఎక్కడా వుండ బుద్ధికాదు చక్రవర్తికి. ఆ సాయంత్రం మళ్ళీ బొంబేకి విమానమెక్కాడు.

* * *

ఇద్దరూ పక్క పక్కనే కూర్చుని భోం చేస్తున్నారు. అతని ఎడంచెయ్యి ఆమె నడుంచుట్టూవుంది. అతనికేం కావాలో చూసి కొసరికొసరి వడ్డిస్తుందామె యెప్పుడూ. కానీ ఈ సారి యెందుకనో చాలా ముభావంగా వుంది. పక్కన చక్రవర్తి వున్నాడన్న ధ్యాస లేకుండా. కోపం యింకా తగ్గలేదనుకున్నాడతను.

ఆ రాత్రి ఆమెను పరీక్షగా చూసిన అతనికి ఎన్నో మార్పులు గోచరించాయి. ఎక్కడో శూన్యంలోకి చూస్తున్న కళ్ళు



పరధ్యానం. కళ్ళ కింద మొదలవుతున్న నల్లటి మచ్చలు. తను రాగానే. అంతకు ముందు పడిన వేదనంతా మర్చిపోయి తను వున్న నాలుగైదు రోజులూ నవ్వుతూ. తుళ్ళుతూ. సాధిస్తూ. స్వర్గం చూపించే శాంతేనా ఈమె అనుకున్నాడతను.

ఆ రాత్రంతా ఆమె పక్కమీద అసహనంగా అటూ.ఇటూ దొర్లడం. నిట్టూర్చడం. తల పట్టుకోవడం. జుట్టు పీక్కోవడం. అతనికి స్పష్టంగా తెలుస్తూనే వున్నాయి.

మర్నాడు హెలెనా ఫోన్ చేసిన సంగతి చెప్పిందామె.

ఆశ్చర్యపోయాడతను. సాధారణంగా ఎంత ఎమర్జన్సీ అయినా తను వచ్చిన నాలుగైదు రోజుల తర్వాతగానీ బయట పెట్టిదామె. అంటే ఇప్పుడు తనని వెళ్ళిపొమ్మని సజెస్ట్ చేస్తోందా? తనను ఎవాయిడ్ చెయ్యాలని చూస్తోందా? కారణం ఏమిటి?

"అయితే రేపు సాయంత్రం బయల్దేరి వెళ్ళి రెండుమూడు రోజుల్లో వచ్చేస్తాను' అన్నాడతను ఆమెను పరీక్షగా చూస్తూ. ఆమెలో మార్పులేమీ కనబడలేదు.

"మీ ఇష్టం" అంది నిర్లిప్తంగా వేళ్ళు చూసుకుంటూ

చక్రవర్తికి భయం మొదలైంది. తప్పకుండా తన నుంచి దూరంగా తప్పు

# పునరంకితం

కుంటోంది శాంతి . . . నో . అలా జరిగినా

నికి వీల్లేదు. తన శాంతి తనను విడిచిపెట్టి

ఇంకో మార్గం తొక్కిన రోజున తను

విధించుకోవడాని కే శిక్ష చాలదు. ఇంకా


జీవితానికి విముక్తిలేదు.

అతని ఆలోచనలూ, నిర్ణయాల్లో బలం ఏదో ఓ ఫోన్ కాల్ వచ్చేవరకే ఆ సాయంత్రం హెలెనా ఫోన్‌చేసి పీట్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ మూడునాలుగు రోజుల్లో బయాలేరి వెకేషన్‌కు వెళ్తున్నాడని, ఈ లోపల అతన్నికలవడం తప్పని సరి అనీ, చెప్పడంతో అంతకుముందు అనుకున్నవన్నీ గాలికీ, అతను గాలిలోనూ వున్నారు.

రెండురోజులపాటు తీవ్రంగా చర్చలు జరిపినమీదట పీట్ కార్పొరేషన్‌వాళ్ళు ఫ్రైట్ టన్నుకు రెండు డాలర్లు పెంచడానికి సూత్రప్రాయంగా వొప్పుకున్నారు. అగ్రిమెంట్లు తిరిగి రాసుకోవడానికి రెండు రోజులు టైం పడుతుంది. అనుకున్న లాభాల్లో దాదాపు యిరవై శాతం తగ్గిపోతోంది మార్కెట్ పెరగడంవల్ల.

ఆలోచిస్తూ కూర్చున్న చక్రవర్తికి శాంతి తనకిచ్చిన విజిటింగ్ కార్డు గుర్తొచ్చింది. తీసి చూశాడు. డాక్టర్ కస్తూరి. సైన్స్‌ఫ్లోర్, గోల్డ్‌ఫీల్డ్స్ హౌస్ 1, ఆల్‌ఫ్రెడ్ స్ట్రీట్ సర్క్యులర్ క్వే సిడ్నీ. ఎన్. ఎస్. డబ్ల్యుయూ 2000 అని రాసి వుంది పక్కనే టెలిఫోన్ నెంబర్లు. అతని ఆలోచనలు కస్తూరివైపు మళ్ళాయి.

కస్తూరి గురించి, తమ అన్యోన్యత గురించి, శాంతి అతనికి ఎప్పుడూ చెబుతూ వుండేది. శాంతి సృజించిన కస్తూరిని తను పూర్తిగా ఎరుగును. తమ బెడ్‌రూంలో బుక్ కాబినెట్ మీద ఫొటోలో అందం,



మూడు దివ్వెలు ఒక్కచె ముద్దకట్టి
మూర్తి తాల్చెనో, యనగనా
ముగ్ధవచ్చె!

చిత్రం : రాగతిపండరి. విశాఖ

> నీ కర్తవ్యం నీ గమ్యాన్ని నిర్ణయిస్తుంది.
>
> —విలియం పెక్‌నవీ
>
> నీ శత్రువు ఆకలితో వుంటే తినడానికి ఓ రొట్టెముక్క యివ్వు.
>
> —ఇంగ్లీషు సామెత

మేధస్సు, సంస్కారం, సమపాళ్ళలో మేళవింపబడ్డ ఓ పరిపూర్ణాకృతి, ఎన్నో సంవత్సరాల క్రితం కస్తూరి ఆమెతో తనకెంతో సాన్నిహిత్యం వున్నట్టు భావించేవాడతను. ఇన్నాళ్ళకు ఆ కస్తూరిని, తన శాంతి ఆత్మలో ఓ భాగాన్ని చూడబోతున్నాడతను. తన ఆలోచనల్లో ఎప్పుడైనా శాంతితోపాటు కస్తూరి దర్శనమిచ్చినా ఆమె రూపం స్పష్టంగా ఉండేది కాదు.

ఆ నంబర్‌కు ఫోన్ చేశాడతను. రెండు క్షణాల తర్వాత ఆమె తియ్యని గొంతు వినిపించింది.

"కస్తూరి హియర్" ఆ హుందాతనాన్ని వింటున్న చక్రవర్తికి ముచ్చటేసింది

"నమస్కారమండీ. నా పేరు చక్రవర్తి. మిగతా వాళ్ళకు ఎలా తెలిసినా మీకు మాత్రం నేను శాంతి మొగుడిగా పరిచయం కావడం ఉచితం అనుకుంటాను" అన్నాడు చనువుగా.

"భలేవారే. మీరు తెలియనివా రెవరుంటారు. ప్రపంచమంతా మీ పేరు మారుమోగిపోతుంటే" మెత్తగా నవ్వుతూ అంది కస్తూరి.

"నిజమా.... నాకు వినిపించలేదే ఇంతవరకూ...." అన్నాడు చక్రవర్తికూడా నవ్వుతూ.


కొంతమంది వ్యక్తులతో మొదటి పరిచయం చాలా అద్భుతంగా, తమాషాగా వుంటుంది. మాట్లాడినకొద్దీ మాట్లాడాలనిపిస్తుంది. అందులో ఆ ఇద్దరికీ ఒకరింటే మరొకరికి జెన్యూన్ ఇంటరెస్ట్ వుంటే ఇక చెప్పనే అక్కర్లేదు.

ఆమె బలవంతంమీద ఆ రాత్రికి భోజనానికి రావడానికి ఒప్పుకున్నాడతను.

*　　*　　*

తలుపు తీసిన కస్తూరిని చూసి అవాక్కైపోయాడు చక్రవర్తి. స్త్రీ సౌందర్యాన్ని నిర్వచిస్తూ కళ్ళముందు నిలబడ్డ కస్తూరి ఓ అద్భుత సృష్టి ప్రక్రియలా తోచిందతనికి.

నీరెండకు తళతళ మెరిసే మంచు బిందువుల వెలుగు ఆమె కళ్ళల్లో కనురెప్పల కదలికల్లో చిరు



# సిద్ధార్థ దీపావళి ప్రత్యేకనవల

గాలికి ఊగే చిగురుటాకుల లయ. చక్రవర్తి చూపులు ఆమె కళ్ళనుంచీ దిగి పాదాలవరకూ స్పర్శించాయి. అతి సాధారణమైన దుస్తుల్లో యిమిడిన అసాధారణ సౌందర్యం.

"మీరు.... మీరు అచ్చు శాంతి వర్ణించినట్టు కాదు ఇంకా గొప్పగా ఉన్నారు."

"ముందు మీరు లోపలికి రండి. శాంతి వర్ణనలూ, మీ పొగడ్తలూ, తర్వాత తీరిగ్గా తీరిగ్గా చెబుదురుగాని" అందామె అతని చెయ్యి పట్టుకుని లోపలికి లాగుతూ. అతని శరీరం రోమాంచితమైంది.

తలుపు మూసి ఇటు తిరిగింది కస్తూరి. తన చూపుల తీక్షణతకు సిగ్గుపడ్డాడు చక్రవర్తి. అయినా దృక్కుల్ని మరల్చుకోవడం సాధ్యం కాలేదతనికి.

ఆమె మీదనుంచీ వస్తున్న ఛానల్ 5 పరిమళం అతన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

"కూర్చోండి. ఐ విల్ గెట్ సంథింగ్ ఫర్ అజ్ టు డ్రింక్."

కాసేపటికి ట్రేతో తిరిగొచ్చిందామె బ్లడీ మేరీ.

"శాంతి చెప్పింది మీరు బ్లడీమేరీ లైక్ చేస్తారని."

"అయితే నా గురించి మీకంతా తెలుసన్నమాట."

"ఆ-ముఖ్యంగా మీ అలవాట్లు. ప్రయాణాలు...."

"మీ గురించి నాకూ తెలుసు. చాలా చాలా చెప్పింది శాంతి. మిమ్మల్ని కలుసుకోకుండా ఇండియా రావద్దంది. మీరు మంచి స్నేహితులుగదా. సారీ.... మీరు బొంబే వచ్చినప్పుడు నేను లేను."

లైమ్ జ్యూస్ సిప్ చేస్తోందామె.

"మీకు.... మీవారు...." ఎలా అడగాలో అర్థం కాలేదు చక్రవర్తికి.

"ఇట్ వజ్ యాన్ అన్‌ఫార్చునేట్ థింగ్ కారు యాక్సిడెంట్లో పోయారు...."

సానుభూతితో అతని మనసు నిండిపోయింది.

"చాలా రోజులైంది. ఆయన లేని జీవితానికి మెల్లగా అలవాటుపడుతున్నాను"

డ్రింక్ పూర్తిచేశాడతను.

"చాలా బాగా చేశారు. ఎ వర్‌ఫెక్ట్లీ మిక్స్‌డ్ డ్రింక్."

"ఎన్నిసార్లు, ఎంతమందితో చెప్పి వుంటారో ఆ మాట! అలవాటు ప్రకారం రాలేదుకదా మీ నోటినుంచి"

"నో.... నో.... నాకు టేస్ట్ తెలుసు ఎవర్ని అభినందించాలో కూడా బాగా తెలుసు."

కాసేపయిన తర్వాత లేస్తూ అందామె "ఐ విల్ అరేంజ్ అవర్ డిన్నర్."

ఆమె లోపలికి నడుస్తుంటే వెనకనుంచి చూస్తూ, తనలో చోటుచేసుకుంటున్న భావాలకు చక్రవర్తి యిబ్బందిపడ్డాడు. పాలరాతి శిల్పంలా కదిలిన ఆమె గమనం అతనికి సౌందర్య విన్యాసంలా తోచింది. శాంతి యింత అందంగానూ వుంటుంది. కస్తూరిలో వున్న గ్రేస్- కొద్దిగా లావుగా వుండటంవల్ల వచ్చిందేమో అనుకున్నాడు. కస్తూరిపట్ల, ఆమె అందంపట్ల తనకి కలుగుతున్న లైంగికాకర్షణ, కుతూహలం అని సరిపెట్టుకో జూశాడు.

> బంగారంలో ప్రతి సన్నని తీగకు విలువ వున్నట్లే జీవితంలో ప్రతి క్షణానికి విలువ వున్నది.
>
> —మానస్
>
> దూర తీరాలకు కొనిపోయేందుకు పుస్తకాన్ని మించిన నౌక లేదు.
>
> —ఎమిలీ డికెన్‌సన్

"రండి" అందామె.

చాలా లైట్ డిన్నర్. ఫార్మాలిటీస్ ఏవేవో పాటించి టేబుల్ అంతా డెకొరేట్ చెయ్యలేదామె. డిషెస్‌తో వున్న మూడు వెజిటేరియన్ కర్రీలూ ఆమె మంచి కుక్ అని చెప్తున్నాయి.

"వద్దు, వద్దు" అంటూ అడ్డు పెడుతున్న అతని చేతిని పక్కకు లాగేస్తూ బలవంతాన వడ్డిస్తోందామె.

పది నిమిషాల తర్వాత.

"ఓ.... వాటే సంప్చుయస్ డిన్నర్." అన్నాడతను లేస్తూ, నిజంగానే అతనికి హెవీ అయింది.

"అప్పుడేనా, ఇంకా స్వీట్ రుచి చూడనే లేదు" అందామె.


"ఓ.... నో .... ఐకాంట్. గాలికూడా పీల్చగలిగే స్థితిలో లేను" అన్నాడతను లివింగ్‌రూంలో పచార్లుచేస్తూ.

డైనింగ్ టేబుల్ సర్దేసి ఫ్రిజ్‌లో నుంచి కస్టర్డ్ తీసి పట్టుకొచ్చింది కస్తూరి. ఏదో జర్నల్ తిరగేస్తున్నాడతను

ఆమె వుద్యోగం మీద, అతని వ్యాపారాలమీద సంభాషణ నడిచింది చాలాసేపు. శాంతి గురించి మరి కొంచెంసేపు

తనువున్న సాన్నిధ్యం ఓ మామూలు మనిషి దనుకోలేకపోయాడతను. తనేదో అసాధారణ ప్రభావానికి లోనవుతున్నట్టు, ఆమెకూడా తనపట్ల ఆకర్షితురాలైనట్లు తోచిందతనికి

"మీకు పిల్లలంటే చాలా యిష్టం అనుకుంటాను" అన్నాడతను గోడలకు తగి



లించబడిన యెన్నో అందమైన పాపాయిల బొమ్మలను చూస్తూ.

"అందుబాటులో లేని ఆనందం అంటే అందరికీ ఇష్టమే ననుకుంటాను" అంది ఆమె.

ఒక్క క్షణం మౌనం వహించాడతను. ఏం మాట్లాడబోతున్నాడో అతనికి పూర్తిగా తెలియలేదు. ఇంపల్సివ్‌గా చెప్ప సాగాడు.

"వెల్, మీరు కావాలీ అనుకుంటే అదంత కష్టమైన పనేమీ కాదు. కాలం మారుతోంది. మనుషుల ప్రవర్తన మారుతోంది. సంఘం ప్రజలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. వ్యక్తిత్వాలు మెరుగుపడుతున్నాయి. మంచికీ, చెడుకీ, ధర్మానికీ, న్యాయానికీ అదివరకున్న పరిధులు మరింత విస్తృతమవుతున్నాయి. సంస్కారం, సభ్యత తెలిసినవారెవరైనా సరే ఇతరులకు కష్టం కలగకుండా, ఇది తప్పుకాదు అనుకుని ఓ పని చేయగలిగితే అది నిజంగానే తప్పుకాదు. మీరు మళ్ళీ పెళ్ళి ఎందుకు చేసుకోరు?"

"పెళ్ళి-అది నా వల్ల అయ్యేపనికాదు. పిల్లల కోసం మళ్ళీ ఎటాచ్‌మెంట్లు.... ఆయన స్థానంలో మరొకరు. ప్చ్. ఊహించలేను." అంది కస్తూరి.



చక్రవర్తి గొంతు ఉద్వేగపూరితంగా, అతనికే చిత్రంగా ధ్వనించింది. మాటలు పలువడుతున్నప్పుడు అవి ఉద్దీప్తమై కనిపించాయి. ఆమెను దేనికో సంసిద్ధం చేయాలని తను తాపత్రయపడుతున్నట్టు అతనికి తోచింది.

"అణుచుకోబడ్డ కోరికలకన్న నిరంకుశమైన శక్తులేమీ లేవు. అవి మనిషి జీవితాన్ని, ఆలోచనా విధానాన్ని శాసిస్తాయి. ఆరోగ్యం మీద



దీపావళి రాగాలు తీస్తున్నానోయ్

చిత్రం: మేథ

దెబ్బ తీస్తాయి, మానసికంగా పెడదారిని పట్టిస్తాయి.

పిల్లలు శాశ్వతమైన అనుబంధాలవల్లనే ఉద్భవించరు. సహజమైన పద్ధతులు సహకరించకపోతే ఆర్టిఫిషియల్ మెథడ్స్ ఎటూ ఉన్నాయి."

తన మోటివ్ ఏమిటి? ఎందుకింత చొరవ తీసుకుంటున్నాడు. తొందరపడ్డాననుకున్నాడు చక్రవర్తి.

స్త్రీ పురుషుల మధ్య కొన్ని హద్దులున్నాయి. సభ్యతగల ఏ ఒక్కరూ వాటిని తేలిగ్గా అతిక్రమించలేరు.

"నేనింకా రెండు మూడురోజులుంటాను. హోటల్‌కు రండి ఓసారి. వుయ్ విల్ హావ్ డిన్నర్ దేర్" అన్నాడు లేచి నిలబడుతూ.

కీర్తి అనేది జీవన ప్రవాహంలో ఏర్పడే నురుగులాంటిది. తనలో ఏర్పడే నురుగువల్ల ప్రవాహానికి లక్ష్యం వుండదు.

* * *

తేనెపట్టుమీదికి విసరిన రాయి వంటిది కోపం.

—మలబార్‌లో ఒక సామెత

వయసు పెరిగినంతమాత్రాన పెద్దతనం రాదు. ముసలితనం వస్తుంది.

—జాన్‌సన్

కస్తూరి ఆలోచనల్లో శాంతి. చక్రవర్తి ఆమెకి నచ్చాడు. అయితే అతనిపట్ల తనకు కలుగుతోన్న అభిమానం, ఇష్టం శాంతి భర్తగా మాత్రమే అనిపించింది. శాంతి చెప్పిన విషయమై తను ఎటూ నిర్ణయించుకోలేదు. అది అంత తేలికైన విషయం కాదు. శాంతి గురించి తను చక్రవర్తికి చెప్పాలనుకున్నదికూడా చెప్పలేదు.

"అలాగే వస్తాను" అంటూ లిఫ్ట్ వరకూ అతన్ననుసరించింది

గుడ్‌నైట్ చెప్పుకుని విడిపోయారిద్దరూ

* * *

కస్తూరి రాకకోసం లాన్‌లో కూర్చుని ఎదురుచూస్తున్న చక్రవర్తిలో సంఘర్షణ వుధృతమౌతోంది. ఏదైనా సంఘటన పరిపరి విధాలుగా ఆలోచించడానికి అవకాశం యిస్తే....వ్యక్తి స్వంతమైన భావరాగాలు వాస్తవానికి రంగులు వేసి చూపిస్తాయి. చీకట్లో చిక్కని వర్ణాలు చూస్తున్నట్లయిందతనికి. తేడా తెలియదు. స్వచ్ఛమైన సంస్కారానికి, అమాయకత్వానికి, విచ్ఛలవిడితనానికి రూపం ఒక్కటే. కస్తూరి తనపట్ల యిష్టాన్నీ, లైంగికాసక్తినీ చూపించిందని అతనికి తోచింది. తనంటే కుతూహలం, శాంతి భర్తనన్న ఆదరమే కాదు. ఆమె ప్రవర్తనలో మరేదో వుంది. అదేమిటి? హూ విల్ టర్న్ ద కార్డ్స్ ఫస్ట్?

యవ్వనం నడలి ముదిమికి చోటిస్తున్న తన శరీరం శాంతికి మాత్రమే అంకితమైన అంతరంగం.. కస్తూరికి అంతగా ఎందుకు స్పందించాయి? కొన్నేళ్ళుగా శాంతి క్రియేట్ చేస్తూ వస్తున్న ఆమె రూపం తన మస్తిష్కపు పొరల్లో బలంగా ముద్రించబడి, ఇప్పటి పరిచయంతో జీవం పొంది పీఠం వేస్తున్నదా!

పరుగెత్తి, పరుగెత్తి కంగారూ పిల్ల మార్సుపియంలో ఒదిగినట్లు చక్రవర్తికి

ఆమె గుండెల్లో ఒదిగి ◌వాలనిపించింది. మొన్నటి నుంచీ ఆమె తన ఆలోచనలో లేని క్షణాలంటూ లేవు.... తను శాంతికి దూరమౌతున్నాడా? శాంతి.... కస్తూరి భయ పడ్డాడతను. శాంతికి.... గెలాక్సీల నుంచీ ఏ దేవతలో కరుణించి తన కనుగ్రహించినకాంతిపుంజానికి దూరం కాకూడదు.... కాకూడదు.

ఆలోచనల్లోని స్ప్లిట్ వొప్పుకోలేక అసహనంగా కుర్చీలో కదిలి గ్లాస్‌మీద పేరుకుంటున్న నీటి చుక్కల్ని చూపుడువేలితో కలిపేశాడు

ద్వంద్వాలకు అతీతుడు కాని మనిషి పిరికితనానికీ, ధైర్యానికీ, నీతి అవినీతులకూ మధ్య ఏ ఒక్క బిందువు వద్దా స్థిరంగా నిలబడ లేడు. ప్రవర్తనలో తక్కువసార్లు, ఆలోచనల్లో ఎక్కువసార్లు అటూ యిటూ సంచారం చేస్తాడు.

కస్తూరితో పరిచయం యింకా పెంచుకోవాలీ అనుకుంటూన్న అతని గుండె లోతుల్లోనుంచి శాంతి ఆర్ద్రనయనాలు పరికిస్తూనే వున్నాయి.

"ఐయామ్ సారీ ఫర్ ది డిలే"


సగం కళ్ళను మూసిన రెప్పల్ని బరువుగా పైకెత్తి నవ్వాడు చక్రవర్తి, కస్తూరిని చూసి. కూర్చుంటున్న ఆమెను పట్టిపట్టి చూడకుండా నిగ్రహించుకోవడం మళ్ళీ సాధ్యం కాలేదతనికి మొదటిసారిలాగే. ఆత్మ తొంగి చూస్తున్న సజీవ నయనాలు. అద్భుతమైన ఆమె శరీర సౌష్టవంతో అతని కన్నులు నిండి విప్పారాయి. ఏవో స్వాప్నిక లోకాల్లో నిద్రిస్తున్న ఓ దేవతామూర్తి హఠాత్తుగా లేచి వచ్చి తన ముందు కూర్చున్నట్లయింది. ఎందుకో అతని గొంతు తడారింది. పెదాలు వణికాయి.

"ఏమిటి అదోలా వున్నారు." అంది కస్తూరి.

తనలాగే.... ఆమె కూడా కాదుకాదు తనకే ఏవో భ్రమలు. స్పాంటేనిటీ తెచ్చి పెట్టుకోవడం కష్టమైంగతనికి.

"మొన్నటికీ ఇప్పటికీ చాలా తేడా కనబడుతోంది మీలో. వీట్ కార్పొరేషన్‌లో మీ డిస్కషన్స్ ఏమైనా...." కొంచెం ఆందోళన మిళితమైన స్వరం.

"లేదు లేదు. ఇటీజ్ ఫర్‌ఫెక్ట్‌లీ ఓకే. ఎల్లుండి మళ్ళీ అగ్రిమెంటు రాసుకుంటున్నాం మనకుఅనుకూలంగా. అయినా అది నన్నంత ఇన్‌ఫ్లుయెన్స్ చేసిందనుకోను." అన్నాడు చక్రవర్తి.



"మనసు నాకే కాంతమోయీ! బ్రతుకు నాకు ప్రశాంతమోయీ!
ఆనందమే అముదపు దీపమోయీ! వలపు నేనోయీ!"

చిత్రం : వి. యస్. రావు, తెనాలి —రామచంద్ర అప్పారావు

"మరి...." ఆగిందామె.

ఆమె మొన్నటిలానే వుంది. ఆ రూపంలో మరింత కళ తప్పించి. ఆ కళ్ళలో మరింత వెలుగు తప్పించి

సిగ్గుపడ్డాడు చక్రవర్తి తనెందుకు.... యవ్వనపు తొలిరోజుల్లో శాంతిని చూసి రియాక్టయినట్లవుతున్నాడు ఆమెకి. చెప్పుకోగలడా తన కల్లోలాన్ని? తన వ్యక్తిత్వాన్ని చంపుకుని ఆమెకు నివేదించుకోవాలా? ఇది ప్రేమా? ప్రగాఢ వాంఛా?

# అదిగో నది

అదిగో నది అదిగో నది
కొండల గతాన్ని కోనల స్వగతాన్ని
మోసుక వస్తున్న కరుణా జాహ్నవి
అదిగో నది అదిగో నది

పర్వతాల మౌనాశ్రువుల వెంట
జలజలా జారిన ఆ భావావేశం
కలల ముక్కల కింద చెదరినా
బెదరని సెలయేటి పోరుపాట
మందభాగ్యుల మందాక్రాంతాలకు
వర్షించే మేఘమల్హారమాల
అదిగో నది అదిగో నది

దారుల్ని మూసినా దడుల్నిరాసుకుంటూ
గుండెలకు గుచ్చుకునే గులకరాళ్ళమీద
చెదరిన కలల కాంతుల్ని ఏరుకుంటూ
శిశిరాలతో కలియబడే తేజస్విని
సుదీర్ఘ యాత్రల సుందర స్రోతస్విని
అదిగో నది అదిగో నది

బీడువారిన జనపదాల వాకిళ్ళలో
వాసంత వాగ్గేయకారునిలా నిలిచి
దుఃఖితుల రాగం తానం పల్లవిని
ప్రవాహ తంత్రుల్లోకి మళ్ళించిన
యుగయుగాల రాగోపజీవి
తూర్పు వాకిట మోగే మార్పు తాంబూర
అదిగో నది అదిగో నది

ఆ కలల తిరణాల కదలిరాగానే
వెతలు వంపుకొని బతుకు నింపుకునే
అనాది పీడిత పిపాసువులకు
అమృతం పంచే రాగరాగిణి
మోళ్ళలో పూర్ణ పులకిత యామిని
తరగని తరుణ కిరణగామిని
అదిగో నది అదిగో నది

ఆ లయ విన్యాసపు అల్లరినీడల్లో
నా కళ్ళు నరుని నేస్తాలై నడిచాయి
ఆ బతుకు పాటల పల్లవి వాడల్లో
కొడవళ్ళు నాగరికతలై ఆడాయి
అది పోరాటాల జీవనది
జడత్వాన్ని జలసమాధి చేసే
యుగచైతన్యం అమ్మల పొది
దారితప్పిన పల్లెటూళ్ళను
కదలి రమ్మంటూన్న చైతన్యధార
కన్నీళ్ళను కత్తులుగా మారుస్తూన్న
జలవిద్యుత్ ఆయుధశాల
అదిగో నది అదిగో నది.

—జ్వాలాముఖి

దాచుకోవడం కష్టమైందతనికి

"నేను మునుపెన్నడూ యెరగని ఓ మహత్తర ప్రభావానికి లోనయ్యానను కుంటున్నాను. అదీ మీ మూలంగా. ఐ వజ్ మూవ్‌డ్ టూ ద కోర్ ఆఫ్ మై ఎగ్జిస్టెన్స్."

ఆ మాటలు వెలువడటానికి అతనిలో జరిగిన సంఘర్షణనీ, అతని నిస్సహాయతనూ అంచనావేసింది కస్తూరి. ఆమె ఆలోచనా స్రవంతి వేగాన్ని పుంజుకుంది.

"మీ అపార్ట్‌మెంట్ నుంచి తిరిగొచ్చిన తర్వాత నా మనసులో లెక్కలేనన్ని సైక్లోన్లు .... సైమూన్లు...." చక్రవర్తి ఆగాడు. తననుతాను అదుపులో పెట్టుకునే ప్రయత్నంలో. అయినా అతనికి తన గుండె పొరలువిప్పి తన మస్తిష్కంలోని మిలియన్ల నాడీ కణాలను పరిచి కస్తూరికి చూపించా లనిపించింది. పరిణామం గురించి వూహించసాగాడు.

విసురుగా లేచిన అతన్ని పరీక్షగా చూస్తోంది కస్తూరి.

"క్షమించండి.... అయాం లిటిల్ డిస్టర్బ్‌డ్ టుడే. రండి! లోపలికెళ్దాం"

వేగంగా నడుస్తున్న అతన్ని విస్మయంగా చూస్తూ అనుసరించింది కస్తూరి.

ఏదో తప్పుచేసి అమ్మ తిడుతుందేమోనని పరిగెడుతున్నఐదేళ్ళ బాలుడు ఆరడుగుల ఎత్తు ఎదిగినట్టు అనిపించిందామెకు.

పరిస్థితి కొద్ది కొద్దిగా విశదమౌతోంది. ఈ విశ్వపు గతి, మనుషుల మనస్థితి అదుపులో వుండవు. అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే సూత్రాలు అవగతమౌతాయేమో గానీ నిబంధనం కుదరదు....ఎందుకిలా సాధ్యమా?

డోర్ తెరిచి పట్టుకున్నాడు. నాబ్ అతని చేతిలో బిగిసి వేళ్ళు కంపించాయి. అతనిలో ఆలోచనల వేగం తగ్గింది.

"కాసేపు కూర్చుని తర్వాత డిన్నర్‌కి వెళ్దాం శాంతీ" అన్నాడు కూర్చుంటూ.

సూట్‌ను సరికిస్తున్న కస్తూరి ఆ పిలుపుకు విచిత్రంగా చూసింది.

"నేను కస్తూరిని.... శాంతిని కాను."

తను అసంకల్పితంగా కస్తూరిని శాంతీ అని పిలిచినట్టు అప్పుడతనికి స్ఫురించింది. "స్లిప్ ఆఫ్ ది టంగ్" అన్నాడు

"శాంతి ఫోన్ చేసిందా? అసలేం జరిగింది? నా మూలంగా నని ఏదో అన్నారు ఏమిటది?"

> తనకంటె పై అంతస్థులో వున్న స్త్రీని పెళ్ళాడిన వ్యక్తి ఎవరైనా భార్యకు దాసుడు కాక తప్పదు.
>
> —మాసింగర్
>
> 'భయం' కంటే 'ఆశ' మంచి స్నేహితుడు.
>
> —మార్టిన్

"లేదు ... శాంతి ఫోన్ చెయ్యలేదు.... ఇటీవల తను నాకు దూరమౌతోందనిపిస్తోంది, నే నిక్కడికి వచ్చేముందు ఆమె ప్రవర్తన ఏంబావుండలేదు. నన్ను తప్పుకు తిరిగింది.. మిమ్మల్ని చూశాక నా మనసు నిలకడ తప్పింది.... నన్ను కుసంస్కారి అనుకోరుగదా.... ఐ వాంట్ యు కస్తూరీ.. మీరు నాకు కావాలనిపిస్తోంది.... గాఢంగా ఎంతో బలంగా...." అతని గొంతు బొంగురు పోతోంది.

అతని కెదురుగా వున్న సోఫాకేసి నడిచిందామె. అతన్నుంచీ కళ్ళు తిప్పుకోకుండా. చక్రవర్తి పచార్లు చేయసాగాడు. కాలం ఆలోచనల బరువుతో మెల్లిగా పాకుతోంది.

మాతృగర్భంలో గుండెల చప్పుడు.... బాల్యంలో ఉయ్యాల ఊపు.... యవ్వనంలో శాంతి ప్రగాఢ పరిష్వంగం.... మళ్ళీ తన క్కావాలి.... తన నామె చేరదీస్తుందా! తన మాటల్ని ఎలా తీసుకుంటుంది ?

విండో గ్లాసులపై వెలిగి ఆరే నియాన్ లైట్ల వెలుతురు ప్రతిఫలించడం మానలేదు. తపస్సులో మునిగినట్టు కస్తూరి శిలైంది. ఆమె ఇప్పుడు చక్రవర్తిని చూడటంలేదు. ఆ చూపులు గమ్యాన్ని వెదుకుతున్నాయి. తన ఆలోచనల్ని కూడదీసుకునే ప్రయత్నంలో ఆమె వాటిలో సమాధి అయింది. ఆమె మౌనం హిమపాతమై కురిసి ఆ మంచుకు అతను బిరుసెక్కిపోతున్నాడు.

"చక్రీ:"

అతను నిలబడ్డాడు.

"చక్రీ. వాటీజ్ హాపెనింగ్ టూయూ. కమ్ హియర్."

ఆమెకేసి వస్తున్న అతనికి ఆమెకంత

# పునరంకితం

నాళాల చారలు పచ్చగా, దళంగా కొట్టు కోవడం కనిపించింది. ఆమెను చేరుకున్నా డతను. అతని తల ఆమె మోకాళ్ళపైన. ఆమె చేతులు అతని తలపై.

చక్రవర్తికి ఆ క్షణంలో ఏడవా లనిపించింది. ఆమె ఒళ్ళో మూసుకున్న అతని కళ్ళముందు వెలుగుల ముద్దలు కరిగి అతని కళ్ళనుంచి నీళ్ళధార.

ఎప్పటిదీ అనుబంధం?.... తన గుండె లోతుల్లోకి చొచ్చుకుపోయి అంతర్లీనమై పోయిన అర్థంకాని ఎన్నో మధురస్మృతులను ఆవిష్కరిస్తూ.... తనను మత్తులో సుఖంలో విషాదంలో.... విరాళలో.... ముంచేస్తూన్న ఈ అద్భుత శక్తి తనకే జన్మలో ఎన్నియుగాల వెనక పరిచయం!

"లే చక్రీ" అందామె. జీవం పోసుకున్న ప్రాచీన గ్రీకు శిల్పంలా, అతను లేచాడు.

ఆమె తల అతని ఛాతీవరకూ వచ్చింది. ఆమె పాపిట తిమిరావృత కాంతిరేఖ అతని కళ్ళకింద.

కస్తూరి ఒక్కసారిగా మునివేళ్ళపై కెరటంలా లేచింది. చక్రవర్తి చేతులు ఆమె నడుం ఒంపుల్లో అమిరి ఆమెను పైకి లాక్కున్నాయి. స్థిరంగా నిలిచిన ఆమె పెదాలు దానిమ్మ మొగ్గల్లా విడి ఆహ్వానిస్తున్నాయి. ఆమె నాలుక పై వరస పళ్ళను తాకింది. భాష రాని ఈవ్ నోటినుంచి వెలువడినట్లు ఏదో అస్పష్టమైన శబ్దం ఆమె గొంతునుంచి సాగి అతని గొంతులో లయించింది.

తెల్లవారగానే తారకలు అంతరించాయని కన్నీరు పెట్టుకుంటూ కూర్చుంటే కనిపించే సూర్యకాంతిని కూడా అనుభవించలేవు.

* * *

నీటిలో వున్న చేపను ముక్కున కరచుకొని పైకిపోయే పక్షి, చేపను తాను దయతో ఉన్నతికి తీసుకుపోతున్నట్టు భావిస్తుంది.

—జాన్ పన్

ఆమె కౌగిట్లో అతను పురుషుడయ్యాడు. ప్రకృతిని చూసి దిగ్భ్రాంతుడైన అనాది మానవుడులా, ఆధునిక సంస్కృతిని చూసిన ఆస్ట్రేలియన్ ఎబారిజిన్‌లా ఆమెను చూసి నిశ్చేష్టుడైన అతన్ని అక్కున జేర్చుకుని సేద దీర్చిందామె. అస్థిత్వపు భయాన్ని, అన్‌సర్టెనిటీనూ, వైక్లబ్యాల్ని ఆమె ఒడిలో అతను, అతని ఒడిలో ఆమె మరిచిపోయారు. లైంగిక నాడులు వీణాతంత్రులై ఆమె శరీరం అతని రాగాలు పలికింది.

"యువర్ నంబర్ రింగింగ్ మేడమ్" అంది ఆపరేటర్.

"థ్యాంక్స్" అంది కాంతి వణుకుతున్న చేత్తో రిసీవర్ పట్టుకుని.

రెండో రింగ్ దాటకుండానే అవతల క్లిక్ మంది.

"కస్తూరీ.... కాంతిని.... ఏమయింది?"

"అంతా నువ్వనుకున్నట్టే జరిగింది. ఆc అన్నట్టు కంగ్రాచ్యులేషన్స్ ఫర్ ఫర్ఫెక్ట్ హజ్బెండ్."

"ఛీ పో సిగ్గులేనిదానా."

"నాకాదే సిగ్గులేనిది.... నీకే.... లేకపోతే...."

"సర్లే ....సర్లే ఇంతకీ ఎప్పుడొస్తున్నారట?"

"రాక ఇక్కడేం నాతో కాపురం చెయ్యబోవడంలేదులే. అయినా నేనేం అంత స్వార్థపరురాలిని కాను నీ మొగుణ్ణి కొంగుకి ముడేసుకోవడానికి.... పువ్వుల్లో పెట్టి అప్పగించేస్తాను. సరేనా. ఆ.... నా సజెషన్ ఎంతవరకూ పనిచేసింది........"

"ఫాలో అవుతున్నాను. మంచి రిజల్ట్స్ వచ్చే అవకాశాలున్నాయి." అంది కాంతి.

"చక్రవర్తితో అంతా డిస్కస్‌చేశాను. నువ్వతనితో ఏమీ చెప్పకు. తనంతట తాను చెబితేతప్ప. నువ్వు టాపిక్ యెత్త వద్దు."

"అలాగే....గుడ్‌నైట్".

ఫోన్ పెట్టేసిన కాంతి గుండె వేగంగా కొట్టుకుంటోంది. తను అనుకున్నది అనుకున్నట్టు జరిగినందుకు అది గెలుపనుకోవాలా.

ఇన్నాళ్ళూ తనను తప్ప మరో ఆడదాన్ని ఎరగననే మొగుడి శీలం కేవలం అవకాశవాదం అయిపోయినందుకు, తను అతన్ని ప్రభావితం చెయ్యలేకపోయినందుకు ఓటమి అనుకోవాలా?




తను చేసింది త్యాగమా? లేక భర్తను

పరీక్ష పెట్టిందా? ఏ ఆడదానికైనా ఇలాంటి ఆలోచనలు కూడా వస్తుంటాయా? ఇదంతా తనకు పుట్టిన బుద్ధేకదూ.... తన ఆలోచనల్లో పెర్వర్షన్ ఏమైనా ఉందా! చక్రవర్తి కోసం ఎదురు చూసిచూసీ. తన కతను ఎలాగూ అందని ఆనందమే కాబట్టి కనీసం తన స్నేహితురాలికైనా ఆ అదృష్టం లభించాలని ఆరాటపడిందా.... కాదు.... కాదు.... ఇవేవీ కాదు.... తనకు పిల్లలు లేకపోవడం పిల్లలంటే తనకుండే అపరిమితమైన అనురాగం. కస్తూరి అంటే తన జీవితంలో అంతర్భాగం అనే భావనా. ఇవన్నీ తన ఆలోచనకు కార్యరూపాన్ని ఇచ్చాయి. చక్రవర్తి కేవలం ఇందులో ఓ సాధనం మాత్రమే. అతని ప్రమేయం ఏమీలేదు అతన్నితప్పుపట్టడానికి వీల్లేదు.

కానీ.... కానీ.... తనలో లేని సుగుణాలెన్నో కస్తూరిలో ఉన్నాయి ఒకవేళ చక్రవర్తి ఆమెని ఇష్టపడి తనని ఒకవేళ.....

బలంగా కణతల్ని నొక్కుకుంది శాంతి. ఆమెని చిన్ననాటి నుంచీ వెంటాడుతున్న ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్స్ పడగలు చాచి బుసలు కొట్టాయి. ఆ విషజ్వాలల్లో ఆమె ఇంటిగ్రిటీ ఛిద్రమవడం మొదలైంది. తనేదో అపరిచిత పరిసరాల్లో వున్నట్టు భావించ సాగిందామె చక్రవర్తి నిజంగానే తనకు దూరమైపోతాడన్న ఆలోచన ఆమెను లొంగదీసుకోసాగింది.

తను తట్టుకోలేదు ఈ ఒంటరితనాన్ని. ఆలోచనల్ని- సృష్టి నుంచి విడిపడి శరీరంలో చిక్కుకున్న ఆమె చైతన్యం, ప్రేమ రాహిత్యంతో. భద్రతా లేమితో మెలకువలో, తనను తాను సమాధి చేసుకోవాలని ఆరాటపడింది. నిస్సహాయురాలిలా. నిద్రలోంచి లేచిన దానిలా టాయ్‌లెట్ కేసి నడిచింది.

వణుకుతున్న చేతులతో తలుపులు బిగించి. గేట్ వే ఆఫ్ ఇండియావద్ద తనకు ఓ హిప్పీ యువకుడిచ్చిన పాకెట్ విప్పింది. అతను చెప్పిన సమాధి తన క్కావాలి. తన కాళ్ళు తననిక నిలపలేవు.

అతను చెప్పినట్టు, దాన్లో పౌడర్ని, కుడి నాసికా రంధ్రాన్ని బొటనవ్రేలితో మూసి బలంగా పీల్చింది.

అగ్నిపర్వతంపై హిమపాతంలా ఆమె శరీర చైతన్యాల్ని లైసర్జిక్ యాసిడ్ డై ఇథాలమైడ్ మెల్లగా లోబరుచుకోసాగింది.

కాసేపటికి తాత్కాలికమైన ఉన్మాద స్థితిలో ఆమెను విభ్రమలు లొంగదీసుకుని, ఆలోచనల్లో తార్కికత లోపించి మార్మిక లోకాల్లో ఆమెను విహరింపజేయసాగాయి. ఆమె పరిసరాలు సౌందర్యభరితమై ఆమెను ఆహ్లాదపరిచాయి.

శాంతి పసిపాపైంది. అమ్మా. నాన్న. అన్నయ్యల లాలనలో పెరిగి పెద్దదైంది. చక్రవర్తితో ప్రేమా. పెళ్ళి. చక్రవర్తి ఆమెను క్షణమైనా విడిచివుండడు ఇంటినిండా పిల్లలు బిజీగా వాళ్ళ అవసరాల్ని గమనిస్తూ శాంతి.

ఒక్కసారిగా మలబార్ హిల్స్‌మీద ఎగురుతోన్న విమాన శబ్దం ఆమె మనో




hmt

"నమ్మకమైనకు నిలయం"

hmt వాచీలకు, సేల్సు & సర్వీస్ ఏజెంట్సు అన్ని రకముల లేడీస్ & జెంట్స్ వాచీలకు, గోడగడియారములకు, టైంపీసులకు, గడియారముల గ్యారంటీ రిపేరుకు గ్రామఫోను రికార్డులు, రికార్డు ప్లేయర్సు స్టీరియోలకు, హోమియో వైద్యమునకు పుస్తకాలు, పశుపుల వ్యాధులకు, గులాబీల పెంపకమునకు గృహవాస్తు శాస్త్రమునకు అర్థశతాబ్ది చరిత్రగల

షరీఫ్ అండ్ కో.,

ఏలూరు.

# సిద్ధార్థ దీపావళి ప్రత్యేకనవల

ఫలకం పై దృశ్యాన్ని మార్చేసింది.

అరోరా రంగుల్లో, అస్తమిస్తున్న సూర్యకాంతిలో ప్రయాణంచేసి తనూ, చక్రీ ఏదో మైదానంలో విమానం ఆగితే దిగారు. కస్తూరి వాళ్ళను ఆహ్వానిస్తోంది. ఏవో మాటలు. కస్తూరి అంత అందంగా తనూవుంది. కస్తూరి అంత చక్కగాతనూ మాట్లాడుతోంది. ఇంతలోశాంతి అన్నయ్య వచ్చాడు వాళ్ళ దగ్గరకు. విమానం ఎక్కాలంటూ. చక్రవర్తి ఆమెకేసి చూశాడు. "వెళ్ళరా అన్నయ్యా. ఈ విమానం మాకోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది. యాక్సిడెంట్లు జరగవు" అంటూ ముందుకు నడిచింది శాంతి.

"ఎంత అదృష్టవంతురాలివి నువ్వు. నీ కన్నీ వున్నాయి" అంది కస్తూరి. గర్వంగా నవ్వింది శాంతి. ఇవ్వడంలో గల ఆధిక్యత పుచ్చుకోవడంలో లేదని ఆమెకి తెలుసు.

"చక్రవర్తి అడుగుతున్నాడు, శాంతిని ఆమెకు ఏం కావాలో. కస్తూరి చెబుతోంది. కానీ ఆ గొంతు తనదే. శాంతి ఆశ్చర్యపోయింది. "శాంతికి ఏమీ వద్దు. మీరూ, పిల్లలూ. పట్టణ జీవితంతో సౌఖ్యాలతో విసిగిపోయిందామె. మీ వ్యాపారంతో మరీనూ."

ఈసారి తనే మాట్లాడుతోంది. కస్తూరీ, నువ్వు రా మాతో. మాతోనే వుండు. నువ్వెప్పుడూ నాలో భాగానివే. ఎప్పుడన్నా అసూయ పడ్డా. నువ్వంటే ఆరాధన. గొప్ప ఇష్టం నాకు. వస్తావా...." ఇంకా ఏదో అంటోంది. చుట్టూవున్న వస్తువులు, చెట్లు ముందుకు జరిగి ఆమెని వింటున్నాయి. జనం గుంపులుగా వస్తున్నారు. ఆమె మాటలు సంగీతమై ఆమెకే వినిపించాయి.

కలలోలా లేచింది శాంతి. తల విదిల్చి ప్రమోగుతున్న స్టీరియోని ఆపెయ్యాలని చుట్టూ చూసింది. అది టాయిలెట్. నవ్వుకుని, లేచి తలుపుతీసి తడబడుతున్న అడుగులతో బయటకు వచ్చి ఆ ప్యాకెట్ వార్డ్‌రోబ్‌లో పడేసి, బెడ్ మీద వాలిపోయింది.

ఇప్పుడు అన్నీ వున్నట్లనిపించిందామెకి. ఏది కావాలనుకుంటే అదే వుండే లోకం. కళ్ళముందు కదిలిపోయే దృశ్యాల్ని ఏకాగ్రతతో చూడసాగింది. తనకు తెలీని, తనెన్నడూ వూహించని సంఘటనలు, సన్నివేశాలూ, రంగులూ, డిజైన్లూ, వ్యక్తులూ, పరిసరాలూ గిరగిరా తిరిగిపోతున్నాయి ఆమె కళ్ళ ముందు. ఆమె నవ్వింది. అంతలోనే ఏడ్చింది. భ్రమలు ఆమెను వోదార్చాయి. మనోఫలకంపై మెదిలే దృశ్యాల్ని చూసిచూసి అలిసిపోయి మెల్లిగా నిద్రలాంటి స్థితిలోకి జారిపోయింది.

* * *

ఎలా....ఎలా, ఎలా చెప్పాలి శాంతికి. అసలు చెప్పాలా అక్కర్లేదా? చెప్తే ఆమె రియాక్షన్ ఏమిటి? ఎలారిసీవ్ చేసుకుంటుంది ఈ విషయాన్ని. జరిగినదాన్ని దాచి ఆమెను మోసం చెయ్యలేడు. చెప్పి సంసారాన్ని నరకం చేసుకోలేడు.

కస్తూరి మాటలు పదే పదే గుర్తొస్తున్నాయి.

"శాంతి భర్తవి నువ్వు. నా ప్రియుడివి కాలేవు. శాంతి నిర్లిప్తతతో సుళ్ళు తిరిగిన నీ అంతర్యం, తల్లికి దూరమైన బిడ్డలా కలతపడితే, నీకేం చేయాలో తెలిసికూడా, డబ్బు సంపాదన మత్తులో అణచుకున్నావు. బయటు పడనిచ్చావు కావు. పర్యవసానంగా నా ఆదరణలో, ఆప్యాయతలో శాంతి కన్పించింది నీకు. ఎన్నో సంవత్సరాలుగా వినీ.... వినీ నీ అంతర్జగత్తులో శాంతీ నేనూ మెర్జ్ అయిపోయాము."

తనేమీ మాట్లాడలేదు. మాట్లాడ లేకపోయాడు. ఆమె హృదయ శిఖరాగ్రాలపై పదిలంగా అమిరిన తన మొహం. చెవులకు ఆమె గుండెల చప్పుడు. ఆర్షఋషి ముందు శిష్యుడిలా తను, ఆమె మాటలు వింటూ.

"నేను నిన్ను ప్రేమించలేదు. నీలా కదిలిపోనూలేదు. నీకు ప్రతిధ్వనించాను.

## విముక్తి

"ఆకాశం నల్లగా ఉందేమిటి?"
"అది దాని స్వార్థం'
"మరి ఆ చుక్కలేమిటి?"
"అవి విముక్తికై పోరాడే
ఆశలు"

—సయ్యద్ గఫ్ఫార్



నిన్ను ప్రతిఫలించాను. ఈ విశిష్టక్షణాల్లో బ్రతికి అమ్మనవుదామన్న ఆశ నాకులేక పోలేదు. అయితే నిన్ను అల్లాంటిస్థితిలో వదిలిపెట్టలేకపోయాను. ముఖ్యంగా. నువ్వు నెలకో రెండు నెలలకో ఇంటి మొహం చూస్తున్నా, ఆ దేవత నిన్నెప్పుడూ తోసి వెయ్యలేదు. నా సూచనపైనే నిన్ను ఒప్పుకు తిరిగింది. ఇన్నేళ్ళకు ఆమె ప్రవర్తనతో. ఆమె అసంతృప్తి నీ గుండెను తాకింది. ఆమె బాధను కొన్నేళ్ళుగా నువ్వు గమనిస్తూనే ఉన్నావు. అయితే శాంతి నీదేనన్న నమ్మకం, శాంతి కోసమే నీ తాపత్రయమంతా అన్న భ్రమ నిన్ను కాపాడాయి.

ఆమెను బాందేలో కలిసినప్పుడు అర్థం చేసుకున్నాను. నిన్ను ఆమెద్వారా ఈ మన పరిచయంద్వారా అర్థం చేసుకో గలిగా ననుకుంటున్నాను. శాంతిని మించిన సంపదేమీ లేదు నీకు. ఇప్పటి ఆస్తిపాస్తుల్ని చూసుకుంటూ, శాంతిని అట్లా వదిలెయ్యకుండా వుండటమే దీనికి పరిష్కారం. శాంతిని కాపాడుకోవాలి మనం. అది నీ చేతుల్లోపని.

చిన్నప్పట్నుంచీ ఆమె తలిదండ్రుల ఆదరణకు నోచుకోలేదు. ఆమెకంటే బాగా పెద్దవాడైన అన్నయ్య విమాన ప్రమాదంలో మరణించాడు. ఆమెను వాళ్ళ అమ్మమ్మ పెంచింది. ఆమె పేదరికం ఆమె జీవితానికి అవరోధం కాకుండా నేను చూశాను విజయవాడలో. తనంటే నాకెంతో ఆత్మీయత. శాంతి చాలా డిపెండెంట్. డబ్బన్నా, అదిచ్చే సౌఖ్యాలన్నా చాలా కుతూహలం దానికి. అయితే యాంగ్జయిటీ కూడా ఉంది. విమానమంటే భయం దానికి.

ఇవన్నీ చాలనట్టు నీ ప్రవర్తన కూడా ఆమెను మరింత క్రుంగదీస్తోందని నువ్వెప్పుడూ అనుకోలేదు. ఆమెను తప్ప మరో స్త్రీని ఎరగవు నువ్వు. ఎరిగుంటే నా ముందు ఇలా బయట పడిపోవు. నేను నిన్ను ఇష్టపడ్డాను. అయితే శాంతి భర్తగా కాక మరోలా మన పరిచయం జరిగుంటే, నీకు ప్రతిస్పందించేదాన్ని కాదనుకుంటాను. ఇప్పుడు నిన్ను నేను గుండె లోతుల్లో ఉంచుకోగలనేగానీ శాంతితో నిన్ను పంచుకోలేను.

నాకెందుకో చాలా తృప్తిగా ఉంది. నాతో ఈ అనుభవానికి వెలకట్టి అయినా సరే నాకు మాటివ్వు. శాంతి బ్రతుకు పండిస్తాననీ. ఆమె కేకష్టమూ కలిగించ ననీ, ఆమెను విడిచి ఉండననీ...."

క్షణక్షణం తన కళ్ళముందు కస్తూరి యెదిగితే. ఆమె పాదాలమీదకు చక్రవర్తి జారిపోయాడు. నవ్వుతూ వీడ్కోలిచ్చిన ఆమెను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ప్రయత్నిస్తూనే వున్నాడు.

శాంతి కస్తూరి చెప్పినంతగా క్రుంగిపోయిందా! అవును. తను గుర్తిస్తూకూడా ఏమీ చేయడంలేదు. ఇహ తను వూరుకోడు .... అమాయకత్వం, మంచితనం, స్త్రీత్వపు రూపుదాల్చిన తన శాంతి. తనను దేవుళ్ళా కొలిచే శాంతి. కస్తూరి పరిచయంతో చక్రవర్తిని ఏదో తృప్తి ఆవహించింది. ఇక తనకేమీ అవసరంలేదు; శాంతి ఆనందం తప్ప.

అయితే యిదంతా శాంతికి చెప్పాలా.? ఎయిర్‌హోస్టెస్ వచ్చి "సర్. ప్లేన్ లాండయి చాలా సేపయింది." అంది.

ఇంటికి చేరుకునే లోపల ఓ నిర్ణయానికి వచ్చేశాడు. సిడ్నీలో కస్తూరితో తను కటిన అనుభవ హర్మ్యానికి ఇంజనీర్ తన భార్యేనని తెలియని చక్రవర్తి


అతన్ని చూశగానే జాలి కలిగింది శాంతికి. నిజం ఒప్పుకునే ధైర్యం అతని కెప్పుడూ లేదు ఇక్కడి నుంచీ అనుక్షణం ఏదేదో చెప్తూ. నటిస్తూ చాలా మామూలుగా కనిపించడానికి ప్రయత్నిస్తూ ఊరికే దొరికిపోతుంటాడు. అసహజత, కృత్రిమత్వం చోటు చేసుకుంటాయి తమ మధ్య, అతన్ని ఇరకాటంలో పెట్టదల్చుకోలేదు శాంతి చాలా కాజువల్‌గా అడిగింది కస్తూరి సంగతి, అతనూ చాలా నిబ్బరంగా సమాధానాలు చెప్పాననుకున్నాడు.

ఆ మర్నాడూ, రెండో రోజూ, శాంతిలో మార్పులు కొట్టవచ్చినట్టు కనిపించాయి చక్రవర్తికి. ఈ శాంతి తనెరిగిన శాంతి కాదు. తనతో ఇన్నాళ్ళూ కాపురం చేసిన అమృతమూర్తి కాదు. తన ఆరాధ్య దైవం కాదు, ఎందుకిలా మారిపోయింది? అర్ధరాత్రి నిద్రపట్టనట్టు అటూ. యిటూ బెడ్ రూమంతా తిరుగుతుందెందుకని? ఏ ప్రశ్నకూ మొగటిసారి సమాధానం చెప్పదెందుకని? చక్రవర్తి క్రుంగిపోసాగాడు.

ఫస్ట్‌షోకి సినిమాకు వెళ్దామనుకున్నారు. శాంతి స్నానం చేస్తోంది. బట్టలు వేసుకుని తల దువ్వుకుంటున్నాడతను. బాత్ రూంలోనుంచి కేక పెట్టిందామె

"ఏమండోయ్. టవల్ మర్చిపోయాను కొంచెం యిలా యివ్వరూ." అదివరకు ఎన్నోసార్లు అలా తను కావాలని ఆమె బాత్ రూంలో పెట్టుకున్న టవల్ దొంగతనంగా తెచ్చేసి దాచేసేవాడు. ఆమె లోపల్నుంచే అడిగితే తననుకూడా రానిస్తేనే ఇస్తాననేవాడు. తిట్టేది. అయినా మొండి పట్టు పట్టేవాడు. ఎన్నిసార్లు ఆ విషయంలో ఆమె గెలిచీ.... తను గెలిచీ.

హుషారుగా ఆమె వార్డ్ రోబ్ దగ్గరకు వెళ్ళి తలుపు తెరిచాడు. టవల్ తీసుకుని వెనుదిరగబోతున్న అతని దృష్టిని చీరల మధ్యలోనుంచి తొంగిచూస్తున్న ఓ పాకెట్ ఆకర్షించింది. విప్పి చూశా



డతను. అంతే....

ఆ చీరల మధ్యనుంచీ ఓ పెద్ద కొండ చిలువ లేచి అతన్ని చుట్టుకుని ఎముకల్ని పిండిచేసినా, అతనంత దిగ్భ్రమచెంది ఉండడు.

"వస్తున్నారా" పిలిచింది శాంతి.

"వస్తున్నాను" పాకెట్‌ను యథాస్థానంలో ఉంచేసి బాత్‌రూంవైపు నడవడానికి అతను ఎంతో శక్తి కూడదీసుకోవలసి వచ్చింది

కస్తూరిని అర్థం చేసుకున్నంతగా తను శాంతిని ఎప్పుడూ అర్థం చేసుకోలేదు. శాంతి ఇలా అవడానికి తనే అవకాశం ఇచ్చాడు. తననుతాను క్షమించుకోలేడు.

రెండురోజులపాటు అతను అతనుకాదు గడ్డం చేసుకోలేదు. బట్టలు మార్చుకోలేదు స్నానం లేదు బయటకు వెళ్ళలేదు. భోజనం చెయ్యలేదు. ఎంతసేపూ కాఫీలు. సిగరెట్లు.


శాంతి పట్టించుకోలేదు ఇదేమని అడగలేదు.

ఓ నిర్ణయానికి వచ్చి ఫోన్ ముందు కూర్చున్నాడతను ఆ రోజూ, మర్నాడూ కాల్స్ చేస్తూనే ఉన్నాడు. తన వ్యాపారానికి సంబంధించిన వారందరికీ అవసరమైన యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చేశాడు. ఎవరడిగినా అందరికీ డొమెస్టిక్ ప్రాబ్లమ్స్ అని చెప్పాడు ఎవరికీ యెదురు ప్రశ్నించే అధికారం లేదు ఆశ్చర్యమనిపించినా అందరూ నోరు మూసుకుని అతను చెప్పినట్టు విన్నారు

ఆ రాత్రి హీరాచంద్ ఫొటోముందు నిలబడి మనసులో అనుకున్నాడతను.

"నన్ను యింతవాణ్ణి చేసింది మీరు. మీ ఆశీర్వాదబలం అండదండలు లేకపోతే ఈ రోజున చక్రవర్తి లేడు. మీరు నా మీద వుంచిన నమ్మకాన్ని యింతవరకూ కాపాడుకుంటూనే వచ్చాను. కానీ నా వున్నతిని చూడటానికి మీరీ లోకంలో లేకపోయినా పైనుంచి అంతా గమనిస్తుంటారని తెలుసు

మీ కోసమంటి ఈ చిచ్చుబుడ్డి నేనే ప్రత్యేకంగా చేశానండీ!!




ప్రస్తుతం ఈ సమరాన్ని కొనసాగించడం నా వల్లకాదు. నా టైం అయిపోయింది. నా జీవితం అథఃపాతాళానికి దిగజారి పోవడానికి సిద్ధంగా వుంది. ఏ వ్యాపారమూ బ్రతుకులకు అవరోధం కాకూడదు. మనిషి జీవించడం కోసమే వ్యాపారం చేయాలి. పరుగెత్తి, పరుగెత్తి, అలిసిపోయాను, కాదు బ్రేక్ పడింది. ఇంక ఎంత ప్రయత్నించినా మళ్ళీ ఈ పరుగు పందెంలో పాల్గొనలేను. విరమించుకుంటున్నాను. సోనాను క్షమించినట్టే నన్నూ క్షమించండి.

శాంతి లేకుండా ఈ ప్రపంచానికి పట్టం కట్టుకోలేను. ఆమె కన్నుల్లో వెలిగే ఆనంద లోకాలకు రారాజు నవడమే నాకు నిజమైన గెలుపు. ఎవరికోసం సంపాదించడం మొదలుపెట్టానో ఆమెకు కావలసింది నా సంపాదనకాదు. నేను ఈ పునరంకితానికి అనుమతినివ్వండి."

స్విట్జర్లెండ్ టెడ్ విలియమ్స్‌కు ఫోన్ చేశాడు సాధ్యమైనంత మృదువుగా పరిస్థితి వివరించి. అంతకుముందు ఆయనచేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పి. మంత్లీ బ్యాంక్ స్టేట్‌మెంట్లు పంపించవలసిన అడ్రెస్ ఇచ్చాడు.

ఆఖరి సారిగా కస్తూరితో మాట్లాడాడు. తన నిర్ణయాన్ని చెప్పాడామెతో. మనస్ఫూర్తిగా అభినందించిందామె ఆనందించింది.

*     *     *

బంటుమిల్లి బస్సు దుమ్ము రేపుకుంటూ వచ్చి సింగరాయపాలెం సెంటర్లో ఆగింది. దిగిన పదిహేనుమంది ప్రయాణీకుల్లో శాంతీ, చక్రవర్తీ వున్నారు

వాళ్ళను చూడగానే చక్రవర్తి చిన్న మామయ్య చెయ్యి ఊపాడు.

"ఏరా బాగున్నావా" అన్నాడాయన దగ్గరకు వచ్చి చెయ్యి పట్టుకుని. ఎంత తియ్యని పిలుపు.... ఎంతటి అభిమానాన్నీ, అనురాగాన్నీ సంతరించుకున్న రెండక్షరాలు.

మనిషి దగ్గరతనాన్నీ చనువునూ, చారవనూ వ్యక్తీకరించే చిన్నమాట ఇన్నాళ్లూ 'సర్' 'మిస్టర్'ల మధ్య తిరుగుతూ తను మర్చిపోయిన తనను మర్చిపోయిన సంబోధన తను యెంత పెరిగినా మామయ్యకు మాత్రం యింకా "ఏరా"నే. ఒక్కసారి

# పునరంకితం

పదేళ్ళ వయసు తగ్గిపోయినంత వుత్సాహం వచ్చిం దతనికి.

"అత్తయ్యావాళ్ళు కులాసా" అడిగాడు చక్రవర్తి.

"ఆ..ఆ.. సామానేదీ"అన్నాడాయన.

"వెనకాల కార్లో వస్తుంది.... ఇదిగో, ఈవిడగారి బలవంతమే ఈ బస్సు ప్రయాణం" అన్నాడు శాంతి వైపు చూస్తూ.

ఏమిటమ్మా.. అలా చిక్కిపోయావ్" అడిగాడాయన ఎడ్లను బండికడుతూ. చిన్నగా నవ్వి ఊరికుంది శాంతి.

చుట్టూ చూశాడు చక్రవర్తి. వెనక తీక్షణత తగ్గి అస్తమిస్తోన్న సూర్యుడు. ఎదురుగా వెలిసిన నీలం కాన్వాసు లాంటి ఆకాశంపై పారదర్శకంగా వెలవెలాబోతున్న చంద్రుడు. సంధ్యను అర్చిస్తూ పుడమి విసిరిన సింధూరంలా దొంకలోంచి లేస్తున్న ధూళి. హద్దులేర్పరిచిన పచ్చటి చెట్ల ఆకులు దుమ్ముకురిసి నిండి ఎండినట్లున్నాయి కొద్దిగా దూరంగా క్రమశిక్షణలేని సైనికుల సమూహంలా వెడుతోన్న గొడ్లమంద. నల్లగా వంటి మీద లాగూ తప్ప మరేమీలేని కుర్రవాడు! అనవసరంగా అది లిస్తే ఉరకలూ పరుగులూ పెడుతున్న వాటి కాళ్ళనుంచి లేచిన దుమ్మును దాటి రోడ్డెక్కింది బండి.

పక్షులు గూళ్ళకు చేరుకుంటున్నాయి. పంట కాలువ పక్కనే కంకర రోడ్డుమీద బండి చక్రాలుచేసే విచిత్రమైన చప్పుడు మైసూరెద్దులమెళ్లో మువ్వల పట్టెడల ముచ్చటైన శబ్దం. ఈ జేగంటల నివాళి ఏ ఫైవ్ స్టార్ హోటళ్ళ స్టీరియో ఛానెల్ మ్యూజిక్‌లో వినగలిగాడు తను? గడ్డి పరిచి పైన బొంతవేసిన మెత్తదనాన్ని, వెచ్చదనాన్ని, ఏ పట్టు పరుపులమీద, మడతనలగని దుప్పట్లమీద, అనుభవించగలిగాడు తను? కుదుపులతో ఒళ్ళు బండి తడికెలకు తగుల్తుంటే ఈ పూల రథంలోని అంగమైన తియ్యని నొప్పిని ఏ జంబో జెట్లు, ఏ ఫస్టుక్లాసులు ఇవ్వగలిగాయి తనకు? పచ్చని పొలాలు తడిగాలితో కలిసి ఆనందనృత్యం చేస్తుంటే, తొలకరితో సంగమించిన నల్లమటి మోసుకొచ్చే ఈ అనిర్వచనీయమైన సువాసనలను ఏ ఫ్రెంచ్ పెర్‌ఫ్యూమ్‌లలో ఆఘ్రాణించ గలిగాడు తను? తాడిచెట్లు చుట్టూ కాపలా కాస్తున్న సైనికుల్లా నిలబడితే, చెరువులో ఎర్ర, తెల్ల కలువల మధ్య గొడవ గొడవగా తిరిగే నీటి కొంగల వుత్సాహాన్ని ఏ స్విమ్మింగ్ పూల్‌లో చూడగలిగాడు? పారలూ, వలుగులూ చేత్తో పట్టుకుని కొందరూ, గడ్డిమోపులు నెత్తిమీద పట్టుకుని కొందరూ, నాగళ్ళు భుజాన వేసుకుని మరికొందరూ, ఇంటికి బయల్దేరే ఈ సహజత తను ఏ థియేటర్లలో, ఏ బాలే నృత్యాల్లో చూడగలిగాడు?

"మీరు వ్రాసిన ఉత్తరం పదిరోజుల క్రింద అందిందిరా. అసలు గుడివాడే వద్దామనుకున్నాను. వొద్దని రాశావుగా." అన్నాడు మామయ్య ఎడ్లను అదిలిస్తూ.

---

## ఓ హో

ఈ అనంతపు వయొలెట్ తెరల్ని
చీల్చుకుని
ఆ నిశీధంలో మెరుస్తున్న
నీలపు ఉరుముల్ని దాటి
ఆ మృదంగ నాదంలోంచి
మధ్యమపు మెట్లు ఎక్కి
కనిపించని హోరులోకి
చెవులతో తొంగిచూశా.
అక్కడ
అమృత వర్షిణి....

—ప్రసాద్ ఎమ్వీఎస్.

---

శాంతి అతని భుజంమీద తల ఆనించి పడుకుంది. ఆమె పెదవులు అతని చెక్కిళ్ళనూ, చెవులనూ కొరుకుతున్నాయి అప్పుడప్పుడూ. అంతులేని తృప్తి మనిషికి కలిగితే ఏర్పడే మత్తు అది.

"చెరువుగట్టున మీ స్థలంలో పాత ఇల్లు బాగు చేయించాం. సున్నాలు అవీ మొన్నే అయ్యాయి. చాలా బాగుందిప్పుడు. రేపు చూపిస్తాను." అన్నాడాయన. "లేదు మామయ్యా.... మీ ఇంటిదగ్గర భోంచేసి వెళ్ళిపోతాం.... మళ్ళీ పొద్దున్నే వస్తాంలే" అన్నాడు చక్రవర్తి. అతనికి శాంతితో ప్రత్యేకంగా గడపాలనీ, ఆ విషయం చెప్పాలనీ ఆతృత.

ఎంత మంచి రోజుకాకపోతే శాశ్వతంగా దూరమైపోయిందనుకున్న ఆనందం ఇలా చేజిక్కుతుంది .... ఆలోచిస్తోంది

> స్త్రీ దయనుగాక జన్మదినాన్ని మాత్రమే గురుపెట్టుకొనే వాడు చతురుడు.
>
> —ఫ్రాస్ట్
>
> కష్టం, సుఖం, ఈ రెండూ ఇంటికి రెండు తలుపుల వంటివి. ఒకటి మూసుకుంటే, రెండవది తెరుచుకుంటుంది.
>
> —విల్ మోట్

శాంతి, థాంక్స్ కస్తూరీ.... థాంక్స్ ఎలాట్ నిజంగా నువ్వునాకు చేసిన సహాయం జన్మజన్మలకూ మర్చిపోలేనిది.... నీకోసం నేను చేసింది చాలా స్వల్పం .... థాంక్స్ కస్తూరీ థాంక్స్ ఎగైన్.

బండి మెల్లగా సాగిపోతోంది ప్రశాంతి తీరాలకు. ఎన్నో మైళ్ళు ఉరుకుతూ ఉధృతంగా ప్రవహించి, ఎంతో ఎత్తునుంచి కిందపడి ఆఖరికి నిర్మలంగా, నిశ్శబ్దంగా సాగిపోయే సెలయేరులా వాళ్ళ జీవితాల్లా.

"సిగరెట్టుందా మామయ్యా" అడిగాడు చక్రవర్తి.

'చార్మినార్ వుంది కాలుస్తావా?' అన్నాడాయన లాల్చీ జేబులో నుంచి సిగరెట్ పాకెట్, అగ్గిపెట్టె తీసిస్తూ. ప్రాణం లేచి వచ్చినట్లైంది చక్రవర్తికి. మళ్ళీ ఎన్నాళ్ళకి, ఆప్యాయంగా అందుకున్నాడతను

ఇంకా చీకటి పడకపోవడానికి నిదర్శనంగా గుబురు పొదల్లోంచి తొంగిచూస్తున్న బద్దెడు పూల గుత్తులు వాటి సహజమైన రంగుల్ని కోల్పోలేదు. వర్తమానంలో లీనమై ప్రకృతిని గమనిస్తున్న వారి మనసుల్ని నింపిన కస్తూరి సౌరభం. అభిమానంతో ఆమె, కర్తవ్య ప్రబోధానికి కృతజ్ఞతతో అతనూ, కస్తూరిని స్మరిస్తూ ముందుకు సాగారు. వారి ఆలోచనల్లో కస్తూరి రూపం చుట్టూ సంస్కార పరివేష్టం. ఆ వెలుగుతో నిండి ఒకరి కొకరు చేరువై.... బాసటై ....

(సమాప్తం)